సప్తగిరి రియల్ ఎస్టేట్
క్లియర్ టైటిల్ డీలింగ్ మా ప్రత్యేకత.

న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 193 వెల : 4 సోమవారం 30 జూన్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



## ఎంఐఎస్ఏ కింద ఎవరినైనా అరెస్ట్ చేయవచ్చు..!

☛మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జూన్ 29:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కి బాత్' ద్వారా దేశ ప్రజలతో సంభాషించారు. ఇందులో ప్రధాని మోదీ 1971 ఎమర్జెన్సీ పరిస్థితి

మిగతావి 2లో

# ఏపీలో సుపరిపాలన..

☛జులై 2 నుంచి ఇంటింటికీ వెళ్దాం : నేతలకు చంద్రబాబు పిలుపు
☛మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలతో మమేకం అవ్వాలి
☛పనితీరు తప్పకుండా మార్చుకోవాలి
☛లేకుంటే అంతే సంగతులు
☛ఇక నిత్యం ఎమ్మెల్యేలతో మాట్లాడుతా
☛ఎప్పటికప్పుడు సర్వే చేయిస్తున్నా
☛కొందరు బాగానే పని చేస్తున్నారు
☛పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు విస్తృత స్థాయి సమావేశం



**మంగళగిరి, జూన్ 29:** కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం.. ఎట్టి పరిస్థితుల్లోనూ 2027లోగా ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం.. అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం 12,500 కోట్లు ఇచ్చిందని చెప్పారు. ఈ మేరకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో

మిగతావి 2లో




## పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన అమిత్ షా

**నిజామాబాద్, జూన్ 29:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా నేడు లాంచనంగా ప్రారంభించారు.. నేటి మధ్యాహ్నం హైదరాబాద్ చేరుకున్న ఆయన అక్కడ నుంచి హెలికాప్టర్ లో ఇందూరుకి వచ్చారు. అనంతరం పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించారు. అలాగే పసుపు బోర్డు కార్యా లయంలో ఏర్పా టు చేసిన పసు పు ఉత్పత్తులను పరిశీలించారు.

మిగతావి 2లో

## పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జుల నియామకం..



**హైదరాబాద్, జూన్ 29:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరణ చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పార్టీ బలోపేతానికి భాగంగా, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఇన్‌చార్జ్‌లను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మొత్తం 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఒక్కో వైస్ ప్రెసిడెంట్, ముగ్గురు జనరల్ సెక్రటరీలను నియమించే విధంగా పార్టీ కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ నేపథ్యంలో, ఆదిలాబాద్ ఎస్టీ పార్లమెంట్ నియోజకవర్గానికి

మిగతావి 2లో



## కెసిఆర్, కెటిఆర్‌కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరగదు: మహేశ్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్, జూన్ 29:** రాష్ట్రాన్ని కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ అంశంపై టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై విరుచుకుపడ్డారు. వీరిద్దరికి తెలియకుండా

మిగతావి 2లో

## ఒడిశా పూరీ జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట

### - ముగ్గురు మృతి



**ఒడిశా జూన్ 29:-** పూరి జగ న్నాథ రథయాత్రలో విషాదం చోటు చేసుకుంది. తొక్కిసలాట జరిగి ముగ్గురు భక్తులు మృతి చెందారు. ఆదివారం (జూన్ 29) తెల్లవారు జామున 4:30 గంటల సమయంలో మూడు రథాలు గుండిచా ఆలయం దగ్గరకు చేరుకు న్నాయి. ఈ సమయంలో రథాలపై ఉన్న దేవతల దర్శనం భక్తులు పోటెత్తారు.

మిగతావి 2లో

# పసుపు బోర్డుపై హై డ్రామా..


☛అమిత్ షా వ్యాఖ్యలపై.. కేటీఆర్ కౌంటర్ ☛బీజేపీ - కాంగ్రెస్ కుమ్మకు రాజకీయాలు ☛బీఆర్ఎస్‌ను ఒంటరిగా ఎదుర్కోలేక కుట్రలు ☛ఆరోపణలే కాదు.. విచారణ జరిపించండి



**హైదరాబాద్, జూన్ 29:** నిజామా బాద్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్య లపై తెలంగాణ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు ఏటీఎంగా మారిందని చెప్పే అమిత్ షా, ఆ ఆరోపణలపై విచారణకు ఎందుకు ఆదేశించటం లేదని ప్రశ్నించారు. **సీబీఐ, ఈడీ విచారణకు ఏం అడ్డు వస్తోంది..** "దేశ అత్యున్నత దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ ఉన్నాయి కదా? అవినీతిపై విచారణ జరిపించడానికి ఏం అడ్డొస్తుంది? ఢిల్లీలో కాంగ్రెస్‌తో బీజేపీకి కుస్తీ, తెలంగాణలో మాత్రం దోస్తీ. ఇదే కమ్మక్కు రాజకీయాలతో రేవంత్ వెనకేసుకొస్తున్నారనే ఆరోపణలకు సమాధానం ఉందా?" అంటూ కేటీఆర్ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్‌ను

మిగతావి 2లో

## వివాహ హామీలపై హైకోర్టు సంచలన తీర్పు!



**హైదరాబాద్, జూన్ 29:** తెలంగాణ హైకోర్టు వివాహ హామీలపై ఒక సంచలనాత్మక తీర్పు ఇచ్చింది. పెళ్లి చేసుకుం టానని మాట ఇచ్చి, తరువాత ఆ హామీని నెరవే ర్చకపోవడాన్ని నేరంగా పరిగణించలేమని కోర్టు స్పష్టం చేసింది. పెళ్లి చేసుకుంటానని హామీ ఇవ్వడం, ఆ తరువాత ఆ హామీని నెరవేర్చక పోవడం మోసం కావచ్చు కానీ అది నేరంగా పరిగణించదగిన మోసం (క్రిమినల్ చెటింగ్) కిందకు రాదు అని హైకోర్టు తెలిపింది. హైదరాబాద్‌కు చెందిన కర్మన్‌ఘాట్ నివాసి రాజాపురం జీవన్ రెడ్డిపై (కరకల్ల పద్మినీరెడ్డి అనే మహిళ ఫిర్యాదు చేయగా) 2019లో మోసం కేసు నమోదైంది. జీవన్ రెడ్డి తన తల్లిదండ్రుల అనుమతితో ఆమెను వివాహం చేసుకుంటానని హామీ ఇచ్చి, ఆ తర్వాత మాట తప్పాడనే ఆరోపణపై కేసు నమోదైంది.

మిగతావి 2లో



## ఏపీలో విద్యా వ్యవస్థపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఫైర్

**విజయవాడ జూన్ 29:** ఏపీలో విద్యా వ్యవస్థపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు.. రాష్ట్రం లో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందనడానికి

మిగతావి 2లో

## వాళ్లు ఢిల్లీలో దోస్తీ... గల్లీలో కుస్తీ: పొన్నం



వివరాలు 2లో



వివరాలు 2లో

## నీట మునిగిన పాఠశాల .. 162 మంది విద్యార్థులు..?

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఎంఐఎస్ఏ కింద ఎవరినైనా అరెస్ట్ చేయవచ్చు..!

(మొదటి పేజీ తరువాయి)

గురించి మాట్లాడారు. ఆ యుగం ఎలా ఉండేదో మీరు ఊహించలేరని ప్రధాని అన్నారు.అత్యవసర పరిస్థితి విధించిన వారు మన రాజ్యాంగాన్ని హత్య చేయడమే కాకుండా న్యాయవ్యవస్థను కూడా తమ బానిసగా ఉంచుకోవాలని అనుకున్నారని ఆరోపించారు. అత్యవసర పరిస్థితి సమయంలో ప్రజలు చాలా బాధలు పడాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితిని ప్రస్తావిస్తూ, ఇది ఎప్పటికీ మరచిపోలేని చీకటి సత్యమని ప్రధాని మోదీ అన్నారు. ఆ సమయంలో దేశ తొలి కాంగ్రెసేతర ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయ్ చేసిన ప్రసంగం క్లిప్పు ఆయన పంచుకున్నారు.**ఎంఐఎస్ఏ కింద ఎవరినైనా అరెస్టు చేయవచ్చు...** అత్యవసర పరిస్థితి కాలంలో ఎవరినైనా ఎంఐఎస్ఏ కింద అరెస్టు చేయవచ్చని ప్రధాని మోదీ అన్నారు. దీని కింద లక్షలాది మందిని అరెస్టు చేశారని, వారు అనేక రకాల హింసలను భరించాల్సి వచ్చిందని ఆయన అన్నారు. దీనికి ఉదాహరణగా రాజకీయ నాయకుడు జార్జ్ ఫెర్నాండెజ్ను కూడా ప్రభుత్వం అరెస్టు చేసి గొలుసులతో బంధించిందని గుర్తు చేశారు. ఆయనకు అనేక రకాల కఠినమైన హింసలు విధించా రని తెలిపారు. ఇదంతా జరిగిన తర్వాత కూడా భారత ప్రజలు వాటికి తలవంచలేదని, ప్రజాస్వామ్యం విషయంలో రాజీపడలేద ని ప్రధాని మోదీ అన్నారు. అత్యవసర పరిస్థితి విధించిన వారు ఓడిపోయారని, ప్రజలు గెలిచారని తెలిపారు.ఎంఐఎస్ఏ పూర్తి రూపం అంతర్గత భద్రతా నిర్వహణ చట్టం. ఈ చట్టాన్ని 1971లో అత్యవసర పరిస్థితి సమయంలో పార్లమెంటు ఆమోదించింది. ఈ చట్టం ప్రకారం, ప్రభుత్వానికి నోటీసు లేకుండా ఏ వ్యక్తినైనా అరెస్టు చేసే హక్కు ఉంది. అత్యవసర పరిస్థితి సమయంలో ఈ చట్టం విస్తృతంగా ఉపయోగించబడింది.

## పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన అమిత్ షా

(మొదటి పేజీ తరువాయి)

అలానే కంఠేశ్వర్ కూడలిలో ఏర్పాటు చేసిన మాజీ మంత్రి డి. శ్రీనివాస్ విగ్రహాని ఆయన అవిష్కరించారు.అనంతరం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరిగే రైతు సభలో పాల్గొని అమిత్ షా పాల్గొన్నారు.కాగా, జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుతో ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పసుపు రైతుల ఏళ్ల నాటి కల నేడు ఫలించింది. పసుపు మద్దతు ధర రూ.15 వేలు చెల్లించాలని, జాతీయ బోర్డు ఏర్పాటు చేయాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పసుపు రైతులు ఎన్నో పోరాటాలు చేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఏకంగా 176 మంది రైతులు నామినేషన్లు దాఖలు చేసి నిరసన వ్యక్తం చేయడం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. ఆ సమయంలో పసుపు బోర్డు ఏర్పాటుకు హామీ ఇచ్చిన కేంద్రం తాజాగా దాన్ని నెరవేర్చింది.

## పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జుల నియామకం..

(మొదటి పేజీ తరువాయి)

కే.రఘువీర్ రెడ్డి ఇన్‌చార్జ్‌గా నియమితుడయ్యారు.**ఇతర నియామకాల్లో:** కరీంనగర్ – నాయిని రాజేందర్ రెడ్డి (ఎమ్మెల్యే), జహీరాబాద్ – బండి రమేష్, పెద్దపల్లి – గాలి అనిల్ కుమార్, నిజామాబాద్ – బల్మూరి వెంకట్ (ఎమ్మెల్సీ), మెదక్ – ఆలం ఖాన్, మల్కాజ్‌గిరి – భసవరాజు సారయ్య (ఎమ్మెల్సీ), భోనగిరి – కోమటిరెడ్డి వినయ్ రెడ్డి, వరంగల్ – చిట్ల సత్యనారాయణ, మహబూబ్‌బాద్ – పొట్ల నాగేశ్వర్ రావు, ఖమ్మం – శ్రావణ్ కుమార్ రెడ్డి, చేవెళ్ల – బొంతు రామ్మోహన్, మహబూబ్‌నగర్ – ఎం. వేణు గౌడ్, సికింద్రాబాద్ – హనుమండ్ల జాన్సీరెడ్డి, హైదరాబాద్ – చిన్నపాటల సంగమేశ్వర్, నాగర్ కర్నూల్ – కొండేటి మల్లయ్య, నల్గొండ – నమిడ్ల శ్రీనివాస్ ఈ నియామకాల ద్వారా, కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయి కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంలో కొత్తగా నియమితులైన ఈ నాయకులు కీలక పాత్ర పోషించనున్నారు.

## కెసిఆర్, కెటిఆర్‌కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరగదు: మహేశ్‌కుమార్ గౌడ్

(మొదటి పేజీ తరువాయి)

ఫోన్ ట్యాపింగ్ జరిగే అవకాశమే లేదని ఆయన అన్నారు. ఓ మీడియా ఛానెల్‌పై బిఆర్ఎస్ శ్రేణులు చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. సినీతారల ఫోన్లు ట్యాపింగ్ చేయడం ద్వారా వాళ్ల కుటుంబాల్లో చిచ్చు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సినీ తారలు, జడ్జిలు, మహిళ నేతల ఫోన్లు ట్యాపింగ్ జరిగాయని ఆరోపించారు. వాళ్ల టార్గెట్ రాజకీయ నేతలు అయితే.. వాళ్ల ఇంట్లో ఉన్న మహిళల ఫోన్లు ఎందుకు ట్యాప్ చేశఆరని ప్రశ్నించారు. ఈ విషయంలో ఏదైనా అభ్యంతరం ఉంటే న్యాయపరంగా

# ఏపీలో సుపరిపాలన..

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో రాష్ట్రం ధ్వంసమైందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవస్థలను గాడిలో పెడుతూ, టీడీపీ, జనసేన, బీజేపీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజక వర్గ ఇన్‌ఛార్జ్‌లకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. **జులై 2 నుంచి ఇంటింటికి వెళ్దాం..** ప్రజలు ఇచ్చిన 94 శాతం స్ట్రైక్ రేట్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని, ప్రజలను సం తృప్తి పరుస్తూ భవిష్యత్తుపై భరోసా కల్పించాల్సిన బాధ్యత నాయకులపై ఎక్కువగా ఉంటుందన్నారు. ఎన్నికల్లో విజయం కోసం నిర్మొహమాటంగా నిర్ణయాలు తీసుకున్నామని, సుపరిపాలనకు సరికొత్త నిర్వచనం ఇచ్చిన పార్టీ తెలుగుదేశం అని కొనియాడారు. చేసిన మంచిని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పుకోలేకపోవటం మనకున్న లోపమని, 2014..-19 మధ్య అభివృద్ధి పరుగులు పెట్టిందని చెప్పుకోవటంలో విఫలమయ్యామన్నారు. ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు చెప్పేందుకే జులై 2 నుంచి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించాలన్నారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన దాదాపు 75 పథకాలు పునరుద్ధరించామన్నారు. విధ్వంసం నుంచి వికాసం దిశగా చేపట్టిన ప్రయాణంలో సమస్యలకు భయపడట్లేదని వివరించారు. ఏడాదిలో తొలి అడుగు మాత్రమే వేశామని, ఇంకా చేయాల్సింది చాలా ఉందని సీఎం చంద్రబాబు నేతలకు వివరించారు. . పింఛన్ల పెంపు, పంటలకు గిట్టుబాటు ధర, అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు మంజూరు, వాట్సప్ గవర్నెన్స్‌తో సుమారు 500 సేవలు ఆన్‌లైన్‌లో అందిస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు సూచించారు. కేంద్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏపీకి సహకరిస్తోందని చంద్రబాబు చెప్పారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టులకు నిధులు కేటాయించింది. స్టీల్‌ప్లాంట్‌కి రూ.11,400 కోట్లు మంజూరు చేసిందని చంద్రబాబు చెప్పారు. **పని తీరు మార్చుకోండి** తాను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పరిస్థితి, నేతల పనితీరుపై సమాచారం తెప్పించుకుంటున్నానని, అనేక మార్గాల్లో సర్వేలు చేయిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. అన్ని సర్వేలను విశ్లేషించి.. వాస్తవాలను బేరీజు వేస్తున్నానన్నారు. ఎమ్మెల్యేలతో శనివారం నుంచి ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తున్నాని, రోజుకు నలుగురు ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్నానని పేర్కొన్నారు. తాను చెప్పాల్సింది ఎమ్మెల్యేలకు చెబుతున్నానని, ఎమ్మెల్యేల పనితీరు మారాలని తేల్చి చెప్పారు. పనితీరు మార్చుకుంటే బాగుంటుందని లేకపోతే ఇక అంతే సంగతులని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.**కొందరు ఎంతో పని చేస్తారు..** కానీ..ఎంత పని చేశామనే అంశంతోపాటు.. ఎలా చేస్తున్నామనేది కూడా కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కొందరు ఎంతో పని చేస్తారు.. కానీ మంచి పేరు రాదని.. ఇంకొందరు పెద్దగా పని చేయకున్నా.. ప్రజల్లో మంచి పేరు ఉంటుందని అన్నారు. ఇప్పుడు గెలిచిన వాళ్లు.. మళ్లీ మళ్లీ గెలవాలని, ఆ దిశగా ఆలోచన చేస్తున్నానని చెప్పారు. పార్టీలోని ప్రతి ఒక్కరూ అదే తరహాలో ఆలోచన చేయాలని చంద్రబాబు సూచించారు. వారసత్వం ఉంది, వారసులకు హ్యాండ్ హోల్డింగ్ ఇస్తాం, కానీ దాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వాళ్ల మీదే ఉంటుందన్నారు. ఏమైనా లోటు పాట్లు ఉంటే సరిదిద్దుకుందామని, మన ప్రవర్తనలో ఏమైనా తప్పులుంటే సరి చేసుకుందామన్నారు. ప్రజలు, కార్యకర్తలకు నచ్చని విషయాలను మార్చుకోవడానికి సిద్దంగా ఉన్నామని, ప్రజా విశ్వాసాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# పసుపు బోర్డుపై హై డ్రామా..

(మొదటి పేజీ తరువాయి)

ఎదుర్కోలేక, రేవంత్ రెడ్డిని బీజేపీ పావుగా వాడుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.**ఆర్ఆర్ టాక్స్ ఆరోపణలు ఏమయ్యాయి..**మునుపటి ప్రసంగాలను గుర్తు చేస్తూ, "దేశ ప్రధాని మోదీ గతంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి కలిసి 'ఆర్.ఆర్. టాక్స్' పేరిట ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని స్వయంగా ఆరోపించారు. కానీ దర్యాప్తుకు మాత్రం ఇప్పటివరకు ఆదేశించలేదు. ఎందుకు?" అని సూటిగా ప్రశ్నించారు. అదే సమయంలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా తెలంగాణకు వచ్చి సీఎం రేవంత్ రెడ్డిపై అవినీతి ఆరోపణలు చేయడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వంగా చర్యలు తీసుకోవడంలో విఫలమవడం పై విరుచుకుపడ్డారు. "పట్టపగలే ప్రజల సొమ్మును లూటీ చేస్తూ ఢిల్లీకి మూటలు పంపుతున్నట్టు మీరు చెబుతున్నారంటే, ఆ అక్రమాలను అడ్డుకునే బాధ్యత కేంద్రానికి లేదు అనుకోవాలా? మాటలకే పరిమితం కాక, చర్యలెందుకు ఉండవు?" అని ప్రశ్నల వర్షం కురిపించారు.**కాళేశ్వరంపై బురదజల్లడం దురదృష్టకరం** కాళేశ్వరం నిర్మాణంపై బురద జల్లడం దురదృష్టకరమని, అదే ప్రాజెక్టు వల్లే తెలంగాణ పంజాబ్‌ను అధిగమించి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే నంబర్ వన్ గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు. "ఇది రైతుల కృషి, నీటి పరిపాలన విజయానికి నిదర్శనం. దీనిపై విమర్శలు చేసేవాళ్లు రైతులను అవమానించడమే" అని వ్యాఖ్యానించారు. తెలంగాణ నుండి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించకపోవడం దారుణమని కేటీఆర్ ఆరోపించారు. ఐఐటీ, ఐఐఎం, మెడికల్ కాలేజీ వంటి విద్యా సంస్థలు మంజూరు చేయకుండా అన్యాయంగా ప్రవర్తిస్తున్న కేంద్రాన్ని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. **పసుపు బోర్డుపై హై డ్రామా..** పసుపు బోర్డు విషయంలో కేంద్రం తీరుపైనా ఆయన మండిపడ్డారు. "ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ లో పసుపు బోర్డుకు నయా పైసా కేటాయించకుండా.. పేరుకు పసుపు బోర్డు పెట్టి రిబ్బన్ కట్ చేస్తే ప్రయోజనమేంటి ? కనీసం సొంత భవనం కూడా కట్టకుండా.. సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ గారు నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పసుపు బోర్డు ఆఫీసును ప్రారంభించడం సమంజసమేనా ?" అని ప్రశ్నించారు.అసలు ఒక్క పసుపు బోర్డును ఇన్నిసార్లు ప్రారంభించడం సబబేనా?.. ఈ జనవరి 14న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హోటల్ లో ఢిల్లీ నుంచి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ వర్చువల్ గా పసుపు బోర్డును ప్రారంభించేశారు. మరోసారి మీరు ఇవాళ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడం వల్ల ప్రయోజనమేంటి ?**బనకచర్ల పేరుతో గోదావరి హక్కులపై దాడి..** ఏపీలో బనకచర్ల ప్రాజెక్టు నదుల అనుసంధానం పేరుతో చేపట్టి, గోదావరిపై తెలంగాణ హక్కులను కాలరాయడం తగదన్నారు. విభజన చట్టం ప్రకారం బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని, హైదరాబాద్ ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేయడాన్ని తెలంగాణ ప్రజలపై ద్రోహంగా అభివర్ణించారు.**కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ.. ఉపాధికి పెను ముప్పు...** కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణంలో ప్రైవేటీకరణకు దారితీసే ప్రయత్నాలను విరమించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ యువతకు భరోసా ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. "ప్రాజెక్ట్ పెడుతున్నాం అని చెప్పి, నిర్వహణ బాధ్యతలు ప్రైవేటుకు అప్పగించాలంటే, అది ఉపాధికి భరోసా కాదు.. మోసం," అని విమర్శించారు."కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచే బీజేపీ తెలంగాణ వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని ఇది నాలుగు కోట్ల ప్రజలకు తెలుసు. అటువంటి పార్టీ ఈ రాష్ట్రంలో ఎప్పటికీ అధికారంలోకి రావడం లేదు.. రాలేదు కూడా," అంటూ కేటీఆర్ ఆగ్రహం వెల్లగక్కారు.

# వివాహ హామీలపై హైకోర్టు సంచలన తీర్పు !

(మొదటి పేజీ తరువాయి)

**హైకోర్టు తుది తీర్పు:**అయితే, ఈ కేసును విచారించిన జస్టిస్ ఎన్. తుకారాంజీ, పెళ్లి చేసుకుంటానని హామీ ఇవ్వడం, ఆ తరువాత ఆ హామీని నెరవేర్చకపోవడం మోసం కావచ్చు కానీ అది నేరంగా పరిగణించదగిన మోసం (క్రిమినల్ చెటింగ్) కిందకు రాదు అని తెలిపింది. ఆ హామీ ఇచ్చే సమయంలోనే ఆ వ్యక్తికి మోసం చేయాలనే ఉద్దేశం ఉన్నట్టు స్పష్టమైన ఆధారాలు ఉన్నట్లైతే మాత్రమే – క్రిమినల్ కేసు కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసులో అలాంటి ఆధారాలు లేనందున, ఫిర్యాదు మోసం కేసుగా పరిగణించదగదని తీర్పు ఇచ్చి కేసును కొట్టివేసింది.

# ఏపీలో విద్యా వ్యవస్థపై మాజీ సీఎం వైఎస్ జగన్ ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

ఏపీఈసెట్ అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ అని విమర్శించారు. ఈసెట్ రిజల్ట్స్ వచ్చి దాదాపు 45 రోజులు అవుతున్నా ఇప్పటికీ కౌన్సిలింగ్ ప్రారంభం కాలేదన్నారు. మరోవైపు రేపటి నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులకు క్లాసులు ప్రారంభం అవుతున్నాయని.. ఇంజినీరింగ్ రెండో ఏడాదిలో అడ్మిషన్ల కోసం 34వేల మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ పరీక్షలు రాస్తే అందులో 31,922 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మే 15న ఫలితాలు వెలువడినా, ఇప్పటికీ కౌన్సెలింగ్ ప్రక్రియపై షెడ్యూల్ విడుదలచేయలేదని.. అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాకపోవడం, విద్యావ్యవస్థలో నెలకొన్న దారుణ పరిస్థితులకు మరో నిదర్శనమన్నారు. అమాత్యా మేలుకో.. పప్పూ నిద్ర వదులు అని ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు.

# పూర్ణచందర్‌నాయక్ నాతో అసభ్యంగా ప్రవర్తించేవాడు

### • స్వేచ్ఛ కూతురు సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ జూన్ 29:–** ప్రముఖ టీవీ యాంకర్, జర్నలిస్టు స్వేచ్ఛ ఆత్మహత్య కథనం అందరినీ కలచివేసింది. చలాకీగా, ధైర్యంగా కనిపించే ఆమె ఇలా అనూహ్యంగా జీవితాన్ని ముగించుకుంటారని ఎవ్వరూ ఊహించలేకపోయారు. అయితే ఈ విషాద ఘటన వెనుక గల అసలు కారణాలపై ఇప్పుడు ఆమె కుటుంబసభ్యులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్వేచ్ఛ కుమార్తె అరణ్య, ఆమె తండ్రి శంకర్ మీడియాతో మాట్లాడారు. అరణ్య ఎన్టీవీతో చెప్పిన వివరాల ప్రకారం.. పూర్ణచందర్ నాయక్ గత మూడేళ్లుగా తమ తల్లి స్వేచ్ఛను వెంటాడుతూ, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని ఆరోపించింది. తనపై కూడా అతడి ప్రవర్తన అసభ్యంగా ఉండేదని, కష్టమైన రీతిలో శారీరకంగా హద్దులు దాటి ప్రవర్తించేవాడని చెప్పింది. పూర్ణచందర్ నాయక్ ఎప్పుడూ ఆమెను తల్లి దగ్గరకు వెళ్లనివ్వకుండా అడ్డుపడేవాడని, తమ తల్లి మానసికంగా బాగా కుంగిపోయిందని తెలిపింది.ఇటీవల పూర్ణచందర్ ఇంట్లో జరిగిన ఓ ఫంక్షన్‌కు స్వేచ్ఛను ఆహ్వానించకపోవడంపై తీవ్ర మనస్తాపానికి గురయ్యారంటూ వివరించింది. ఆ ఘటన తర్వాత ఇద్దరి మధ్య గొడవలు తారాస్థాయికి చేరాయని, తల్లి ఈ సంబంధాన్ని ఇకపై కొనసాగించనని స్పష్టంగా చెప్పినట్లు అరణ్య వెల్లడించింది. తల్లికి ఆత్మహత్యకు బాధ, వేదన కలిగించిన వ్యక్తిగా పూర్ణచందర్ నాయక్‌ను ఆరోపిస్తూ ఆమె కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది తండ్రి శంకర్ కూడా ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించారు. తన కుమార్తె స్వేచ్ఛ మానసికంగా తీవ్ర వేదనకు గురై, చివరకు జీవితాన్ని ముగించుకుందని చెప్పారు. గతంలో స్వేచ్ఛను పూర్ణచందర్ తాను పెళ్లి చేసుకుంటానని భరోసా ఇచ్చి, తర్వాత మోసం చేశాడని పేర్కొన్నారు. అదే రోజున ఆమె పూర్ణచందర్‌తో ఇక సంబంధం కొనసాగించలేనని తేల్చిచెప్పిందని వివరించారు.ఇక పూర్ణచందర్ గతంలోనూ ఎన్నో మహిళలను మోసగించాడని, తమ వద్ద కొన్ని ఆధారాలున్నాయని ఆయన తెలిపారు. తన మనవరాలిపై కూడా అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని, పూర్ణచందర్ నాయక్‌ను కఠినంగా శిక్షించాలని

# ఒడిశా పూరీ జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది. అ తొక్కిసలాటలో ఇద్దరు మహిళలు సహా ముగ్గురు మృత్యువాత పడ్డారు. పూరి జగన్నథ రథయాత్రలో తొక్కిసలాట జరిగి ముగ్గురు మరణించడం పట్ల ఒడిశా మంత్రి పృథ్విరాజ్ హరిచందన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. పూరీలో ఏటా జరిగే జగన్నాథ రథయాత్రకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవిలను రథాలలో ఊరేగిస్తూ గుండిచా ఆలయానికి తీసుకెళ్లే ఈ ఉత్సవం ఆధ్యాత్మికంగా అత్యంత ప్రాధాన్యత గల ఉత్సవంగా భావిస్తారు. అందుకే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు. కాగా ఈ తొక్కిసలాటలో గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# వాళ్లు ఢిల్లీలో దోస్తీ... గల్లీలో కుస్తీ: పొన్నం



**హైదరాబాద్, జూన్ 29:** తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ అప్పుల పాలు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. సొంత రాష్ట్రానికి నష్టం కలిగేలా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఆదివారం పొన్నం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఇలానే చేస్తే బిఆర్ఎస్ ను ప్రజలు కనుమరుగు చేయడం ఖాయమని హెచ్చరించారు. బిఆర్ఎస్, బిజెపిలు ఢిల్లీలో దోస్తీ చేస్తూ గల్లీలో కుస్తీలు పడుతున్నాయని పొన్నం చురకలంటించారు. ప్రభుత్వ ఉద్యోగులను బిఆర్ఎస్ నాయకులు రెచ్చగొట్టడం సరికాదని విమర్శించారు. గతంలో ఉద్యోగుల కోసం బిఆర్ఎస్ ఏమీ చేయలేదన్నారు.మినిస్టర్ క్వార్టర్స్ లో గోపాల మిత్రలతో కలిసి పొన్నం ప్రభాకకర్, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని పొన్న ప్రభాకర్ కలిశారు. గోపాల మిత్రల సమస్యలను మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. రాష్ట్రంలో పశు పోషణ పశు సంపదకు గోపాల మిత్రలు కృషి చేస్తున్నారని వాకిటికి పొన్నం వివరించారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి గోపాల మిత్రలు సమస్యలు పరిష్కారం చేస్తామన్న వాకిటి హామీ ఇవ్వడం జరిగింది.

# నీట మునిగిన పాఠశాల .. 162 మంది విద్యార్థులు..?



**హైదరాబాద్ జూన్ 29:–** భారీ వర్షపాతం కారణంగా ప్రయివేట్ పాఠశాలలో చిక్కుకున్న సుమారు 162మంది విద్యార్థులను పోలీసులు రక్షించినట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. జార?ండ్‌లోని తూర్పు సింగ్‌భూమ్ జిల్లాలో ఆదివారం ఈ ఘటన జరిగింది. శనివారం భారీవర్షం కారణంగా లవ్‌కుష్ రెసిడెన్షియల్ పాఠశాల భవనం నీట మునిగింది. 162 మంది విద్యార్థులు పాఠశాలలో చిక్కుకుపోయారని, వారంతా రాత్రంతా భవనంలోనే ఉండిపోయారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు భవనం పైకప్పుపైకి చేరి సహాయం కోసం అర్థించారు. ఆదివారం తెల్లవారుజామున 5.30 గంటలకు సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రామస్తుల సహాయంతో విద్యార్థులను ఒక్కొక్కరిగా రక్షించామని పోలీస్ సూపరింటెండెంట్ (గ్రామీణ) రిషభాగార్గ్ తెలిపారు.

## పసుపు బోర్డును ఎన్నిసార్లు ప్రారంభిస్తారు?



హైదరాబాద్, జూన్ 28: నిజామాబాద్‌లో పసుపు బోర్డును ఇప్పటికే రెండుసార్లు ప్రారంభించారని.. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మూడోసారి ప్రారంభించేందుకు వస్తున్నారని, ఇలా ఇంకెన్నిసార్లు ప్రారంభిస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే దానికి చట్టబద్ధత కల్పించాల శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పసుపు బోర్డుకు ఇదివరకే ప్రారంభోత్సవాలు చేసిన సంగతి ఎంపీ అర్వింద్ కేంద్ర హోం మంత్రికి చెప్పలేదేమోనని ఎద్దేవా చేశారు. అమిత్ షా పసుపు పంటకు రూ.15 వేల మద్దతు ధర ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు.కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, యాకుత్‌పురా నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులు, యువకులు శనివారం కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు. కాగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనకు కవిత నివాళులు అర్పించారు. కాగా, తెలంగాణ జాగృతితో సీపీఐ సాంస్కృతిక విభాగం యువ కళావాహిని కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని కేరళకు చెందిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సందోష్‌కుమార్ తెలిపారు. శనివారం బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో ఆమెతో సందోష్ భేటీ అయ్యారు.

## మహా టీవీపై చర్యలు తీసుకోవాలి : దిండిగాల రాజేందర్



**ఇల్లెందు, జూన్ 29 :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొన్ని రోజుల నుండి తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్న మహా టీవీ న్యూస్ ఛానల్ తీరును ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో ఇల్లెందు పట్టణ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి కొత్త బస్టాండ్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి మహా న్యూస్ ఛానల్‌కు వ్యతిరేక నినాదాలు చేశారు. బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం దిండిగాల రాజేందర్, సిలివేరి సత్యనారాయణ, టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ రంగనాథ్ మాట్లాడుతూ.. ఫోన్ టాపింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోని కొందరు నాయకులతో చేతులు కలిపిన మహా టీవీ బీఆర్ఎస్ పార్టీపైన, పార్టీ కీలక నేతలపైన అడ్డగోలుగా అసత్య వార్తలను దుష్ప్రచారం చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. మహా టీవీ న్యూస్ ఛానల్ తన యూట్యూబ్ ఛానల్ లో తప్పుడు థంబ్ నెయిల్స్ పెట్టి బీఆర్ఎస్ పార్టీ కీలక నాయకులపై వ్యక్తిగత దూషణలు, అవమానకరమైన కథనాలను సృష్టించడం నీచమైన చర్యగా అభివర్ణించారు. ఆంధ్ర పత్రికలు, టీవీల టార్గెట్ కేవలం కేసీఆర్ ఫ్యామిలీ మాత్రమేనని తెలిపారు. అందుకే కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మాత్రమే అప్రతిష్ట తీసుకొచ్చేందుకు ప్రత్యేకంగా రూపొందించిన తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నట్లు వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇల్లెందు పట్టణ నాయకులు11వ వార్డు మాజీ కౌన్సిలర్ జె కె శ్రీను, పట్టణ మహిళ ప్రధాన కార్యదర్శి కోక్కు సరిత, పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, యువజన విభాగం గిన్నారపు రాజేశ్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, ఎంటెక్ మహేందర్, మండల ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం, పట్టణ యువజన నాయకులు తోటకూర శ్రీకాంత్, సన రాజేశ్, ఎస్.కె చాంద్ పాషా, మునిగంటి శివ, రామ్ లాల్ పాసి, పరికపెల్లి రవి, కొండూరు రవికాంత్, గడ్డి శ్రీను, మీరజ్ బేగ్, షేక్ రసూల్, బజారు సత్యనారాయణ, ఈదుల ముత్తయ్య, ఆటో యూనియన్ నాయకులు సముద్రాల తిరుమలరావు, ఎస్.కె పాస్సిపాల్గొన్నారు.

## దేశంలో ఫోన్ ట్యాపింగ్ మొదలుపెట్టిందే కాంగ్రెస్ పార్టీ :

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్ :** దేశంలో ఫోన్ ట్యాపింగ్ మొదలుపెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ సీనియర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ కాంగ్రెస్ మంత్రులు, నాయకులు సిగ్గు లేకుండా ఫోన్ ట్యాపింగ్ అంశం గురించి అడ్డగోలుగా మాట్లాడడం వింతగా ఉందన్నారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు.బీజేపీ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి వంత పాడే ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఎవరు పిలవకపోయినా.. నా ఫోన్ ట్యాప్ అయ్యిందని కామెడీ చేస్తున్నాడు. ఈ ఫోన్ ట్యాపింగ్ విచారణ చేస్తారు పోలీస్ అధికారులా? గాంధీ భవన్‌లో ఉండే కాంగ్రెస్ మంత్రులు, యూత్ కాంగ్రెస్ నాయకులా? ఏది వాస్తవమో.. ఏది అవాస్తవమో.. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ప్రెస్‌మీట్ పెట్టి ప్రజలకు తెలియజేయండి అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు హైకోర్టు ఆదేశాలను తుంగలో తొక్కుతూ.. హోం మంత్రిగా బాధ్యతగల పదవిలో ఉంటూ సీఎం రేవంత్ ఇస్తున్న ఆదేశాలతో వారి అనుంగు మీడియాతో తప్పుడు రాతలపై, పిచ్చి కూతలు, దొంగ లీకులతో వ్యక్తిగతంగా దాడులు చేస్తున్నారు. మహా టీవీతో పాటు మరికొన్ని వార్తా సంస్థలు, యూట్యూబ్ ఛానెల్లు అడ్డగోలుగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. వారందరిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.రేవంత్ ఆదేశాలతో మా బీఆర్ఎస్వీ నాయకుడు గెల్లు శ్రీనివాస్‌పై అక్రమ కేసులు బనాయించిన పోలీసులు.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై, మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అడ్డగోలుగా, అశ్లీలంగా, జుగుప్సాకరమైన వార్తలు రాసిన మహా టీవీపై తెలంగాణ పోలీసులు సుమోటోగా కేసు పెట్టాలి. నిన్న మా బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మహా టీవీపై ఫిర్యాదు చేయడానికి వెళ్ళితే.. తొలుత ఫిర్యాదు తీసుకోకపోతే, బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తే అయిష్టంగా పోలీసులు ఫిర్యాదు తీసుకుంటున్నారు అని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా, రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు, ప్రజాసమ స్యలను కాపాడాల్సిన పోలీసులు. నేడు 80-90 కేసుల నేర చరిత్రతో పాటు ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్‌గా కెమెరాల ముందు దొరికిన ఒక దొంగ మాటలు విని హేయమైన పాత్ర పోషిస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా సొంత ప్రభుత్వ మంత్రులైన పొంగులేటి, కొండా సురేఖలతో పాటు ఎమ్మెల్యేల ఫోన్లు ట్యాపింగ్ చేస్తుండడం నిజం కాదా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

## బీజేపీ, బీఆర్ఎస్ ఢిల్లీలో దోస్తీ- గల్లీలో కుస్తీ : మంత్రి పొన్నం



**హైదరాబాద్,:** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ జులై నాలుగో తేదీన జరుగుతుందని, ఈ సభ్యను విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రతి ఒక్క నియోజకవర్గం నుంచి జన సమీకరణ చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం గాంధీభవన్‌లో హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతలతో సమావేశం నిర్వహించారు. అంతకుముందు మీడియాతో మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడిన వారికి ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. దేవాలయ కమిటీలు, మార్కెట్ కమిటీలు ఖాళీగా ఉన్న ఇతర ఏ నామినేటెడ్ పదవులు త్వరలోనే భర్తీ పూర్తవుతుందన్నారు.ఆ రెండు పార్టీలు దోస్తులు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీలాగా వ్యవహరిస్తున్నాయని మంత్రి పొన్నం అన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం మీరు ఏం చేశారని, బాధ్యతారహితంగా వ్యహరించినందుకు మీకు ప్రజలు సున్నా సీట్లు ఇచ్చారని విమర్శించారు. రాబోయే కాలంలో మిమ్మల్ని ప్రజలు కనుమరుగు చేస్తారని విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష బాధ్యతలు వదిలి.. శత్రుదేశంగా సొంత రాష్ట్రానికి నష్టం కలిగేలా చేస్తున్నారని మండిపడ్డారు. పక్క రాష్ట్రంలో రాష్ట్రానికి ఏమైనా సమస్య వస్తే అన్నీ పార్టీలు కలిసి వస్తాయన్నారు. తెలంగాణలో కూడా ప్రతిపక్షాలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం నెల రోజుల్లోపు పడిపోతుందని శాపనార్థాలు పెడుతున్నారని, ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర చేస్తున్నారని మంత్రి పొన్నం ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ ప్రజల సంక్షేమాన్ని ముందుకు తీసుకుపోతుంటే.. ఉద్యోగులను రెచ్చగొట్టే ప్రయత్నం బీఆర్ఎస్ చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, ఆర్థిక సంక్షోభం ఉన్న తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఆచరణలో చూపెడుతుందన్నారు. ప్రభుత్వం, పార్టీ సమన్వయం చేసుకోవాలని, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. మాజీ పీసీసీ అధ్యక్షుడు డి. శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్‌లో ఆయన చిత్రపటానికి మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు తదితర నేతలు నివాళులర్పించారు.

## పూరీలో తొక్కిసలాట.. డీఎం, ఎస్పీపై బదిలీ వేటు వేసిన ప్రభుత్వం



**పూరీ జగన్నాథ** రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిలాట ఘటన నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇద్దరు అధికారులను సస్పెండ్ చేసింది. నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు అధికారులపై సీఎం మోహన్ చరణ్ మాఝీ కఠిన చర్యలు తీసుకున్నారు. పూరీ జిల్లా కలెక్టర్‌తో పాటు ఎస్పీని బదిలీ చేశారు. ఈ మేరకు సీఎంవో ఓ ప్రకటన విడుదల చేసింది. పూరీ కలెక్టర్ సిద్ధార్థ్ శంకర్ స్వైన్, ఎస్పీ వినీత్ అగర్వాల్‌లపై బదిలీ వేటు వేసింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు డీసీపీ విష్ణు పాటి, కమాండెంట్ అజయ్ పాధిలను సస్పెండ్ చేశారు. పూరి జిల్లా కొత్త కలెక్టర్‌గా చంచల్ రాణాను, కొత్త ఎస్పీగా పినాక్ మిశ్రాను ప్రభుత్వం నియమించింది. డెవలప్‌మెంట్ కమిషనర్ పర్యవేక్షణలో ఘటనపై విచారణకు సీఎం మాఝీ ఆదేశించారు. మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని ఆదేశించారు. మరణించిన ప్రతి భక్తుడి కుటుంబాలకు రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు సీఎం ప్రకటిం చారు.డెవలప్‌మెంట్ కమిషనర్ పర్యవేక్షణలో వివరణాత్మక పరిపాలనా విచారణకు సీఎం ఆదేశించారు. దాంతో పాటు ఈ సంఘటనకు ముఖ్యమంత్రి భక్తులందరికీ క్షమాపణలు చెప్పారు. జగన్నాథ భక్తులందరికీ ప్రభుత్వం తరఫున క్షమాపణలు చెబున్నానన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదం నుంచి కోలుకునే శక్తిని ప్రసాదించాలని దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ఇదిలా ఉండగా.. పూరీలోని గుండిచా ఆలయ సమీపంలో ఆదివారం ఉదయం తొక్కిసలాట జరగడంతో ముగ్గురు భక్తులు మరణించగా.. మరో 50 మంది గాయపడ్డారు. గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. మృతులను బోలాఘర్ నివాసి బసంతి సాహు, బలిపట్న నివాసితులు ప్రేమకాంత్ మొహంతి, ప్రవతి దాస్‌గా గుర్తించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం పంపారు. ఈ విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వివరించారు.

## మంత్రి పర్యటనతో సమస్యలు పరిష్కారమయ్యేనా



**గద్వాల, :** జూరాల ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల రోపులు పరిశీలించేందుకు శనివారం రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరిలు గద్వాలకు వచ్చారు. జూరాల ప్రాజెక్టుతో పాటు ర్యాలంపాడు రిజర్వాయర్‌ను పరిశీలించిన మంత్రులు గద్వాల కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడారు. అనేక హామీలు ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులకు పూర్వవైభవం తీసుకవస్తామని హామీ ఇచ్చారు. జూరాల ప్రాజెక్టులో ఆపరేషన్ మెయింటనెన్స్‌ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేదని అందుకే ప్రాజెక్టులో రోప్స్ పాడైపోవడం, గ్యాంటీ క్రేన్ పనిచేయకపోవడం వంటివి జరిగాయని చెప్పారు. తాము పక్కాగా నిర్వహణ చేస్తామని గేట్ల మరమ్మతులు పదిరోజుల్లో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా రూ.3.50కోట్లతో మరో కొత్త గ్యాంటీ క్రేన్‌ను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.ప్రాజెక్టుపై భారీ వాహనాలు వెళ్లకూడదని నిపుణుల కమిటీ నివేదించిందని గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం చేయలేదని అన్నా రు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనలతో జూరాల కింద కొత్త బ్రిడ్జి నిర్మాణానికి రూ.100కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మంత్రి ఇచ్చిన హామీ నెరవేరితే గద్వాల, ఆత్మకూర్, అమరచింత మధ్య వ్యాపార సంబంధాలు పెరిగి అభివృద్ధి చెందుతాయని ఇక్కడి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా నెట్టెంపాడు, తుమ్మిళ్లపై మంత్రి హామీలు అమలు అయి తే నడిగడ్డ సస్యశ్యామలం అవుతుంది. గత ఏడాది సెప్టెంబర్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ గట్టు ఎత్తిపోతల పథకం పనుల పర్యవేక్షణకు వచ్చి ర్యాలంపాడు రిజర్వాయర్ లీకేజీలను అరికట్టి 4టీఎంసీలు నిల్వ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఖరీఫ్ నాటికి లీకేజీలు అరికట్టాల్సి ఉండగా కాలయాపన జరిగింది. మళ్లీ మంత్రి ఇప్పుడు 4టీఎంసీలు నీల్వచేసేందుకు సీడబ్లూసీ లాంటి సంస్థతో సర్వే చేస్తున్నామని ఎంత ఖర్చు అయిన 4టీఎంసీల నిల్వ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీ వచ్చే ఖరీఫ్ నాటికైన పూర్తయితే చాలని రైతులు కోరుతున్నారు. నెట్టెంపాడులో 90శాతం పనులు పూర్తయాయ్యి. ఇంకా పదిశాతం పనులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటికోసం నెట్టెంపాడుపై రూ.2753కోట్లతో రివైజ్‌డ్ అంచనాలు తయారు చేశామని, డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేస్తామ ని హామీ ఇచ్చారు. దీని ద్వారనైనా పెండింగ్ కాలువల నిర్మాణం, లైనింగ్ పనులు పూర్తయితే సాగునీటి సమస్యలు తీరుతాయని రైతులు అంటున్నా రు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలో భాగమైన మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి భూ పరిపాలన అనుమతులు ఉన్నప్పటికీ భూసేకరణ జరగలేదు. రైతులు అడ్డుకుంటున్నారు. అయితే మంత్రి త్వరలో భూసేకరణ పూ ర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇది నెరవేరితే ఆర్డీయస్‌లో చివరి ఆయకట్టు రైతుల సాగునీటి కష్టాలు తీరే అవకాశం ఉంది. అయితే మంత్రి ఇచ్చిన హామీలు వచ్చే ఖరీఫ్ నాటికి పూర్తయితే నడిగడ్డలో సాగునీటి సమస్యలు తీరుతాయని, ఏదో వచ్చాము.. చెప్పాము అనిపోతే కథ మళ్లీ మొదటికి వచ్చే అవకాశం లేకపోలేదు.

## ఉజ్జయిని మహంకాళి బోనాల జాతరను వైభవంగా నిర్వహిద్దాం



**బేగంపేట్ జూన్ 29 :** జూలై 13 14న జరగనున్న శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరను వైభవంగా నిర్వహిద్దామని..అందుకు ప్రభుత్వ అధికారులు, పార్టీలకతీతంగా నాయకులు, భక్తులు సహకరించాలని దక్కన్ మానవ సేవాసమితి సభ్యులు కోరారు. ఈ మేరకు ఆదివారం మహంకాళి ఆలయ ప్రాంగణంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లికార్జున్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బోనాల జాతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బోనాల జాతర అధ్యక్షునిగా కలపగురి శ్యామ్ రావును ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1926లో దక్కన్ మానవ సేవా సమితి ఏర్పడిందని, ఆలయం వద్ద జంతుబలిని ఆపి గత 99 సంవత్సరాలగా సాత్విక పూజ నిర్వహిస్తున్నామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నారని, భక్తులు కూడా సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో కార్య నిర్వాహక అధ్యక్షులు కొంక రఘుమోహన్, ప్రధాన కార్యదర్శి అత్తిలి మల్లికార్జున గౌడ్, కార్యనిర్వాక కార్యదర్శి సి.కె నర్సింగ్ రావు, రిసెప్షన్ కమిటీ చైర్మన్ కె.వి కమల్ కుమార్, ఫుడ్ కమిటీ కన్వీనర్, సీహెచ్ శ్రీనివాస్, కార్యదర్శి వజనాల దయానందరావు, రిసెప్షన్ కమిటీ వైస్ చైర్మన్ ఎన్.శ్రావణ్ కుమార్, ప్రచార కమిటీ కన్వీనర్ గున్నాల రవికుమార్, కోశాధికారి గోపిశెట్టి ప్రభాకర్ తదితరులను ఎన్నుకున్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



**ఓదెల, జూన్ 29 :** పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో 235 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, 27 మంది లబ్ధిదారులకు ?27,03,132ల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 52 మంది లబ్ధిదారులకు ?19,70,500ల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అంతకుముందు జిలకుంట గ్రామంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి ?10 లక్షలతో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ సర్కార్ రేషన్ కార్డులను అందజేసినట్లు తెలిపారు. రేషన్ కార్డు ద్వారా పంపిణీ చేసే బియ్యంపై పేద కుటుంబాలు ఆధారపడి ఉన్నారన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు. ఓదెల మండల కేంద్రంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రైతులు పండించిన ధాన్యం ఆకాల వర్షాలతో తడిసినప్పటికీ ఒక గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేసి 48 గంటల్లో రైతు ఖాతాల్లో జమ చేశామని, సన్నాలకు ?500 బోనస్ ఇచ్చామన్నారు.అలాగే తొమ్మిది రోజుల్లోనే రైతన్నల ఖాతాల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా ద్వారా రైతన్నలకు పెట్టుబడి సాయాన్ని అందించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ఖాతాల్లో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని జమ చేసిందని అన్నారు. అలాగే రైతన్నలకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ వేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా కింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని పేర్కొన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం,ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 లకు గ్యాస్ సిలిండర్, సన్నరకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ వథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకురూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ.31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలందరూ వెన్నుదండుగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, నాయకులు ఆకుల మహేందర్, బోడకుంట చిన్నస్వామి, బోడకుంట శంకర్, బైరి రవి గౌడ్, చీకట్ల మొండయ్య, రెడ్డి రజనీకాంత్, చింతి రెడ్డి విజయేందర్ రెడ్డి, గుండేటి ఐలయ్య యాదవ్, పిట్టల రవికుమార్, కొల్లూరి చందు, ఢిల్లీ శంకర్, మల్లయ్య లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం.. హుజురాబాద్ రజక సంఘం కమిటీ



**హుజురాబాద్ టౌన్, జూన్ 29:** హుజురాబాద్ రజక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మారుతి నగర్ లో రజక సంఘం ఆవరణలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రజక వృత్తి ధరల పెంపుదల, మడేలేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి సంఘం ఆధ్వర్యంలో తీర్మాణం చేశారు. అలాగే ఆలయ నిర్మాణానికి దాతలు విరాళాలు అందించారు.మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొలిపాక శ్రీనివాస్ రూ.50వేలు, మాజీ కౌన్సిలర్ నల్ల సుమన్ రూ.20116, కొండపాక శ్రీనివాస్ రూ.15వేలు, సభ్యులు నల్ల బాలరాజ్, కొల్లిపాక శంకర్, కొలిపాక సారయ్య, నల్ల సదయ్య రూ.10వేలతో పాటు మరికొందరు దాతలు విరాళాలు అందించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కులవృత్తుల ధరలు పెంచడం ద్వారా ఆర్థికంగా చేయూత లభిస్తుందన్నారు. సంఘ సభ్యులు కలిసికట్టుగా సమస్యలను పరిష్కరి ంచుకుందామని అన్నారు. తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం బాధ్యులు కొలిపాక సారయ్య, కొండపాక శ్రీనివాస్ నల్ల బాలరాజు గోపు వెంకటేశ్వర్లు కొలిపాక శ్రీనివాస్, కొలిపాక శంకరయ్య, రజక మహిళా సంఘం బాధ్యులు కొండపాక లక్ష్మి, లలిత, నిమ్మటూరి నిర్మల, కొలిపాక రాజేశ్వరి, గోపు శాంత కుమారి లతో పాటు సంఘ సభ్యులు, కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## జూలై 1 నుంచి సీనియర్ రెసిడెంట్ డాక్టర్ల సమ్మె



**హైదరాబాద్, :** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ సీనియర్ రెసిడెంట్ డాక్టర్ల అసోసియేషఽజూలై 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపట్టనుంది. ఈ మేరకు టీఎస్ఆర్డీఏ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఎన్నోసార్లు ప్రభుత్వం, వైద్య శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ ప్రభుత్వ వైద్య కళాశాలలు మరియు ఆసుపత్రుల్లో పని చేస్తున్న సీనియర్ రెసిడెంట్ డాక్టర్లకు గత మూడు నెలలుగా స్టైపెండ్ చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న స్టైపెండ్ పెంపు సంబధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, అలాగే రెసిడెంట్‌ల ఉద్యోగ కాలాన్ని కొనసాగి ంచేందుకు కీలకమైన ఎక్స్‌టెన్షన్ జీవో ఇంకా విడుదల చేయబడలేదని వాపోయారు. అధికా రులతో చేసిన అనేక ప్రయత్నాలు విఫలమైన నేపథ్య ంలో, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు జూలై 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపట్టాలని నిర్ణయి ంచుకున్నట్లు వెల్లడించారు. అత్యవసర వైద్య సేవలపై సమ్మె ప్రభావం ఉండదని, తమ డిమాండ్లు నెరవేరిన తరువాతే సమ్మెను విరమిస్తామని పేర్కొన్నారు.ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించి, వైద్య సేవలలో అంతరాయం కలగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## రెండు మూడు నెలల్లో సీఎం మార్పు

### సంచలన



**కర్నాటక** కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు దుమారాన్ని రేపుతున్నాయి. త్వరలోనే ముఖ్య మంత్రిని మారుస్తారని.. శివక ఽమార్‌కు సీఎంగా అవకాశం దగ్గబోతుందని వ్యాఖ్యాని ంచారు. ఆయన చేసిన వ్యాఖ్యలతో కర్నా టకలో రాజకీయాలు వేడెక్కాయి. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు అత్యంత సన్నిహితుగా పేరున్న ఎమ్మెల్యే హెచ్‌ఏ ఇక్బాల్ హుస్సేన్ మాటా ్లడుతూ.. డీకే రాబోయే రెండు, మూడు నెలల్లో ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లభిస్తుందని తెలిపారు. సెప్టెంబర్ తర్వాత రాష్ట్రంలో 'విప్ల వాత్మక' రాజకీయ పరిణామా లుంటాయన్న సహకార మంత్రి కేఎన్ రాజన్న ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. తాజాగా ఇక్బాల్ మాట్లాడుతూ 'ఈ ప్రభుత్వం అధికా రంలోకి రాకముందు మన (కాంగ్రెస్) బలం ఏంటో మీ అందరికీ తెలుసు. విజయం సాధిం చడానికి ఎవరు పోరాటం, కృషి చేశారో.. తన శక్తిని ధారపోశారో అందరికీ తెలుసు, ఆయన (డీకే) వ్యూహం, ఆయన పనులన్నీ చరిత్రగా మారాయన్నారు. డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందా? అని రామనగరంలో విలేకరులు ప్రశ్నించగా.. తాను ఊహాగానాలు నమ్మనని.. హైకమాండ్ పరిస్థితి గురించి తెలుసుకుని సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుని ఆయనకు అవకాశం ఇస్తుందనే పూర్తి నమ్మకం ఉందన్నారు. సెప్టెంబర్ తర్వాత విప్లవాత్మక రాజకీయ పరిణామాలుంటాయని నేతలు మాట్లాడుతున్నది దీని గురించేనని.. రెండు, మూడు నెలల్లో నిర్ణయం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తనయుడు, కాంగ్రెస్ ఎమ్మెల్సీ యతీంద్ర సిద్ధరామయ్య ముఖ్యమంత్రి మార్పును కేవలం ఊహాగానాలు మాత్రమేనంటూ తోసిపుచ్చా రు.దీనిపై ప్రశ్నించగా.. 2023 అసెంబ్లీ ఎన్ని కల తర్వాత ప్రభుత్వ ఏర్పాటుపై కాంగ్రెస్ హైక మాండ్ నిర్ణయం తీసుకుందని హుస్సేన్ పేర్కొ న్నారు. అప్పుడు అందరం ఢిల్లీలో ఉన్నామని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే నిర్ణయం తీసుకున్న నిర్ణయం అందరికీ తెలుసునన్నారు. వారంతా మళ్లీ నిర్ణయం తీసుకుంటారని, మనం వేచి చూడాలన్నారు. సిద్ధరామయ్య, శివకుమార్ ఒప్పందం నేపథ్యంలో కాంగ్రెస్‌లో నాయకత్వ మార్పు జరుగుతుందని కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. ఇద్దరు నేతలు చెరో రెండున్నరేళ్లు సీఎంగా ఉంటారని ఒప్పందం జరిగిందని అప్పట్లో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

## నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తక్షణమే రద్దు చేయాలి : కర్రె భిక్షపతి




**హనుమకొండ, జూన్ 29 :** కార్పొరేట్ శక్తులకు అనుకూల నిర్ణయాలు తీసుకుంటూ కార్మిక లను ఇబ్బందులకు గురిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని, కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సీపీఐ హను మకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ బాలస ముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో బత్తిని సదానందం అధ్యక్షతన జరిగిన ఏఐటీయూసి జిల్లా ఆఫీస్ బేరర్స్? ?సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపె నీలకు అనుకూల నిర్ణయాలు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కు లను కాలరాస్తుందన్నారు.8 గంటల పని విధా నం కాకుండా చూడడం, యజమాన్యం తమకి ఇష్టం వచ్చిన రీతిలో పనిగంటల విధానం తీసుకువచ్చే విధంగా చూడడం వంటి కేంద్ర ప్రభుత్వం విధానాలను ఎండగట్టాలని పిలుప ఽనిచ్చారు.మధ్యాహ్న భోజన కార్మికులు కనీస వేతనాలు అందక అప్పులు పాలై వెట్టిచాకిరి చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. కార్మి కులు పనిచేసే కేంద్రాలలో సామాజిక భద్రత కల్పించి కార్మికులందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన వయోవృద్ధులకు రూ. 9000 పెన్షన్ ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ. 25 లక్షలు ఇవ్వాలని, కనీస వేతనాలు అందని కార్మికు లందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు,గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, పిఎఫ్ ఇన్సూరెన్స్?? ల సౌకర్యం అందించాలని డిమాండ్ చేసారుదేశవ్యాప్తంగా జూలై 9న సమ్మెకు సీపీఐ మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించాలని, కనీస వేతన చట్టం అమలు చేసి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజ్ గౌడ్, రాజేష్ ఖన్నా, దుర్గా ప్రసాద్, అశోక్, రాస మల్ల కుమార్, గుంటి రాజేందర్, రాము, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేద్దాం : రాజశేఖర్ రెడ్డి




**రామగిరి, జూన్ 29 :** ప్రభుత్వ విద్యా రంగాన్ని పటిష్ట పరచడంలో టీఎస్ యూటీఎఫ్ సంఘ సభ్యులు ముందుండాలని, సంఘ ఉపాధ్యా యులు పనిచేసే ఆయా ప్రాంతాల్లో పరిస్థి తుల కు అనుగుణంగా పాఠశాలల్లో స్టడీ అవర్ నిర్వ హణకు అదనపు సమయం కేటాయి ఽంచాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజ శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షుడు బక్కా శ్రీనివాసాచారి అధ్యక్షతన సంఘం జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ప్రాంతాలకు ఉపా ధ్యాయుల వ్యక్తిగత అవసరాల కోసం డిప్యుటేషన్లు చేయడం మానుకోవాలని పీఆర్సీ గడువు తీరినందున రిపోర్టు వెంటనే తెప్పించుకుని అమలు పరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మీడియా ముసుగులో స్లాటర్ హౌస్‌లు నడుపుతున్నారు: మాజీ మంత్రి జగదీష్ రెడ్డి




**సూర్యాపేట:** మీడియా ముసుగులో కొంతమంది స్లాటర్ హౌస్‌లు నడుపుతున్నారని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి (%ఝుస్తుఽఅంష్ట్ర =వఽఽఎ%) ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్ వ్యక్తిత్వాలను హననం చేసే దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. మీడియా ముసుగులో దాడి చేస్తే కేసీఆర్ అభిమానులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. మీ దాడులకు తాము ప్రతి దాడులు చేస్తే తట్టుకోలేరని చెప్పారు. సూర్యాటపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మీడియా ముసుగులో ప్రభుత్వం కేసీఆర్, కేటీఆర్‌లపై అసత్య ప్రచారాలు చేస్తున్నదని కాంగ్రెస్ పైమండిపడ్డారు. ఏడాదిన్నరగా మీడియాని అడ్డం పెట్టుకుని కేసీఆర్‌పై కుట్రలు చేస్తున్నరని చెప్పారు. తమను ఇబ్బందిపెట్టే వారిని ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని, చంద్రబాబు , రేవంత్‌ను చూసి మురుస్తున్న వారిని భవిష్యత్తులో ఎవ్వరూ కాపాడలేరని స్పష్టం చేశారు. పథకం ప్రకారమే బీఆర్ఎస్‌పై దుర్మార్గానికి పాల్పడుతున్నారని చెప్పారు. మీడియా కేంద్రాల ముసుగులో కబేళాలు (స్లాటర్ హౌస్‌లు) నడుపుతున్నారని మండిపడ్డారు. తెలంగాణాను ఆంధ్ర నుంచి విడదీశారనే అక్కసుతోనే కేసీఆర్‌పై కుతంత్రాలు చేస్తున్నారని ఆరోపించారు. తమ పిటిషన్లపై ప్రేక్షక పాత్రపోషించే పోలీసులు.. తమపైనే తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు.'రాజకీయ పార్టీలుగా మేమూ మేమూ తేల్చుకుంటాం. మీడియా అసత్య ప్రచారాలెందుకు. ప్రాణాలకు తెగించి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ పైనా మీ ప్రేలాపనలు. ఉద్యమం నుంచి వచ్చినోళ్లం కేసులకు భయపడతామా. మహా న్యూస్‌పై దాడి చేశారని మొసలి కన్నీరు కారుస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్‌పై అక్కసుతో అదేపనిగా పెట్టుకొని దాడులు చేస్తున్నారు. నిన్న జరిగింది దాడి కాదు.. నిరసన మాత్రమే. మా సహనానికి పరీక్ష పెట్టొద్దు. మీడియా ముసుగులో మీ ఇష్టం వచ్చిన బూతులు మాట్లాడితే ఎవరు ఊరుకుంటారు. బిన్ లాడెన్ లాగా ఎక్కడ దాక్కున్నా పట్టుకొని మీపని చెప్తాం. సంవత్సర కాలంగా మీ చెంచా గాళ్లు ప్రభుత్వాన్ని పాలిస్తున్నారు. వాళ్లను అడ్డం పెట్టుకుని నడుపుతున్న స్లాటర్ హౌసులను వదిలిపెట్టం. మా దాడి వేరే విధంగా ఉంటది. కేసీఆర్‌ది మొదటినుంచి గొప్ప క్షమాగుణం. ఆయన క్షమించినా మేము క్షమించం. భేషరతుగా మహా న్యూస్ యాజమాన్యం కేసీఆర్, కేటీఆర్‌కు క్షమాపణ చెప్పాలి.కాంగ్రెస్ ఏడాదిన్నర పాలన అన్ని రంగాల్లో విఫలమైంది. సాగునీళ్ల విషయంలో ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి అజ్ఞానులు. మంత్రులకు పాలన చేతకాక ప్రతిరోజు కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. సూర్యాపేట జిల్లాలో కరువు పరిస్థితులు కనిపిస్తున్నాయి. వేసిన విత్తనాలు ఎండిపో తున్నా యి. రైతాంగం అప్పులపా లైతున్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పే మాటలు చూస్తే నీళ్లు తెచ్చే పరిస్థితి లేదు. ఏ రాష్ట్రం కూడా ఎన్‌డీఎస్ఏ అనుమతుల కోసం ఎదురు చూడదు. రాజకీయ డ్రామాలు ఆపి వెంటనే కన్నేపల్లి పంపులు ఆన్ చేసి రైతులకు నీళ్లు అందించాలి. రైతులను గోస పెట్టి.. మేము మాత్రం సుఖపడుతామంటే ఊరుకోం. ఇకనైనా కేసీఆర్‌పై ఏడుపు ఆపి అభివృద్ధిపై దృష్టి పెడితే మంచిద'ని జగదీష్ రెడ్డి అన్నారు.

## పచ్చమీడియా కంపు.. తెలంగాణకు తలవంపు: మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 29:** మెంటల్ సీఎం చంద్రబాబు, రెంటల్ సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో నడుస్తున్న పచ్చ మీడియా కంపు తెలంగాణకు తలవంపుగా మారిందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఎల్లో మీడియా తెలంగాణలో తిష్టవేసి జర్నలిజం ముసుగులో బ్రోకరిజం చేస్తూ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా, కేసీఆర్ ఫ్యామిలీ ప్రతిష్ఠను మసకబార్చేల బ్లేమ్ గేమ్ ఆడుతున్నదని ధ్వజమెత్తారు. ఆంధ్రా పత్రికలు, టీవీలు కేసీఆర్ ఫ్యామిలీని, బీఆర్ఎస్ పార్టీని టార్గెట్‌గా చేసుకొని.విషపు రాతలు రాస్తున్నాయని, తప్పుడు కథనాలు చూపిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఎల్లో మీడియా గోబెల్స్ గేమ్ షోకు రేవంత్, చంద్రబాబులే స్పాన్సర్స్ అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ విధ్వంసానికి రేవంత్ రెడ్డి, చంద్రబాబు జాయింట్ ఆపరేషన్‌కు తెరదీశారని, పచ్చ మీడియా, బీజేపీలు కూడా ఈ కుట్రలో భాగస్వాములేనని నిప్పులు చెరిగారు. రాజకీ యంగా ఎదుర్కొనే దమ్ములేకనే ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనుసన్నల్లో ఒక పథకం ప్రకారం ఎల్లో మీడియా దుష్ప్రచారం సాగిస్తోందని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దగుల్బాజీ చానల్‌లో కేటీఆర్ పై ప్రసారం చేస్తున్న నీచమైన కట్టుకథలను అన్నం తినే ఎవరైనా జర్నలిజం అంటారా? అని ఆయన నిలదీశారు. కేటీఆర్ ప్రతిష్టను దెబ్బ తీసేలా, వ్యక్తిగత జీవితాన్ని కించపరిచేలా ఎల్లో మీడియా అబద్ధాలు వండి వారుస్తున్నదన్నారు. ఇలాంటి జుగుప్సాకరమైన కథనాల వెనుక ఉండి అన్నం పెడుతూ పురిటి గడ్డకే సున్నం పెడుతున్న కాంగ్రెస్ రాక్షస సంతతి గురించి తెలంగాణ ప్రజలకు అంతా తెలుసని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటుకు నోటు కేసు బాస్ చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించుకోవడానికి తెలంగాణకు భస్మాసుర హస్తం, ఆంధ్రాకు అభయ హస్తం అందిస్తున్నారని జీవన్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరంపై నిందలు మోపుతూ వేసిన కమీషన్, హైదరాబాద్‌కు విశ్వఖ్యాతి తెచ్చిన ఈ%-%ఫార్ములా కారు రేస్‌పై ఏసీబీ విచారణ, ఫోన్ ట్యాపింగ్ పేరుతో సిట్ దర్యాప్తు వంటివన్నీ రేవంత్ రెడ్డి, చంద్రబాబుల డైరెక్షన్‌లో రూపుదిద్దు కున్న తెలంగాణ వ్యతిరేక కుట్రలో భాగమేనని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. గోతి కాడి గుంటనక్క కాంగ్రెస్ జిత్తులమారి రాజకీయం ఇక సాగ దన్నా రు. బీఆర్ఎస్ ఉద్యమశక్తిని చూపెడతామని, పడిపోతున్న తెలంగాణను మళ్లీ నిలబెడతామని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ ఫ్యామిలీ, బీఆర్ఎస్ పార్టీ జోలికొస్తే తెలంగాణ రాష్ట్ర పొలిమేరలు దాటిపోయేలా తరిమికొడతామని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

## పెండెం జగదీశ్వర్ సాహిత్య సేవ చిరస్మరణీయం : గరిపెల్లి అశోక్



**రామగిరి, జూన్ 29 :** బాల సాహితీ రత్న పెండెం జగదీశ్వర్ బాల సాహిత్యానికి చేసిన కృషి చిరస్మరణీయమని ప్రముఖ బాల సాహితీవేత్త గరిపెల్లి అశోక్ అన్నారు. నల్లగొండ ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రంలో డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అధ్యక్షతన జరిగిన పెండెం జగదీశ్వర్ స్మారక ఆరవ జాతీయ పురస్కార ప్రదానోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగి ంచారు. పెండెం జగదీశ్వర్ సాహిత్యాన్ని ప్రతి పాఠశాలకు చేర్చవలసిన బాధ్యత ప్రభుత్వానికి, సమాజానికి ఉందన్నారు. జగదీశ్వర్ స్మారక జాతీయ పురస్కారాన్ని విజయవాడకు చెందిన ప్రముఖ బాల సాహితీవేత్త శ్రీమతి ముంజులూరి కృష్ణకుమారికి అందజేశారు. ఈ పురస్కారం కింద ఐదు వేల రూపాయల నగదు, శాలువా ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు.పురస్కార గ్రహీత ముంజులూరి కృష్ణకుమారి మాట్లాడుతూ.. జగదీశ్వర్ పేరిట వారి స్నేహితులు పురస్కారాన్ని ఏర్పాటు చేసి జాతీయ స్థాయిలో బాల సాహిత్యంలో విశిష్ట కృషి చేసిన రచయితలకు అందజేస్తుండడం అభినందనీయం అన్నారు. అకాడమీ పురస్కారం కంటే ఈ పురస్కారం గొప్పదని ప్రశంసించారు. ప్రముఖ కథా రచయిత మేరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.. జగదీశ్వర్ మరణం బాల సాహిత్యానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్, సృజన సాహితీ అధ్యక్ష కార్యదర్శులు పెరుమాళ్ల ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, రచయితలు పుప్పాల కృష్ణమూర్తి, డాక్టర్ పగడాల నాగేందర్, డాక్టర్ ఉప్పల పద్మ, పెందోట సోము, దాసోజు శ్రీనివాస్, శంకర్, బాసరాజు యాదగిరి, బండారు శంకర్, శ్రవణ్ కుమార్, భీమార్జున్ రెడ్డి, మాదగాని శంకరయ్య, మోత్కూరు శ్రీనివాస్, వడ్డేపల్లి వెంకటేశ్, ముక్కామల జానకిరామ్ పాల్గొన్నారు.

## గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు.. హమాస్ కీలక నేత హతం



**ఇజ్రాయెల్** గాజాపై ఇజ్రాయెల్ చేసిన తాజా వైమానిక దాడుల్లో కీలక నేత హతమయ్యాడు. తాము గాజాపై దాడిచేసి హమాస్ సహ వ్యవస్థాపకుడు, సైనిక విభాగ కీలక నేత అయిన హకామ్ మహమ్మద్ ఇస్సా అల్-ఇస్సా ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది.గాజాలోని సబ్రా ప్రాంతంలో జరిగిన వైమానిక దాడిలో అతడు మరణించినట్లు తెలిపింది. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడికి అతడే ప్రణాళిక రచించి, అమలు చేసినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. టెల్ అవీవ్‌పై హమాస్ చేసిన మరిన్ని దాడుల్లో కూడా ఇస్సా హస్తం ఉన్నట్లు తెలిపింది. దాడుల్లో దెబ్బతిన్న గాజాలోని హమాస్ సంస్థాగత వ్యవస్థలను పునరుద్ధరించడానికి అతడు పని చేస్తున్నట్లు గుర్తించామన్నారు.మహమ్మద్ ఇస్సా గతంలో గాజా స్ట్రిప్‌లో హమాస్ బలగాలను తయారు చేయడం, వారికి శిక్షణ ఇవ్వడంలో కీలకపాత్ర పోషించాడు. అక్టోబర్ 7 దాడి తర్వాత ఇజ్రాయెల్ హమాస్‌లోని అనేక మంది ఉన్నతస్థాయి అధికారులను హతమార్చింది. వీరిలో హమాస్ చీఫ్ యాహ్యా సిన్వర్, ముఖ్య నేత సలేహ్ అరౌరీ, హెజ్బొల్లా నిఘా అధినేత అబ్బాస్ అల్-హసన్ వాహ్బీ, అక్టోబర్ 7 నాటి దాడుల కీలక సూత్రధారి అబ్దల్ హదీ సబా తదితరులు ఉన్నారు.2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై రెబెల్ గ్రూప్ హమాస్ చేసిన దాడిలో 1,200 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మరో 251 మందిని హమాస్ బంధించి గాజాకి తీసుకెళ్లింది. మధ్యలో తాత్కాలికంగా జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం వేళ కొందరు బందీలు విడుదలవగా ఇంకా 97 మంది హమాస్ చెరలో ఉన్నారు. వారిలో ఇప్పుడు 51 మంది మాత్రమే సజీవంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ మీడియా చెబుతోంది.ఇక హమాస్ దాడికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటివరకు 45,541 మంది ప్రాణాలు కోల్పోయారని, మరో 1,08,338 మంది గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## విజిలెన్స్ చర్యను నిలదీసిన ఎమ్మెల్యేపై ఐదేళ్ల సస్పెన్షన్ వేటు




**అమృత్‌సర్:** మాజీ ఐపీఎస్ అధికారి, అమృత్‌సర్ నార్త్ ఎమ్మెల్యే కున్వర్ విజయ్ ప్రతాప్ సింగ్‌పై ఆప్ ఆద్మీ పార్టీ కీలక క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. పార్టీ నుంచి ఐదేళ్ల పాటు సస్పెండ్ చేసింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారనే కారణంగా పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది.విజిలెన్స్ చర్యలను ప్రశ్నించినందుకేఅకాలీదళ్ సీనియర్ నేత బిక్రమ్ మజిథియాపై విజిలెన్స్ కేసు వ్యవహారంలో ఆప్ ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై విజయ్ ప్రతాప్ బహిరంగ విమర్శలు చేసిన క్రమంలో ఆయనపై పార్టీ సస్పెన్షన్ వేటు వేసింది. దాడుల సమయంలో మజిథియా భార్య విజిలెన్స్ టీమ్‌తో గొడవ పడుతున్న వీడియోను సోషల్ మీడియాలో విజయ్ ప్రతాప్ పోస్ట్ చేశారు. విజిలెన్స్ ఆపరేషన్ తీరుపై విమర్శలు గుప్పించారు. 'మజిథియా జైలులో ఉన్నారు. ఆయనపై ఎలాంటి ఇన్వెస్టిగేషన్ చేపట్టలేదు. ఆయనను ప్రశ్నించడం కూడా జరగలేదు. ఆయన బెయిల్ పొందేందుకు అనుమతించాలి' అని అన్నారు. మజిథియా నివాసంపై తెల్లవారుజామున దాడులు జరగడాన్ని కూడా ఆయన ప్రశ్నించారు. రాజకీయ వేత్త అయినా, నటుడయినా, డబ్బున్న వాడు, పేదవాడు, మిత్రుడు, శత్రువు ఇలా ఎవరైనా కావచ్చు... ప్రతి కుటుంబానికి ఒక గౌరవం అంటూ ఉంటుంది. ఉదయమే ఇంటిలోకి చొరబడం తప్పు, అనైతికం..అని ఆయన తన ట్వీట్‌లో ఖండించారు.కాగా, ఆప్ మాత్రం ఈ చర్యను సమర్థించింది. మాదక ద్రవ్యాలకు సంబంధించిన విషయంలో మజిథియా నివాసంపై తెల్లవారుజామున దాడులు జరగడాన్ని కూడా ఆయన ప్రశ్నించారు. రాజకీయ కఠిన చర్యలకు పార్టీ కట్టుబడి ఉందని, ఇది సైద్ధాంతికమైన కట్టుబాటు అని తెలిపింది. ఈ పోరాటానికి పార్టీలో ఎవరూ ఆటంకాలు కలిగించేందుకు వీల్లేదని తెలిపారు.మరోవైపు, ఎవరు ఆయన బెయిల్ పొందేందుకు అనుమతించాలి' అని అన్నారు. అధికారంలోకి వచ్చినా రాజకీయ కారణాలతో పోలీసులను, విజిలెన్స్ శాఖలను దుర్వినియోగం చేస్తున్నారని విజయ్ ప్రతాప్ ఆరోపించారు. సొంత ప్రయోజనాలకే ఆయా విభాగాలను వాడుకుంటున్నారనేది నిజమని, ఇందువల్ల ఎవరూ ప్రయోజనం పొందలేరని వ్యాఖ్యానించారు. దీంతో ఆయనపై ఆప్ చర్యలకు దిగింది. తద్వారా పార్టీలో అసమ్మతిని ప్రోత్సహించేది లేదని, ముఖ్యంగా పంజాబ్‌లో డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అంశ చాలా కీలకమని, పార్టీ విధానమే శిరోధార్యమని సంకేతాలు పంపింది.

## ఏం ఉద్ధరించారని ఇందిరమ్మ పేరు




**హైదరాబాద్** : వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ నగరానికి చదువుకోడానికి, ఉద్యోగం కోసం, కూలీ పనులు చేసుకోడానికి వచ్చిన వారందరికి రూ.5కే భోజనం పెట్టేందుకు కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన అన్నపూర్ణ క్యాంటీన్లు నేడు ఎంతో మంది ఆకలి తీర్చాయి. అలాంటిది ఏం ఉద్ధరించడానికి అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చి ఇందిరమ్మ పేరు పెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎంతో మంది పేదల ఆకలి తీర్చిన అన్నపూర్ణ క్యాంటీన్లకు ఇందిరమ్మ క్యాంటీన్లుగా పేరు మార్చడంపై గ్రేటర్‌లోని బీఆర్ఎస్ కార్పొరేటర్లంతా ఒక్కసారిగా భగ్గుమన్నారు. అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చొద్దంటూ జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. కార్పొరేటర్లు నిర్వహించిన ధర్నాకు సంఘీభావం తెలిపేందుకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని, ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. 'మనం తినే భోజనాన్ని, రైతు పండించే ధాన్యాన్ని అన్నపూర్ణతో కీర్తిస్తుంటారు.పేద ప్రజలకు తిండి పెట్టేందుకు కేసీఆర్ అన్నపూర్ణ క్యాంటీన్లను నెలకొల్పారు. గ్రేటర్‌వ్యాప్తంగా 150 క్యాంటీన్లను పెట్టి పేదవాడి కడుపు నింపారు. ఎంతో మంది పేదలకు రూ.5లకే కడుపు నింపారు. అలాంటి అన్నపూర్ణ క్యాంటీన్ పేరును తీసేసి ఇందిరమ్మ పేరు పెట్టేందుకు కాంగ్రెస్ సర్కారు నిర్ణయం తీసుకోవడం సిగ్గుచేటు. కేసీఆర్ హయాంలో 150 క్యాంటీన్లను ఏర్పాటు చేస్తే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులు ఒక్క క్యాంటీన్ కూడా అదనంగా పెంచకుండా, 20కి పైగా క్యాంటీన్లు మూసేసింది. వాటిని తెరిపించకుండా పేర్లు మార్చే పనిపెట్టుకున్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కనీసం ఆ ఆహారం నాణ్యత పరిశీలించకుండా, మరిన్ని కొత్తవి నెలకొల్పేందుకు ఎలాంటి ప్రయత్నం చేయడం లేదు.ఒకవేళ పేరు మార్చే ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలి. 150 కార్పొరేటర్లలతో పాటు, ఎక్స్ అఫిషియో సభ్యుల అభిప్రాయాలు తీసుకోవాలి. కానీ అవేవీ చేయకుండానే సొంత నిర్ణయాలు తీసుకోవడం దేనికి సంకేతం. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన పథకాలు ఏమైనా ఉంటే వాటికి ఆ పేరు పెట్టుకోండి. అంతేతప్ప ఎన్నోరోజులుగా పేదప్రజలకు పరిచయమైన పేరును మార్చితే ఊరుకోం. కావాలంటే మీ ఆరు గ్యారెంటీలకు ఆ పేర్లు పెట్టుకోండి. ప్రజలకు ఉపయోగపడే పథకాలకు పేర్లు మార్చకుండా అమలు చేయండి.గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తే ఆ పేరు మార్చకుండా దాన్ని అమలు చేసిన ఘనత కేసీఆర్‌ది. వీలైతే ప్రస్తుతమున్న క్యాంటీన్లకు తోడు మారో 500 క్యాంటీన్లు ఏర్పాటు చేయండి. అమ్మవారి పేరైన అన్నపూర్ణ పేరును తీసేసి మీ పార్టీ నాయకుల పేర్లు పెట్టుకోవడం సిగ్గుచేటు. వెంటనే ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోకపోతే జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ప్రతి క్యాంటీన్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తారు' అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసనలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.అమ్మపేరు తీసేస్తారా..అమ్మవారైన అన్నపూర్ణ పేరు తీసేసి ఇందిరమ్మ పేరు పెట్టడం దేనికి సంకేతమని బీఆర్ఎస్ కార్పొరేటర్లు మండిపడ్డారు. జీహెచ్ఎంసీ కార్యాలయ ప్రాంగణంలో ప్లకార్డులతో ధర్నా నిర్వహించారు. ధర్నా ఉందని తెలుసుకున్న పోలీసు యంత్రాంగం అప్పటికే అప్రమత్తమై జీహెచ్ఎంసీ చుట్టూ భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది. కార్యాలయం లోపలికి వెళ్లాలంటే కూడా అనుమతి తీసుకొని వెళ్లాలంటూ హుకూం జారీ చేయడంతో కార్పొరేటర్లు పోలీసులను అడిగి లోపలికి వెళ్లారు.అప్పటికే భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు గేట్ బయటే నినాదాలు చేస్తూ బైఠాయించారు. కేసీఆర్ గెలిపించిన మేయర్ ఇప్పుడు ఇందిరమ్మ నామస్మరణ చేయడం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్ కూడా తన ఇంటిపేరు ఎనుములకు బదులు ఇందిరమ్మగా పెట్టుకోవాలంటూ ఎద్దేవా చేశారు. ఈ నిరసనలో కార్పొరేటర్లు సునీత, కవిత, భారతి, సామల హేమ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్ తయారైంది మీ పార్టీ ఆఫీసులో

### నారామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ధ్వజం



**కోల్ సిటీ , జూన్ 29:** 'ఒక ఇల్లు కూల్చడం ఎంతో తేలిక కానీ అదే ఇల్లు కట్టుకోవాలంటే సామాన్యుడు ఎంత కష్టపడుతాడో కాంగ్రెస్ పార్టీ వారికి తెలియక.. పద్ధతి, ప్రణాళిక లేక.. మాస్టర్ ప్లాన్ తయారీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చాలా కష్ట పడ్డట్లు ఉన్నారని, ఒక దగ్గర కూర్చొని తమకు అనుకూలంగా తయారు చేసుకుని కార్పొరేషన్ అధికారులకు అప్పగించి పంపిస్తున్నారని' రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ధ్వజమెత్తారు.తానొకటి అడిగితే వారొక సమాధానం చెప్పి ఇంకెంత కాలం తప్పించుకుంటారని ప్రశ్నించారు. రామగుండం నగర పాలక సంస్థ 48వ డివిజన్ పరిధి అడ్డగుంటపల్లిలో టౌన్ ప్లానింగ్ అధికారులు రోడ్ల వెడల్పు పేరుతో కూల్చివేసిన గృహాల బాధితులను ఆదివారం ఆయన కలిసి పరామర్శించారు. కార్పొరేషన్ అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డారు.అభివృద్ధికి తాము, తమ పార్టీ వ్యతిరేకం కాదనీ, అది అందరి సమక్షంలో, ఆమోదంతో జరిగితేనే బాగుంటుందనీ, కానీ కాంగ్రెస్ పార్టీ నాయకుల నియంత పోకడలను ఎవరూ కూడా స్వాగతించరన్నారు. నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు కాంగ్రెస్ నాయకుల దూతలుగా పని చేయడం అత్యంత బాధాకరమన్నారు. ఇండ్లు కోల్పోయిన వారికి మరో దగ్గర పునరావసం గానీ, ఇందిరమ్మ ఇళ్లలో గానీ అవకాశం కల్పిస్తే అందరు సహకరిస్తారని సూచించారు. గోదావరిఖని పుట్టినప్పటి నుంచి ఉన్న అడ్డగుంటపల్లిలో నిరుపేద దళితుల ఇళ్లను కూల్చి వారిని రోడ్డున పడేయడమే అభివృద్ధా అని ప్రశ్నించారు. కూల్చివేతలలో కూడా ఎక్కడ పారదర్శకత లేదన్నారు. బాధితుల ప్రతీ కన్నీటి బొట్టుకు కారణమైన వారికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.ఎన్నో ఆశలు, కలలతో నిర్మించుకున్న భవంతులు, ఇండ్లను వారి కళ్లెదుటే కూల్చుతున్నప్పుడు బాధితులు పడే బాధలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. సామాన్యుడి ఇల్లు కూల్చితే రేపటి నుంచి ఎక్కడ ఉంటాడని తలుచుకుంటేనే దుఃఖం వస్తుందన్నారు. తానొకటి ప్రశ్నిస్తే వాళ్లు తెలివిగా మరో విధంగా సమాధానం ఇచ్చి దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఆస్తి నష్టం కలిగిన బాధితులకు ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం కల్పించాలనీ, అది ఆయన బాధ్యత కూడా అని అన్నారు. నమ్మి ఓట్లు వేసిన ప్రజలను ముప్పు తిప్పలు పెట్టడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరుగుతుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల వరకే వీరి ఆటలు సాగుతాయనీ, తర్వాత ప్రజల వంతు మొదలవుతుందని జోస్యం చెప్పారు. మాస్టర్ ప్లాన్ పేరుతో ఇంత విధ్వంసం మంచిది కాదన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మారుతి, నీరటి శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్ ఉన్నారు. అలాగే సీపీఐ నాయకులు కందుకూరి రాజారత్నం, శనిగరపు చంద్రశేఖర్, బీఎస్పీ నాయకులు రవికుమార్ తదితరులు కూడా సందర్శించి బాధితులను పరామర్శించారు.

# పాకిస్థాన్ సైన్యానివి తప్పుడు ఆరోపణలు..

# తీవ్రంగా ఖండించిన భారత్

**పాకిస్థాన్** లో శనివారం జరిగిన ఆత్మాహుతి దాడి వెనుక భారత్ హస్తం ఉందని పాక్ సైన్యం చేసిన ఆరోపణలను భారత విదేశాంగ శాఖ కొట్టిపారేసింది. ఆ దాడితో తమకు సంబంధం లేదని స్పష్టం చేసింది. దాడి వెనుక తమ హస్తం ఉందంటూ పాకిస్థాన్ సైన్యం చేస్తున్నవి పూర్తిగా తప్పుడు ఆరోపణలని పేర్కొంది. భారత విదేశాంగ శాఖ ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది.పాక్‌లోని ఖైబర్ పక్తుంఖ్వా ప్రావిన్స్‌లో శనివారం ఈ ఆత్మాహుతి దాడి జరిగిందని, ఈ దాడి నేపథ్యంలో భారత్‌పై నిందలు వేస్తూ పాకిస్థాన్ సైన్యం చేసిన అధికారిక ప్రకటన తమ దృష్టికి వచ్చిందని విదేశాంగ శాఖ తన ప్రకటనలో పేర్కొంది. పాక్ సైన్యం ప్రకటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టంచేసింది.కాగా పేలుడు పదార్థాలున్న వాహనంతో ఓ ఉగ్రవాది ఆర్మీ కాన్వాయ్‌పైకి దూసుకెళ్లాడు. దాంతో వాహనంలో భారీపేలుడు సంభవించింది. ఈ పేలుడులో 13 మంది పాక్ సైనికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పౌరులు, ప్రభుత్వాధికారులు కలిపి మరో 24 మందికి తీవ్రగాయాలయ్యాయి. ఇదిలావుంటే.. పాకిస్థాన్‌లోని తాలిబన్ హఫీజ్ గుల్ బహదూర్ గ్రూపునకు చెందిన ఉసూద్-అల్-హర్బ్ ఈ పేలుడుకు బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించింది.



## ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు.. చార్‌ధామ్ యాత్ర 24గంటలు నిలిపివేత.

**ఉత్తరాఖండ్** లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో చార్‌ధామ్ యాత్రను 24గంటలు నిలిపివేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. గత కొద్దిరోజులుగా ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. ఉత్తరకాశీలో వర్షం బీభత్సం సృష్టించింది. కుండపోత వర్షానికి అనేక చోట్ల రహదారులు దెబ్బతిన్నాయి. డెహ్రాడూన్ వాతావరణ కేంద్రం జారీ చేసిన భారీ వర్ష హెచ్చరికల నేపథ్యంలో గర్వాల్ కమిషనర్ సూచనల మేరకు చార్‌ధామ్ యాత్రను రాబోయే 24 గంటలు నిలిపివేసినట్లు జిల్లా మేజిస్ట్రేట్ ప్రశాంత్ కుమార్ ఆర్య తెలిపారు. జిల్లాలోని యాత్రికులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని పోలీసులకు, ఎస్‌డీఎంకు సూచించారు.డెహ్రాడూన్ వాతావరణ శాఖ జారీ చేసిన బులెటిన్ ప్రకారం.. డెహ్రాడూన్, తెహ్రీ, పౌరి, హరిద్వార్, చంపావత్, నైనిటాల్, ఉధమ్ సింగ్ నగర్‌లోని కొన్ని ప్రదేశాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని అంచనా వేసింది. హిమాలయ రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో చాలా చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం



ఉన్నది. డెహ్రాడూన్, తెహ్రీ, పౌరి, హరిద్వార్, నైనిటాల్, చంపావత్, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా. ఈ క్రమంలో చాలా ప్రాంతాలకు వాతావరణశాఖ రెడ్ అలెర్ట్‌ని జారీ చేసింది. రాష్ట్రంలోని బాగేశ్వర్ జిల్లాలో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయగా.. ఆరెంజ్ అలర్ట్ జారీ అయ్యింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో భారీ వర్షం మరియు మెరుపులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉత్తరకాశి జిల్లాలోని బార్కోట్-యమునోత్రి రహదారిపై సిలాయ్ బాండ్ క్లౌడ్ బరస్ట్ కారణంగా కుంభవృష్టి కురిసింది.ఇప్పటి వరకు తొమ్మిది రోడ్డు నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. వరద నేపథ్యంలు యమునోత్రి జాతీయ రహదారిని దిగ్బంధించారు. ఎన్‌హెచ్ బార్కోట్ వద్ద అధికారులను అప్రమత్తం చేశారు. అయితే, కేదార్‌నాథ్ యాత్రలో కీలకమైన మార్గమైన రుద్రప్రయాగ్‌లోని సోన్‌ప్రయాగ్-ముంకటియా రహదారి కొండచరియలు విరిగిపడడం కారణంగా మూసివేశారు. భద్రత దృష్ట్యా సోన్‌ప్రయాగ్, గౌరికుండ్ వద్ద యాత్రికుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. చమోలి, పౌరి, డెహ్రాడూన్, రుద్రప్రయాగ్, ఇతర జిల్లాలతో సహా అనేక జిల్లాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. నదులు ప్రమాదకరంగా ఒడ్డున ఉప్పొంగుతుండగా.. నది ఒడ్డున నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పరిపాలన తాజా హెచ్చరిక జారీ చేసింది.

# కుక్క రక్తంతో యువతి క్షుద్రపూజలు


**బెంగళూరు:** మతిస్థిమితం లేకో.. లేదా మరేదైనా పేరాశో కాని బెంగళూరులో ఒక యువతి చేయకూడని పని చేసింది. తన పెంపుడు కుక్కలలో ఒక కుక్క గొంతుకోసి దాని రక్తంతో క్షుద్ర పూజలు చేసినట్టు అనుమానిస్తున్నారు. ఆ యువతి నివసిస్తున్న అపార్ట్‌మెంట్ నుంచి దుర్వాసన వస్తుండటంతో పక్కన ఉన్న నివాసితులు సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.ఈ వారం ఆరంభంలో సదరు యువతి ఈ దారుణానికి పాల్పడినట్టు అనుమానిస్తున్నారు. చంపిన కుక్క రక్తంతో సదరు యువతి 'తాంత్రిక' పూజలు నిర్వహించినట్టు ఇంటిలోని పరిస్థితుల్ని చూస్తే అర్థమవుతుందని పోలీసులు అంటున్నారు. ఆ మహిళకు మూడు పెంపుడు కుక్కలు ఉన్నాయి. వాటిలో ఒక దాన్ని చంపి క్షుద్ర పూజలు జరిపినట్టు మున్సిపల్, పోలీస్ అధికారులు భావిస్తున్నారు. మిగతా రెండు కుక్కలు ఇంటిలోని గోడకి కట్టి ఉన్నాయి.నిందితురాలని త్రిపర్ణ పాయక్‌గా గుర్తించారు. ఆ మహిళ



తన పెంపుడు లాబ్రడార్ కుక్కను గొంతు కోసి చంపి, ఆ తర్వాత కుక్క శరీరాన్ని ఒక గుడ్డలో చుట్టి ఉంచి, ఫ్లాట్ అన్ని కిటికీలు, తలుపులను మూసివేసి, అపార్ట్‌మెంట్‌కు తాళం వేసి పారిపోయింది. దీంతో అపార్ట్‌మెంట్ దగ్గర నుండి కుళ్ళిన వాసన లికి వెళ్లినప్పుడు కుళ్ళిన కుక్క మృతదేహాన్ని చూశారు. సదరు ఫ్లాట్లో కొన్ని అనుమానాస్పద వస్తువులు కూడా కనిపించాయి. ఇంట్లో అనేక మతపరమైన చిత్రాలు చెల్లాచెదురుగా పడి ఉన్నా యి. దీంతో ఇదేదో ఒక 'తాంత్రిక' పూజ నిర్వహించి ఉంటారని అధికారులు నిర్ధారణకు వచ్చారు.గోడకి కట్టివేసిన మరో రెండు కుక్కలనిఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మహదేవ్ పుర పోలీస్ స్టేషన్‌లో జంతు హింస, సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు మహిళపై కేసు నమోదు చేశారు. ఈ భయంకరమైన పనికి క్షుద్రపూజ నేపథ్యమా లేక నిందితురాలి మానసిక స్థితా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. కాగా, నిందితురాలు పశ్చిమ బెంగాల్‌కు చెందినామె అని, బెంగళూరులో నివసిస్తుందని చెబుతున్నారు.ఈ ఘటన నగరంలో సంచలనంగా మారింది. ఈ వ్యవహారం జంతువుల హక్కులు, పెంపుడు జంతువుల భద్రత గురించి అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. అనేకమంది జంతు ప్రేమికులు, సంస్థలు సోషల్ మీడియాలో తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలనిచేస్తున్నారు.

## రెండో పెళ్లి చేసుకున్న బీజేపీ మాజీ ఎమ్మెల్యే.. పార్టీ నుంచి బహిష్కరణ


**డెహ్రాడూన్:** బీజేపీ మాజీ ఎమ్మెల్యే రెండో వివాహం చేసుకున్నారు. మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండానే మరో మహిళను పెళ్లాడారు. (%దీభీ జుఇజువశ్రీం జుఇ-మీూా రాజవతీ రావశీఅఐ మీుతీతీఖుఖ్రవ%) దీంతో బహుభార్యత్వానికి వ్యతిరేకంగా అమలు చేసిన యూనిఫాం సివిల్ కోడ్‌ను ఆయన ఉల్లంఘించడంపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ నుంచి ఆయనను బహిష్కరించింది. బీజేపీ పాలిత ఉత్తరాఖండ్‌లో ఈ సంఘటన జరిగింది. హరిద్వార్‌లోని జ్వాలాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సురేష్ రాథోడ్ రెండో పెళ్లి చేసుకున్నారు. సహరాన్‌పూర్‌కు చెందిన నటి ఊర్మిళా సనావర్‌ను తన రెండవ భార్యగా ఆయన పరిచయం చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.కాగా, ఈ ఏడాది జనవరిలో బహుభార్యత్వానికి వ్యతిరేకంగా యూనిఫాం సివిల్ కోడ్‌ను ఉత్తరాఖండ్‌లోని బీజేపీ ప్రభుత్వం అమలు చేసింది. అయితే మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండానే బీజేపీ నేత సురేష్ రాథోడ్ రెండో పెళ్లి



చేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. 'బీజేపీ తన సొంత నాయకులపై చట్టాన్ని అమలు చేయడం లేదు. ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా యూసీసీని ఒక ఆయుధంగా మాత్రమే ఉపయోగిస్తోంది' అని కాంగ్రెస్ ఆరోపించింది.మరోవైపు ఈ విమర్శలపై బీజేపీ స్పందించింది. రెండో పెళ్లి చేసుకున్న సురేష్ రాథోడ్‌కు నోటీస్ జారీ చేసింది. ఆయన వివరణతో బీజేపీ నాయకత్వం సంతృప్తి చెందలేదని తెలిపింది. 'మీరు పార్టీ క్రమశిక్షణ, సామాజిక ప్రవర్తన నిబంధనలను నిరంతరం ఉల్లంఘించారు. ఉత్తరాఖండ్ బీజేపీ అధ్యక్షుడి ఆదేశాల మేరకు మిమ్మల్ని ఆరు సంవత్సరాల పాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరిస్తున్నాం' అని ఆ రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి రాజేంద్ర బిష్ట్ ఒక లేఖలో పేర్కొన్నారు.

## ఎయిరిండియా విమాన ప్రమాదంలో కుట్ర కోణంపై దర్యాప్తు : కేంద్రం

**గుజరాత్** : ఎయిరిండియావిమాన ప్రమాదం లో కుట్రకోణంపై కూడా దర్యాప్తు చేయిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వంతెలిపింది. ఇటీవల గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో 171 విమానం కూలిపోయి 279 మంది మరణించిన ఘటనలో కుట్ర కోణంపై కూడా తాము దృష్టి సారించామని పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ చెప్పారు.ఈ విమాన ప్రమాదం కేసును ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ఈ కేసు దర్యాప్తు చేస్తోందని మంత్రి తెలిపారు. పుణేలో జరుగుతున్న ఓ కాన్‌క్లేవ్‌లో మంత్రి మురళీధర్ మోహోల్ మాట్లాడారు. ప్రమాదం స్థలం నుంచి రికవరీ చేసిన బ్లాక్‌బాక్స్ ఆదీనంలో ఉందని, విశ్లేషణ కోసం దానిని విదేశాలకు పంపబోమని స్పష్టంచేశారు.మంత్రి మాట్లాడుతూ.. 'విమాన ప్రమాదంపై పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభించింది. అన్ని కోణాలను పరిశీలిస్తున్నారు. కుట్ర ఏదైనా ఉందా..? అనే అంశంపై కూడా దృష్టిపెట్టారు. సీసీటీవీ దృశ్యాలను



విశ్లేషిస్తున్నారు. రెండు ఇంజిన్లు ఒకేసారి విఫలం కావడం అనేది గతంలో ఎన్నడూ జరగలేదు. ఇది అరుదైన కేసు. దర్యాప్తు నివేదిక వస్తే గానీ రెండు ఇంజిన్లు విఫలం అయ్యాయా..? లేక ఇంధన సరఫరాలో సమస్య తలెత్తిందా అనేది తేలుతుంది. బ్లాక్ బాక్స్‌లోని కాక్‌పీట్ వాయిస్ రికార్డర్‌లో పైలట్ల సంభాషణ నిక్షిప్తమై ఉంది. నివేదిక మూడు నెలల్లో వస్తుంది. ఇప్పుడే దానిపై మాట్లాడటం తొందరపాటు అవుతుంది' అని మురళీధర్ చెప్పారు.విశ్లేషణ కోసం బ్లాక్‌బాక్స్‌ను విదేశాలకు పంపనున్నారనే ప్రచారాన్ని మంత్రి మురళీధర్ కొట్టిపారేశారు. అది ఎక్కడికీ పోదని, దర్యాప్తు సంస్థల కస్టడీలోనే ఉందని చెప్పారు. దేశంలో వినియోగిస్తున్న 33 డ్రీమ్‌లైనర్ విమానాలను డీజీసీఏ ఆదేశాల మేరకు క్షుణ్ణంగా తనిఖీలు చేశారని తెలిపారు. ప్రజలు ఇప్పుడు భయపడటం లేదని, వారు సౌకర్యవంతంగా ప్రయాణిస్తున్నారని అన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు

### భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్



**రాజేంద్రనగర్, జూన్ 29:** నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాలు జరుగుతున్నాయని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ అన్నా రు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియో జకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో బుక్క వేణుగోపాల్ మాట్లాడుతూ దేశంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొన సాగుతున్నాయని, నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రపంచంలోనే భారతదేశాన్ని ఒక అద్భుతమైన దేశంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాల్లో ప్రగతి పథంలో ముందుండే విధంగా దేశం కోసం నిరంతరం కృషి చేస్తున్నటువంటి వ్యక్తి నరేంద్ర మోడీ అన్నారు.

## అప్పుల బాధ తీర్చలేక వ్యక్తి ఆత్మహత్య

■ శంషాబాద్ లో ఘటన కేసు నమోదు చేసిన



**రాజేంద్రనగర్, జూన్ 29:** అప్పుల బాధ తీర్చలేక ఓ వ్యక్తి ఉరివేసుకున్న సంఘటన శంషాబాద్ పురపాలక పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని ఊటుపల్లి కి చెందిన మహమ్మద్ పరాజ్ ఖాన్ తండ్రి మహమ్మద్ మక్సుద్ ఖాన్, వయస్సు23, వృత్తి ఊబర్ డ్రైవర్, ఇతను ఇతరుల నుండి ఆర్థిక కార్యల యాలనుండి రుణాలు తీసుకొని తిరిగి చెల్లించ కపోవడం 28వ తారీకు యధావిధిగా డ్యూటీ ముగించుకొని ఇంటికి చేరుకోవడం జరిగిందని ఫ్రెష్ అయి తన గదికి వెళ్లి తలుపు వేసుకు న్నాడని ఎంతసేపైనా బయటికి రాకపోవడంతో తండ్రికి అనుమానం వచ్చి రాత్రి 10 గంటల తర్వాత గది తలుపు తట్టడం ఎలాంటి స్పందన లేకపోవడంతో తలుపు తెరిచి గదిలోకి చూడగా మహ్మద్ పరాజ్ ఖాన్ సీలింగ్ ఫ్యాన్ కు ఉరివే సుకొని ఆత్మహత్య చేసుకున్నాడని గమనించి వెంటనే ఫరాజ్ ఖాన్ కిందికి దించి సోదరుడు మహమ్మద్ ఫరాజ్ కన్ అప్పు తీర్చలేక సీలింగ్ ఫ్యాన్ కురివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదులో తెలిపారు. మహమ్మద్ ఫరాజ్ ఖాన్ మరణం వెనుక ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని తెలుపుతూ పోలీస్ స్టేషన్కు వచ్చి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించడంతో ఇట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ప్రముఖ పాత్రికేయురాలు స్వేచ్ఛ అకాల మరణం పట్ల ఐ ఎఫ్ టి యు తీవ్ర దిగ్భ్రాంతి

■ మణుగూరు ఏరియా బ్రాంచ్ కమిటీ



**మణుగూరు :** ప్రముఖ పాత్రికేయు రాలు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్, ప్రముఖ యాంకర్, తెలంగాణ ఉద్యమ నాయ కురాలు కామ్రేడ్ స్వేచ్ఛ మృతి పట్ల ఐ ఎఫ్ టి యు మణుగూరు బ్రాంచ్ కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని ప్రకటి ంచింది ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ పి డి ఎస్ యు రాష్ట్ర పూర్వ అధ్యక్షులు కామ్రేడ్ శంకరన్న కుమార్తె స్వేచ్ఛ అకాల మరణం పట్ల ఆయన విచారణ వ్యక్తం చేశారు. స్వేచ్ఛ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించడంతోపాటు వారి కుటు ంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్య్ర కమంలో నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, అం గోత్ మంగీలాల్,నల్ల రమేష్, సాధన పల్లి రవి, నాగార్జున, భద్రం, నరసింహారావు, సంజీవ్, వెంకటేశ్వర్లు,రాపర్తి లక్ష్మి, కోడెం రాధా, కృపారాణి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పై వ్యక్తిగత హననం చేస్తే ఉరికించి కొడుతాం

■ వాంకుడోత్ అశోక్ భారత రాష్ట్ర సమితి పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి



**మరిపెడ :** తెలంగాణను ఏర్పాటుచేసిన ఉద్యమ కుటుంబంపై కుట్రలు పన్ని, రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ వ్యతిరేక శక్తులు అంతా కలిసి దాడికి దిగుతు న్నాయి. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధి ప్రతీకగా మారిన కేటీఆర్ పై పచ్చ మీడియా పద్ధతిలేని ఆరోపణలతో వ్యక్తిగత హననం చేస్తున్న తీరు బాధాకరం.సామాజిక సేవా సంస్థల నుంచి, అంతర్జాతీయ వేదికల వరకు తెలంగాణ ప్రతిష్ట ను పెంచిన నాయకుడిపై విమర్శల పేరిట వ్యక్తిగత దాడులు చేయడం ఎవరి అజెండాలో భాగమో ప్రజలకు అర్థమవుతోంది. ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న నాయకుడిపై అసత్య ప్రచారాలు చేసే ప్రతి ఒక్కరికి గట్టి బుద్ధి చెప్పే సమయం వచ్చేసింది. కేటీఆర్ పై వ్యక్తిగతంగా దాడి చేసిన ప్రతి ఒక్కరిని ఉరికించడమే సమాధానం. మేం ప్రశాంతంగా ఉన్నామంటే దానర్థం భయపడ్డామని కాదు. గౌరవం ఇచ్చేవారికి గౌరవం, హద్దులు దాటి వచ్చినవారిని ఊహించలేని తీరులో ఎదుర్కొంటాం. అని గట్టి హెచ్చరిక జారీ చేస్తున్నా. తెలంగాణను దెబ్బతీసే దుష్టశక్తుల కుట్రలను ప్రజలు తేలిగ్గా అర్థం చేసుకుం టున్నారు. బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అనేది నాయకుడి పరిరక్షణ కోసం పోరాడే శంఖం. మేం వెనక తగ్గేది లేదు.

## ఒంటరితనం కోరుకుంటున్న మహిళలు



గతంలో వివాహం, కుటుంబం లేకుండా జీవితాన్ని ఊహించుకోవడం కూడా కష్టం. కానీ ఆధునిక సమాజంలో, ముఖ్యంగా మహిళల్లో, ఈ ఆలోచనలో గణనీయమైన మార్పు వస్తోంది. ప్రస్తుత కాలంలో చాలా మంది మహిళలు వైవాహిక బంధం కంటే ఒంటరి జీవితమే మేలు అని భావిస్తున్నారు. ఈ ట్రెండ్ రోజురోజుకు పెరుగుతోంది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా, నేటి మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఉంటున్నారు. వారి కెరీర్‌కు ప్రాధాన్యత ఇస్తూ, తమ కలలను సాకారం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. వివాహం అనేది తమ స్వేచ్ఛకు, వ్యక్తిగత ఎదుగుదలకు అడ్డుగా మారవచ్చని వారు భావిస్తున్నారు.అంతేకాకుండా, వివాహ సంబంధాలలో ఎదురయ్యే ఒత్తిళ్లు, సర్దుబాట్లు, గొడవలు చాలా మందికి అలసటను కలిగిస్తున్నాయి.

# గిరిజన నిరుద్యోగులైన ప్రతి యువకులు వ్యాపారంలో నష్టపోకుండా జీవనోపాధి పెంపొందించుకోవాలి

■ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాచలం:** నిరుద్యోగులైన గిరిజన యువతులు ప్రపంచంలో పోటీపడి డిమాండ్ ను బట్టి వ్యాపారం చేసి నష్టపో కుండా అధిక లాభాలు పొంది జీవనోపాధి పెంపొం దించుకో వాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆదివారం నాడు భద్రాచలంలోని ఐటిడిఏ ప్రాంగ ణంలోని వై టి సి లో గిరిజన యువతులు కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మతో కలిసి యువతులకు వ్యాపారం లోని మెలకువలు సలహాలు సూచనలు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మీ గ్రామాలలోని మహిళల డిమాండ్ ను బట్టి బట్టలు డిజైనింగ్ చేయాలని, మహిళలందరూ ఐకమత్యంగా ఉండి ముక్కోటి శ్రీరామనవమి పండుగల సమయంలో మీరు తయారు చేసిన డిజైన్లను అమ్ముకునే విధంగా వెసులుబాటు కల్పిస్తానని,కుట్టు శిక్షణ నేర్చుకున్న యువతులకు హైదరాబాద్ పంపించి బొంబాయి మరియు పూణే రాష్ట్రాల నుండి వచ్చిన ఫ్యాషన్ డిజైనర్ తో మమేకం చేసి కొత్త కొత్త డిజైన్లు తయారు చేసే విధంగా శిక్షణలు ఇప్పించి హైదరాబాదులోని శిల్పారామంలో ప్రత్యేకంగా మీరు తయారు చేసిన బట్టల డిజైన్లను అమ్ముకునే విధంగా అవకాశం కల్పిస్తానని అన్నారు. ఉత్సాహవంతులైన మహిళలకు మీ గ్రామంలోని అంగన్వాడి సెంటర్, ప్రభుత్వ పాఠశాలల పక్కన కుట్టుమిషన్లకు సంబంధించిన వర్క్ షెడ్డు ఈజీఎస్ ద్వారా కట్టించుకొని ఇటు పిల్లల ఆలనా పాలన మరియు మీ యొక్క బట్టలు కుట్టుకునే వ్యాపారం చేసుకోవచ్చని అన్నారు. కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలకు క్లస్టర్ వారిగా గ్రూప్స్ తయారు చేయించి మూడు క్లస్టర్లకు కలిపి ఎంబ్రాయిడరీ కి సంబంధించిన పెద్ద మిషన్ ఇప్పించడానికి కృషి చేస్తానని మహిళలందరూ ఎంబ్రాయిడరింగ్ శిక్షణ తీసుకొని నిష్ణాతులు కావాలని అన్నారు.

అనంతరం పిఎంఆర్సి కార్యాలయం సందర్శించి కార్యాలయంలో గిరిజనులకు సంబంధించిన అన్ని రకాల సంక్షేమ పథకాల పెయింటింగ్ డిజైనింగ్ వేయించాలని, ముఖ్యంగా గిరిజనులకు పంపిణీ చేసే సంక్షేమ పథకాలు పోడు భూములకు సంబంధించిన జాబితా, నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణలు ఇప్పించే జాబితా మరియు గిరిజనులకు అన్ని విధాల ఉపయోగపడే అన్ని జాబితాలు రూపొందించి ప్రదర్శించాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడానికి ముఖ్యంగా విద్యుత్ సౌకర్యం, శానిటేషన్ పనులు, టాయిలెట్స్ బాత్రూమ్స్, డ్రైనేజీ సమస్యలు లేకుండా పనులు చేయించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. శ్రీరామ జాయింట్ లియాబిలిటీ మిల్లెట్ బిస్కెట్ యూనిట్ ని సంప్రదించి ఇక్కడ తయారుచేసిన మిల్లెట్ బిస్కెట్ల ఘనత జాతీయస్థాయి వరకు వెళ్లి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు ఐటీడీఏ భద్రాచలం పేరును భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రస్తావించి ప్రశంసలు కురిపించడం చాలా ఆనందంగా ఉందని, అందుకు మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఇదే స్ఫూర్తితో ఎటువంటి కల్తీ లేని ఆర్గానిక్ తినుబండారాలు తయారు చేసి మ్యూజియం మరియు దేవస్థానం కు వచ్చే భక్తులకు అందించాలని అన్నారు. మిల్లెట్ బిస్కెట్లు తయారీ కొరకు కొనుగోలు చేసే ముడి సరుకుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిల్లెట్ బిస్కెట్లకు అవసరమయ్యే రాగులు, సజ్జలు, నెయ్యి ఇతర వస్తువులు బయట నుండి కాకుండా మన పంట పొలాలలో రాగులు సజ్జలు పండించుకొవాలని, నెయ్యిని మాత్రం మన గ్రామాలలోనే పశుసంపద ఎక్కువగా ఉన్నందున స్వచ్ఛమైన నెయ్యిని కొనుగోలు చేసుకోవాలని మహిళలకు సూచించారు. అలాగే మిల్లెట్ బిస్కెట్లకు సంబంధించిన బ్రాం డింగ్ స్టిక్కర్లు సెలెక్ట్ చేసి ఐటిడిఏకు మంచి గుర్తింపు వచ్చేలా చూడాలని అన్నారుఅనంతరం మిల్లెట్ బిస్కెట్ తయారీ గ్రూప్ మహిళలు ప్రపంచమంతట భద్రాచలం ఐటిడిఏ తరఫున మిల్లెట్ బిస్కెట్ల తయారీకి సంబంధించిన అంశం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ప్రసంగంలో ప్రస్తావించినందుకు కృతజ్ఞతగా పిఓ ఛాంబర్ లో ఐటీడీఏ పీవో బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ లకు మిల్లెట్ బిస్కెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏసీఎంవో రమేష్, టి ఏ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, ఆర్ ఐ నరసింహారావు, జేడీఎం హరికృష్ణ, మిల్లెట్ బిస్కెట్ తయారీ మహిళలు వెం కటలక్ష్మి, లలిత, మంగ వేణి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు

# కేంద్రమంత్రి శ్రీ అమిత్ షా చేతుల మీదుగా నిజామాబాద్ లో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభం


■ హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
■ పసుపు రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వానికి
■ పలు సూచనలు చేసిన మంత్రి తుమ్మల



**భద్రాచలం :-** ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భద్రాచలం చుట్టుపక్క వున్న యాటపాక, కన్నాయిగూడం, పిచుక లపాడు మరియు పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కేంద్రమంత్రిని కోరిన మంత్రి తుమ్మల. నిజామాబాద్ లో కేంద్రమంత్రి అమిత్ షా చేతుల మీదుగా పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభమయింది. ఇదివ రకే రాష్ట్రంలోని నిజామాబాద్ కి పసుపు బోర్డు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం, నేడు దాని ప్రధాన కార్యాలయాన్ని నిజా మాబాద్ లో ప్రారంభించింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున గౌరవ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిజామా బాద్ ఇంచార్జ్ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. నిజామాబాద్ కి పసుపు బోర్డు ప్రకటించి, దాని కార్యాలయాన్ని కూడా ప్రారంభించినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వ తరఫున కృతజతలు తెలి పారు. అలాగే పసుపు రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పసుపు రైతులు తమ పంటను కనీస మద్దతు ధరకు అమ్ముకునే విధంగా ధరల లో స్థిరికరణ తేవాలన్నారు. అందుకోసం పసుపు పంటకు కనీస మద్దతు ధర ప్రకటించాలని, మార్క్ఫెడ్, నఫీడ్ వంటి సంస్థల ద్వారా నేరుగా కొనుగోళ్లను చేపట్టే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. పసుపు ప్రధానంగా పండే ప్రాంతా లలో డ్రైయింగ్ ప్లాట్‌ఫార్ములు నిర్మాణానికి కేంద్ర నిధులను కేటా యించా లన్నారు. రైతుల వద్దనే పసుపు పాలిషింగ్, గ్రేడింగ్ యంత్రాలను అందుబాటులోకి తేవడం ద్వారా మార్కెట్ విలువ పెరుగు తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. అధిక కర్క్యూమిన్ శాతం, వ్యాధి నిరోధకత, ఎగుమతులకు అనుకూలత కలిగిన విత్తన రకాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తూ, ప్రొ. జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రత్యేక పసుపు పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు.పసుపు సాగు యాంత్రీకరణ, విలువ ఆధారిత గొలుసు అభివృద్ధిపై ఐ కేర్ యు జి సి మద్దతుతో పరిశోధనలకు తోడ్పా టు కల్పించాలని,భౌగోళిక సూచిక జి. ఐ. ఆధారంగా తెలంగాణ పసుపును అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రాండ్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని అన్నారు. పసుపు పంటను ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధ ంగా మౌలిక సదుపా యాలను అభివృద్ధి చేయడంతో పాటు డాక్యుమెంటేషన్‌ను సరళీ కరించడం, అంతర్జాతీయ వాణిజ్య డెలిగేషన్లు, ఎగ్జిబిషన్లలో రైతు ల పాల్గొనడాన్ని ప్రోత్సహి ంచాలన్నారు.పసుపు రైతులకు వారి స్థానిక భాషల్లో సలహాలు అందించే విధంగా మొబైల్ యాప్ లు అభివృద్ధి చేయాలని, విలువ ఆధారిత, సేంద్రీయ సాగు, అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలపై రైతులకు శిక్షణ కార్యక్ర మాలు నిర్వహించాలని, పసుపు సాగులో కార్మిక వ్యయాన్ని తగ్గించేందుకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకంతో సమన్వయం చేయాలన్నారు. పసుపు రంగ అభివృద్ధి కార్యక్రమాల అమలును పర్యవేక్షించేందుకు వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పసుపు బోర్డు మరియు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రస్తుత పసుపు సాగు పరిస్థితులపై బేస్‌లైన్ సర్వేను చేపట్టి, వచ్చే ఐదు సంవత్సరాల కోసం ప్రణాళికను రూపొం దించాలని అన్నారు.ఏపిలోని నాలుగు గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలి.ఏపి పునర్విభజన చట్టం 2014 లో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భద్రాచలం చుట్టుపక్క గ్రామాలైన యా టపాక, కన్నాయిగూడం, పిచుకలపాడు మరి యు పురుషో త్తపట్నం లను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కేంద్ర మంత్రిని లేఖ ద్వారా కోరారు.

భద్రాచలం పట్టణం తెలంగాణలో కొనసాగుతుండగా, యట పాక, కన్నాయిగూడెం, పిచుకలపాడు, పురుషోత్తపట్నం అనే గ్రామ పంచాయతీలు 17 రెవెన్యూ గ్రామాలు విభజనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో కలిపారని, వీటి వలన అనేక పరిపాలనా, అభివృద్ధి ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా భద్రాచలం పట్టణం మరియు తెలం గాణ ప్రధాన మండలాల మధ్య రవాణా అంతరాయం ఏర్పడు తుందని, భద్రాచలంలోని విద్యాసంస్థల్లో చదివే గిరిజన విద్యా ర్థులకు రాకపోకల్లో మరియు రెండు రాష్ట్రాల చెక్‌పోస్టుల వల్ల గిరిజనులు, వాణిజ్య వాహనాలకు ఇబ్బందులు కలుగు తున్నా యన్నారు. ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతం కావడం వల్ల లా అండ్ ఆర్డర్ సమస్యలు కూడా ఏర్పడుతున్నాయని, భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం నిర్వహణకు కూడా ఇబ్బం దులు కలుగుతున్నాయని, ఎందుకంటే దేవస్థానం భూములు ఏపీ పరిధిలో ఉన్నాయని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరి ంచేం దుకు, ఆ గ్రామ పంచాయతీలను తిరిగి తెలం గాణలో కలపడం అత్యవసరమని మంత్రి లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం తగిన చట్టపరమైన, పరిపాలనా చర్యలు తీసుకోవాలని కోరారు.

## యువతలో డేంజర్ బెల్స్ మోగిస్తున్న యూరిక్ యాసిడ్ సమస్య



భారతదేశంలో యువత ఇప్పుడు ఒక ప్రధానమైన అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. యువతలో యూరిక్ యాసిడ్ సమస్యలు పెరుగుతున్నాయి. యువతలో యూరిక్ యాసిడ్ సమస్య పెరగడం ఒక ప్రధాన ఆరోగ్య సమస్యగా మారుతుంది. ఈ సమస్య మన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వ్యాయామ లోపం వంటి కారణాలతో వస్తుంది.యువతలో యూరిక్ యాసిడ్ సమస్యలుప్రస్తుతం మారుతున్న జీవన శైలిలో యువత శారీరకంగా పెద్దగా పని చేయటం మానేశారు. ఎవరు ఏ పని చేసినా మైండ్ తో చేసే పనే తప్పా శరీర పరంగా పెద్దగా కష్టపడే పనే లేకుండా పోయింది. ఫలితంగా అనారోగ్యం యూరిక్ యా సిడ్ రూపంలో పెరుగుతుంది. యూరిక్ యాసిడ్ సమస్య కార ణంగా గౌట్, ఆర్థరైటిస్ వంటి ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయి.ఈ సమస్యలను ఎదుర్కోవడానికి ముందుగా యూరిక్ యాసిడ్ సమస్యలు రావడానికి గల కారణాల పైన అవగాహన పెంచుకోవడం, నిరోధక చర్యలు తీసుకోవడం అవసరమని వైద్య నిపుణులు భావిస్తున్నారు. శరీరంలో అధికంగా యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం మూత్రపిండాల వ్యాధులు, గుండె సంబంధిత వ్యాధులకు కారణమవుతుందని, గౌట్ ఆర్థరైటిస్ వంటి సమస్యలకు కారణమవుతుందని, ఫలితంగా అనేక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందని, ఇది మన రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తుందని వైద్యులు చెబుతున్నారు.ఈ కారణాలతోనే యూరిక్ యాసిడ్ సమస్యమన ఆహారపు అలవాట్లు, మన జీవ నశైలి ముఖ్యంగా దీనికి కారణమని సూచిస్తున్నారు. విపరీతంగా ప్రాసెస్డ్ ఫుడ్స్ తినడం, జంక్ ఫుడ్స్ తినడం, ఎక్కువగా కూల్ డ్రింక్స్ త్రాగడం, రెడ్ మీట్ తినడం వంటి చెడు ఆహారపు అలవాట్లు యూరిక్ స్థాయిలను పెంచుతాయని చెబుతున్నారు. కొంచెం కూడా వ్యాయామం లేని, కదలని మెదలైన జీవన శైలి మన సమస్యను మరింత తీవ్రతరం చేస్తుందని చెబుతున్నారు.

## రోజుకు ఎన్ని చపాతీలు..ఎప్పుడు తినాలి ఇలా చేస్తే ఎన్నో ప్రయోజనాలు



చపాతి ఒక సమయంలో ఉత్తరాది వారు ఎక్కువగా తినేవారు. ఇప్పుడు ఆరోగ్యం కోసం దక్షిణాది లోనూ అన్నం స్థానంలో చపాతీకి ప్రాధాన్యత పెరిగింది. చపాతీల ద్వారా బరువు తగ్గవచ్చని చాలా మంది భావిస్తారు. అయితే, నిర్దేశిత పరిమితిలో.. సరైన సమయంలో చపాతీలను ఆహారంగా తీసు కుంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. చపాతీల ద్వారా కావాల్సిన పోషకాలు శరీరానికి అందు తాయని వైద్యులు చెబుతు న్నారు. డయాబెటీస్ తో బాధ పడుతున్న వారికి ఇది మంచి ఆహారం. గుండెకు మంచి ఆహారంగా చెప్పుకునే ఈ చపాతీలను సరైన విధానంలో తీసుకుంటే అన్ని ప్రయోజనాలు శరీరానికి అందుతాయి.ఒక మీడియం సైజ్ చపాతీ ద్వారా మనకు సుమారుగా 100 క్యాలరీలు లభిస్తాయి. అలాగే పిండి పదార్థాలు 20 గ్రాములు, ప్రోటీన్లు 4 గ్రాములు, కొవ్వు 1 గ్రాము, ఫైబర్ 3 గ్రాములు లభిస్తాయి. అన్నంను తీసుకుంటే అందులో పిండి పదార్థాలు తప్ప ఇతర పోషకాలు ఉండవు. కనుకనే రాత్రి పూట అన్నంకు బదులుగా చపాతీలను తినాలని వైద్యులు కూడా సూచిస్తుంటారు. చపాతీల్లో విటమిన్లు బి1, బి2, బి3, బి6, బి9, విటమిన్ ఇ, స్వల్ప మొత్తాల్లో విటమిన్ కె ఉంటుంది. చపాతీల ద్వారా మనకు ఐరన్ కూడా లభిస్తుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. చపాతీల్లో మెగ్నిషియం, ఫాస్ఫరస్, పొటాషియం, జింక్, క్యాల్షియం వంటి పోషకాలు కూడా ఉంటాయి. అయితే ఈ పోషకాలను పొందాలంటే చపాతీలను నూనె లేకుండా కాల్చి తినాలని, లేదంటే వీటిని కోల్పోతామని చెబుతున్నారు.

చపాతీల ద్వారా ఆరోగ్య ప్రయోజనాలు, పోషకాలు లభించా లంటే వాటిని నూనె లేకుండా కాల్చి తినాల్సి ఉంటుంది. ఇక చపాతీల్లో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీంతో పేగుల్లో ఆహారం లేదా మలం కదలిక సరిగ్గా ఉంటుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగవు. కనుక షుగర్ ఉన్నవారికి చపాతీలు ఎంతో మేలు చేస్తాయి. దీంతో డయాబెటి స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. గోధుమ పిండిలో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ అదుపులో ఉంటుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

చపాతీలను తినడం వల్ల అనేక మినరల్స్‌ను పొందవచ్చు. చపాతీలను రాత్రి పూట తింటుంటే అనేక లాభాలను పొందవచ్చని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి.

# తులసితో డయాబెటిస్ కు చెక్



తులసి.. ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఎన్నో ఔషధ గుణాలు కలిగిన ఒక పవిత్రమైన మొక్క. తులసి డయాబెటిస్ నియంత్రణకు సహాయపడుతుందని పలు అధ్యయనాలు తెలుపు తున్నాయి. ఎన్నో ఔషధ గుణాలతో ప్రసిద్ధి చెందిన తులసి మొక్క మన భారతీయ గృహాలలో సాధారణంగా ఉండే ఒక ఔషధ మొక్క. తాజా అధ్యయనాలు ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుందని సూచిస్తుంది.తులసి ఆకులతో షుగర్ కంట్రోల్తులసి ఆకులు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచే సమ్మేళనాలను కలిగి ఉంటాయని, తులసి ఆకులు కణాల ద్వారా మెరుగైన గ్లూకోస్ గ్రహణానికి సహాయ పడుతుందని చెబుతున్నారు. తులసి ఆకులను తీసుకున్నట్లయితే రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చని క్రమం తప్పకుండా తులసిని తీసుకోవడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్స్ తగ్గాయని చెబుతున్నారు.తులసిలో యాంటీ ఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఎంతగానో సహాయపడతాయి. ఇవి ఇన్సులిన్ సమర్ధతను మెరుగుప రుసాయి అని అనేక పరిశోధనలు చెబుతున్నాయి. అయితే క్రమ పద్ధతిలో పరిమితంగా మాత్రమే తులసిని తీసుకోవాలని చెబుతున్నారు. తులసి యొక్క ఆక్సిడెంట్ లక్షణాలు ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుండి ప్యాంక్రియాటిక్ బీటా కణాలను రక్షించగలవు అని పరిశోధనలు చెబుతున్నాయి.తులసితో ఇన్సులిన్ ప్రొడక్షన్ఈ రక్షణ ఇన్సులిన్ స్రావం మరియు పనితీరును మెరుగుపరుస్తుందని చెబుతున్నారు. తులసిని టీ రూపంలో తీసుకోవడం, ఖాళీ కడుపుతో ప్రతిరోజు రెండు మూడు తులసి ఆకులు నమిలి తినడం, తులసి పొడిని నీటిలో కలుపుకొని తాగడం రోజుకు ఒకటి రెండు సార్లు ఐదు నుంచి పది ఆకుల తులసి టీని తాగడం డయాబెటిస్ ను కంట్రోల్ చేయడానికి ఉపయోగ పడుతుందని చెబుతున్నారు.అయితే డయాబెటిస్ బాధితులు కేవలం తులసిని మాత్రమే డయాబెటిస్ కు మందుగా ఉపయోగించకూడదు. డయాబెటిస్ కంట్రోల్ చేయడానికి తులసిని తీసుకోవడానికి ముందు సంబంధిత వైద్య నిపుణులను సంప్రదిస్తే మంచిది. ముఖ్యంగా డయాబెటిస్ బాధితులు డయాబెటిస్ కంట్రోల్ చేసుకోవటానికి జీవన శైలిని మెరుగుపరుచుకోవాలి.

# బుధాదిత్య రాజయోగంతో ఈ రాశులకు అఖండ సంపద



గ్రహాలకు అధిపతి సూర్యుడు. గ్రహాల రాకుమారుడు బుధుడు. సూర్యుడు ప్రతి 30 రోజులకు ఒకసారి తన రాశిని మారుస్తుంటాడు. బుధుడు 21 రోజులకు రాశిని మారుస్తాడు. ఈ రెండు గ్రహాలు ప్రస్తుతం కర్కాటక రాశిలో ఉన్నాడు. వచ్చే నెలలో సూర్యుడు ఈ రాశిలోకి రావడం, బుధుడు ఉండ టం వల్ల.. వీరిద్దరూ కలిసి బుధాదిత్య రాజయోగాన్ని ఏర్పరు స్తున్నారు. దీనివల్ల ఏయే రాశులు ఏవిధంగా ప్రయోజనాలు పొందనున్నారనే విషయాన్ని తెలుసుకుందాం.

సింహ రాశిఈ రాశివారికి బుధుడు అనేక సహాయాలు చేస్తాడు. దీనివల్ల మానసికంగా ఒత్తిడి తగ్గుతుంది. కార్యాలయంలో బాధ్యతలు పెరుగుతాయి. అంతేకాకుండా వ్యాపారంలో, వృత్తిలో కూడా బాధ్యతలు పెరుగుతాయి. ఆదాయం పెరుగుతుంది. సంపద ఒనగూరుతుంది. ఈ రాశివారు విజయాలు సాధిస్తారు. అందుకు అదృష్టం తోడుంటుంది.

కొత్త అవకాశాలు వీరి తలుపు తడతాయి. అంతేకాకుండా జ్ఞానాన్ని పెంపొందించుకుంటారు. కొత్త విషయాలను నేర్చుకుంటారు. మానసికంగా సంతోషంగా ఉంటారు. వ్యాపారస్తులకు మంచి లాభాలున్నాయి. కొత్తగా పెట్టుబడులు పెడతారు. వ్యాపారాన్ని విస్తరిస్తారు. కెరీర్ లో మంచి వృద్ధిని నమోదు చేస్తారు. కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్రలకు వెళతారు. నవగ్రహాలకు ప్రదక్షిణ చేయడం వల్ల ఇంకా మంచి జరుగుతుంది.అడుగు, విజయానికి దారి తీస్తుంది.కర్కాటక రాశిఆర్థికంగా అనేక లాభాలు ఈ రాశివారికి ఉన్నాయి. ప్రేమకు సంబంధించిన ఒక ప్రపోజల్ అందుతుంది. అంతేకాకుండా కొత్త అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి. ఉద్యోగస్థులకు పదోన్నతి ఉంది. బుధాదిత్య రాజయోగంతో ఈ రాశులవారు ఆర్థికంగా బలవంతులు కాబోతున్నారు. కుటుంబ సభ్యులంతా సంతోషంగా ఉంటారు. అంతేకాకుండా తీర్థయాత్రలకు వెళతారు. పెద్దల ఆరోగ్యం బాగుటుంది.


# 101 ఏళ్ల తర్వాత ధనశక్తి రాజయోగం.. ఈ రాశులకు అఖండ ధనయోగం



ఈ నెల 29వ తేదీన ధనశక్తి రాజయోగం ఏర్పడుతోంది. జ్యోతిష్యం ప్రకారం ఎన్నో సంవత్సరాల తర్వాత అరుదైన యోగాలు, రాజయోగాలు ఏర్పడుతుంటాయి. శతాబ్దం, రెండు శతాబ్దాల తర్వాత ఏర్పడిన రాజయోగాలు భవిష్యత్తులో మళ్లీ ఏర్పడుతుంటాయి. అలాగే 101 సంవత్సరాల తర్వాత ధనశక్తి రాజయోగం ఏర్పడుతోంది. కుజుడు, శుక్రుడు మేషరాశిలో కలుసుకోవడం వల్ల ఇది ఏర్పడుతోంది. దీనికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.కర్కాటక రాశిసులభంగా విజయాలు సాధిస్తారు. అందుకు అదృష్టం తోడుంటుంది. శుక్రుడి ప్రభావం ఎక్కువగా ఉండటంతో వీరి సంపాదన భారీగా పెరుగుతుంది. విద్యార్థులకు మంచి ఫలితాలున్నాయి. అదనంగా ఆదాయ వనరులు కూడా తోడవుతాయి. డబ్బులు పొదుపు చేస్తారు. పెట్టుబడులు పెడతారు. వ్యాపారస్తులకు మంచి లాభాలున్నాయి. వచ్చిన డబ్బును భవిష్యత్తులో రాబడిగా వినియోగించుకుంటారు.

శుక్రుడి ప్రభావంతో ఈ రాశివరికి ఆనందం బాగా పెరుగుతుంది. సంతోషంగా జీవిస్తారు. ఈనెల 29వ తేదీ వరకు భౌతిక సుఖాలు పొందుతారు. వ్యాపారస్తులకు లాభసాటిగా ఉంటుంది. కొత్తగా ఇతర వ్యాపారాల్లో పెట్టుబడులు పెడతారు. ఇతర ప్రాంతాలకు వ్యాపారాన్ని విస్తరించే యోచనలో ఉన్నారు. గతంలో మొదలై నిలిచిపోయిన పనులన్నీ ఈ సమయంలోనే పూర్తవుతాయి. ఆస్తుల పరంగా మంచి శుభవార్తను వింటారు.మిథున రాశిఈ రాశివారి కష్టాలన్నీ పూర్తిగా తొలగిపోతాయి. వివిధ కోరికలన్నీ ఈ సమయంలోనే పూర్తిగా నెరవేరుతాయి. ఉద్యోగస్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటారు. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉండవు. కుటుంబ సభ్యులంతా పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందాల్సిన అవసరంలేదు.

# గుండె బలహీనంగా ఉంటే ముఖంలో ఈ 4 సంకేతాలు




గుండె ఎందుకు బలహీనపడటానికి అనేక రకాల కారణాలు ఉండవచ్చు. ముఖ్యంగా అధిక రక్తపోటు. హఠాత్తుగా పెరిగే రక్తపోటు గుండె కండరాలపై ఒత్తిడిని కలిగిస్తుంది. దీని కారణంగా గుండె పనితీరు క్రమంగా బలహీనపడుతుంది. అలాగే డయాబెటిస్ కూడా గుండె ఆరోగ్యాన్ని బలహీన పరుస్తుంది. రక్తంలో చక్కెర స్థాయులు నియంత్రించుకోవడంలో విఫలమైతే గుండె రక్త నాళాలను దెబ్బతీస్తుంది. ఇంకా క్రమరహిత జీవనశైలి, ధూమపానం, అధిక మద్యం, ఫాస్ట్ ఫుడ్, ఒత్తిడి, నిద్ర లేకపోవడం కూడా గుండెను బలహీనపరుస్తాయి.

గుండె మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవం. ఇది మొత్తం శరీరానికి రక్తం, ఆక్సిజన్ను సరఫరా చేసేందుకు మన జీవితాంతం విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూనే ఉంటుంది. కానీ గుండె బలహీనపడటం ప్రారంభించినప్పుడు లేదా సామర్థ్యం తగ్గడం మొదలైతే.. దాని ప్రభావం అంతర్గత అవయవాలపై మాత్రమే కాకుండా ముఖంపై కూడా కనిపిస్తుంది. వైద్యులు, కార్డియాలజిస్టుల ప్రకారం ముఖంపై ఈ కింది లక్షణాలు కనిపిస్తాయి. వీటిని సకాలంలో గుర్తిస్తే గుండె జబ్బులు తీవ్రంగా మారకుండా నిరోధించవచ్చు.

గుండె బలహీనంగా ఉంటే ముఖంలో ఈ 4 సంకేతాలు..పాలిపోయిన ముఖం..గుండె పనితీరు సరిగాలేకపోతే ముఖం పాలిపోవడమనే లక్షణం అత్యంత సాధారణంగా కనిపిస్తుంది. గుండె రక్తాన్ని సరిగ్గా పంప్ చేయలేనప్పుడు శరీర భాగాలకు తగినంత ఆక్సిజన్ అందదు. ఇది ముఖ చర్మాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. దీని వలన ముఖం నిస్తేజంగా లేదా అనారోగ్యంగా కనిపిస్తుంది. కొన్నిసార్లు కళ్ళ కింద నల్లటి వలయాలు ఏర్పడి ముదురు రంగులోకి మారుతాయి.సైనోసిస్ (ముఖం లేదా పెదవులు నీలి రంగులోకి మారడం)మరో ముఖ్యమైన సంకేతం ముఖం లేదా పెదవులు నీలిరంగులోకి మారడం (సైనోసిస్). శరీరానికి తగినంత ఆక్సిజన్ అందనప్పుడు పెదవులు, గోళ్లు, ముఖం నీలం లేదా బూడిద రంగులోకి మారడం ప్రారంభిస్తాయి. ఈ పరిస్థితి ముఖ్యంగా గుండె వైఫల్యం లేదా తీవ్రమైన గుండె సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులలో కనిపిస్తుంది.

ముఖం మీద నిరంతర వాపు..మూడవ లక్షణం ముఖం మీద నిరంతరం వాపు. గుండె రక్తాన్ని సరిగ్గా పంప్ చేయలేనప్పుడు శరీరంలో ద్రవాలు పేరుకుపోవడం మొదలవుతుంది. దీని ప్రభావం ముఖ చర్మంపై వాపు రూపంలో కనిపిస్తుంది, ముఖ్యంగా ఉదయం నిద్ర మేల్కొన్నప్పుడు.అధిక చెమట.. నాల్గవ లక్షణం అధిక చెమట లేదా ముఖం తరచుగా తడిగా ఉండటం. బలహీనమైన గుండె సాధారణ విధులను నిర్వహించడానికి మరింత కష్టపడాల్సి ఉంటుంది. దీని వలన శరీరం అధిక చెమట ఉత్పత్తి చేస్తుంది. భారీగా కష్టపడకున్నా ముఖం పదే పదే చెమటతో తడిసిపోతే ఇది గుండె సమస్యకు సంబంధించిన సంకేతం కావచ్చు.పై లక్షణాలను ఎప్పుడూ విస్మరించకూడదు. ముఖ్యంగా అలసట, ఊపిరి ఆడకపోవడం లేదా ఛాతీ నొప్పితో ఉంటే వెంటనే కార్డియాలజిస్ట్ను సంప్రదించి %జుజ+%, ఎకో, రక్త పరీక్షలు వంటి అవసరమైన పరీక్షలు చేయించుకోండి. గుర్తుంచుకోండి. గుండె జబ్బులు నెమ్మదిగా అభివృద్ధి చెందుతాయి. కానీ ముఖంపై కనిపించే సంకేతాలు గుర్తించారంటే సకాలంలో చికిత్స తీసుకోవడం సాధ్యమవుతుంది. అయితే ప్రతి రోగిలో ఇవి కనిపించాల్సిన అవసరం లేదు. కానీ, మీకు పై లక్షణాల్లో ఏది కనిపించినా వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి.

# చర్మం, పాదాలపై కనిపించే ఈ లక్షణాలు విటమిన్ డి లోపానికి సంకేతమా




విటమిన్ డి అనేది శరీరానికి ఎంతో అవసరమైన ఒక ముఖ్యమైన పోషకం. శరీరంలో కాల్షియం, ఫాస్ఫేట్ శోషణను పెంచడం ద్వారా ఎముకలు, దంతాలను బలంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంలో కండరాలు, నరాల పనితీరుకు మద్దతు ఇవ్వడంలో కూడా సహాయపడుతుంది. అయితే, శరీరంలో అవసరమైన పోషకాలు లేనప్పుడు బయటి చర్మంపై కొన్ని సంకేతాలు కనిపిస్తాయి. చర్మం, పాదాలపై కనిపించే ఈ లక్షణాలు విటమిన్ డి లోపానికి సంకేతమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, ఏ సమస్యలు విటమిన్ డి లోపానికి సంకేతమో ఇప్పుడు తెలుసు కుందాం..గాయాలు మానడ లో ఆలస్యంవిటమిన్ డి లోపం ఉన్న వ్యక్తికి గాయాలు మానడానికి ఎక్కువ సమయం పడుతుంది. గాయాలు సులభంగా ఇన్ఫెక్షన్ బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

చర్మంలో దురదచర్మం నిరంతరం దురద పెట్టడం కూడా విటమిన్ డి లోపం లక్షణం. ఎందుకంటే విటమిన్ డి చర్మం చికాకు పడకుండా నిరోధిస్తుంది. విటమిన్ డి తగ్గిన వెంటనే చర్మం పొడిగా, నిర్జీవంగా మారుతుంది.డల్ స్కిన్విటమిన్ డి లోపం వల్ల చర్మం పాలిపోయి, నీరసంగా కనిపించడం ప్రారంభమవుతుంది. ఆరోగ్యకరమైన చర్మానికి విటమిన్ డి చాలా అవసరం. ఈ పోషకం చర్మపు రంగును నియంత్రించే మెలనిన్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది.

కాళ్ళలో నొప్పిమెట్లు ఎక్కేటప్పుడు లేదా కుర్చీలోంచి లేచేటప్పుడు కాళ్ళలో నొప్పి ఉంటే మీరు

మీ విటమిన్ డి లోపంతో ఉన్నట్లు అర్థం. విటమిన్ డి లోపం వల్ల కాళ్ళ ఎముకలలో నొప్పి, కండరాలలో బలహీనత ఉంటుంది. పిల్లలలో,

కాళ్ళలో కూడా రికెట్స్ సంభవిస్తాయి. దీని కారణంగా కాళ్ళు వంకరగా మారుతాయి.

## తుల్జాభవాని మాతా దేవాలయ నిర్మాణానికి రూ.1,00,000/- లక్ష విరాళం

- అందజేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు
- టాస్క్ -సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కద్దాల్:జూన్ 29 :** కద్దాల్ మండలంకానుగుబావితండాలో నూతనంగా నిర్మాణంలో ఉన్న తుల్జాభవాని అమ్మవారి దేవాలయ అభివృద్ధికి రూ.1 ,00,000/-(ఒక లక్ష) చెక్ విరాళంగా అందజేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ఈ సందర్భ ంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లా డుతూ...దేవాలయాలు ప్రజలలో ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు దోహదం చేస్తాయని దేవాలయాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలుపుతూ..ప్రజలందరిపై తుల్జాభవాని మాతా ఆశీస్సులు ఉండాలని,అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..నూతన దేవాలయ నిర్మాణానికి అడిగిన వెంటనే తన వంతు సహాయంగా ఐక్యత ఫౌండేషన్ ద్వారా రూ. ఒక లక్ష విరాళంగా ఇచ్చి ఆలయ అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ..వారిపై ఎల్లపుడు ఆశీస్సులు ఉండాలనికోరుకుంటున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలోరంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బిక్య నాయక్,ఉప సర్పంచ్ నేనావత్ పాండు నాయక్, కేతావత్ బిచ్యా నాయక్, ఎన్.నర్సింగ్, ఎన్. దేవుల ఫౌండేషన్ సభ్యులు తల్లోజు రఘు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ పట్టణంలో అధిక ఫీజుల దోపిడి తక్షణమే అరికట్టాలి విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్ కి ఫిర్యాదు



**మిర్యాలగూడ డివిజన్ : జూన్ 29** :మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజుల దోపిడీని తక్షణమే అరికట్టాలని హైదరాబాదులో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్ ని ప్రత్యేకంగా కలిసి బీసీ విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోకులు మాట్లాడుతూ.... మిర్యాలగూడ పట్టణంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల( కార్నర్ స్టోన్, సంస్కృతి విద్యాలయం ) యాజమాన్యాలు విద్య హక్కు చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తూ ఎల్కేజీ విద్యార్థికి సైతం సంవత్సరానికి సుమారు 85,000 రూపాయల ఫీజు అడ్మిషన్ ఫీజు 10,000 రూపాయలు తీసుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను జలగల్లా పట్టిపీడిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగాప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు స్కూలు ఆవరణలోనే పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాము, షూస్, బెల్టు, టై అధిక ధరలకు విక్రయిస్తున్నారని విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా నిద్ర అవస్థలో విద్యాశాఖ అధికారులు ఉండటం సిగ్గుచేటని అన్నారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు తరగతుల వారీగా తీసుకుంటున్న ఫీజుల వివరాలను తక్షణమే నోటీస్ బోర్డులో ఉంచే విధంగా చర్యలు తీసుకొని ఫీజుల నియంత్రణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్ కి ఫిర్యాదు చేయగా కమిషనర్ స్పందించి రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం అమలు గురించి తీవ్రంగా పరిశీలిస్తుందని త్వరలోనే ఆ కల సాకారం అవుతుందని అన్నారని బీసీ విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లోఉపేం దర్, శ్రీనివాస్,రాజు,సైదయ్యతదితరులు పాల్గొన్నారు.

## పెట్రోలింగ్ బీట్ బ్లూ కోల్ట్స్ డ్యూటీల ను పరిశీలించిన ఎస్పీ



**జోగులాంబ గద్వాల. అల్లంపూర్ జూన్ 29** :రాత్రి వేళల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది గద్వాల్ పట్టణం లోని వైయస్సార్ చౌక్, న్యూ బస్ స్టాండ్, కృష్ణ వేణి చౌక్ ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు చేసి పెట్రోలింగ్, బీట్, బ్లూ కోల్ట్స్ డ్యూటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా విధులలో ఉన్న అధికారులతో, సిబ్బంది తో ఎస్పీ మాట్లాడుతూ అర్ధ రాత్రి రోడ్లమీదకు వారిని తనిఖీలు చెయ్యాలని, అనుమానాస్పద వ్యక్తులను ఫ్రింగర్ ప్రింట్ ద్వారా పాపీలన్ డివైస్ లో చెక్ చెయ్యాలని అన్నారు. ప్రతి వాహనదారుడిని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చెయ్యాలని, వాహనాలను తనిఖీ చెయ్యాలని ఆదేశించారు. లాడ్జీలలో తనిఖీలు చేపట్టి కొత్తగా ఉండే వారి వివరాలు పరిశీలించాలని , బీట్ సిబ్బంది కాలనీలలో విస్తృతంగా తిరగాలని, ప్రాపర్టీ నేరాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎస్పీ వెంట డి. ఎస్పీ మొగిలయ్య, సి ఐ టంగుటూరీ శ్రీను, ట్రాఫిక్ ఎస్సై బాలచందర్ అన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక ఐన కనగర్తి పాఠశాల విద్యార్థులు



**ఓదెల: జూన్ 29 :** పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో దాసరి పద్మా హన్మయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కనగర్తి కి చెందిన ముద్దమల్ల అజయ్ యూ - 14 బాలుర విభాగం ట్రయా తలాన్ లో గోల్డ్ మెడల్, సిద్ధి వినాయక్ సిల్వర్ మెడల్,యూ - 14,బాలికల విభాగం లో అనవేన అర్చన ట్రయా తలాన్ గోల్డ్ మెడల్, యూ - 12 బాలిక విభాగం లో దామ జయశ్రీ 60మీ, కిడ్స్ జావెలిన్ లో గోల్డ్ మెడల్స్, యూ - 12 బాలుర విభా గం లో నైతం శశాంత్ కిడ్స్ జావెలిన్ ,60మీ రన్ లో సిల్వర్ మెడల్స్ తో హన్మకొండ వేదికగా జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నిక ఐనట్టు ఓదెల ఎం ఈ ఓ . రమేష్ పత్రికా సమావేశం లో తెలిపారు.జిల్లా స్థాయి లో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక ఐన విద్యార్థులకు కనగర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మహా న్యూస్ పై దాడిని ఖండిస్తూ పటాన్ చెరు జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన

**- దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి**
**- పటాన్ చెరు సీఐకి వినతి పత్రం అందజేసిన జర్నలిస్టులు**







**పటాన్ చెరు వార్తలు** :మహా న్యూస్ పై దాడిని ఖండిస్తూ సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజక వర్గం లోని జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జాతీయ రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. శనివారం మహా న్యూస్ ఆఫీస్ పై జరిగిన దాడిని జర్నలిస్టులు ముక్తకంఠంగా ఖండించారు. మహా న్యూస్ పై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో పటాన్ చెరు సీఐ వినాయకరెడ్డికి నియోజకవర్గం జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ... ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను, బావ ప్రకటన హక్కును హరించి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనకు బాధ్యులైనటువంటి వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారు. యూనియన్లకు కతీతంగా జరిగిన ఈ కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గం లోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రేమను పంచగలిగే కవి యరకల యాదయ్య స్వచ్ఛమైన కవి

**- ప్రముఖ కవి నందిని సిధారెడ్డి**



**రామచంద్రాపురం వార్తలు** :ఏ వ్యక్తినైనా అమితమైన ప్రేమను పంచగలిగే గొప్ప కవి యరుకల యాదయ్య అని ప్రముఖ కవి నందిని సిధారెడ్డి తెలిపారు. ఆదివారం రామచంద్రాపురం పట్టణం మల్లికార్జుననగర్ సంక్షేమ భవనం లో యరకల యాదయ్య రచించిన నాలుగవ కవితా సంపుటి 'నీటి అద్దం' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కవులందరినీ ఒకే స్థాయిలో గౌరవించే వ్యక్తి యాదయ్య అని కొనియాడారు.కవి అంటే కవిత్వం ద్వారా లోకానికి ప్రేమను అందించాలని,ఆ పని చేయడంలో యాదయ్య ముందుంటాడని తెలిపారు. యాదయ్య నిజాయతీగా ఉంటాడు.. ఆయనో స్వచ్ఛమైన కవి అని సిధారెడ్డి ప్రకటించారు. మనిషి మొదట ప్రేమను, మంచి హృదయాన్ని కలిగి ఉండాల ని చెప్పారు. కండ్లు ఉండాల్సిన చోట ఉంటేనే చూడాల్సినవి చూస్తాయని, అప్పుడు మంచి కవిత్వం వస్తుందని పేర్కొన్నారు. మనిషిని చూడని కండ్లతో మాకేం పని అంటూ సిధారెడ్డి చమత్కరించారు. యాదయ్య నిరాడంబరంగా, నిక్కచ్చిగా ఉంటారన్నారు. ఒకరి నుంచి ప్రయోజ నం పొందడం కోసమో, ఒకరి నుంచి మెప్పు పొందడం కోసమో చాలామంది తమ అభిప్రా యాలను ఈజీగా మార్చుకుంటారని,కానీ..యాదయ్య మాత్రం నమ్మిన విలువలకు కట్టుబడి నిజాయితీగా, నిబద్ధతతో ఉంటూ దేనికోసం రాజీపడబోరని పేర్కొన్నారు.పుస్తకావిష్కరణ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బూరగడ్డ పుష్ప నగేష్, జంట నగరాల అధ్యక్షులు కందుకూరి శ్రీరాములు, తెరసం రాష్ట్ర అధ్యక్షులు నాళేశ్వరం శంకరం, బెల్లంకొండ సంపత్ కుమార్, పొట్లబత్తుల యాదగిరి, పాలకుర్ల లింగస్వామి,వంగరి సతీష్ కుమార్, పాలపాటి రఘురామిరెడ్డి, మన్నె విఠల్, ఉషారాణి, కందాళై రాఘవాచార్య, పలువురు కవులు, కార్మికులు, కాలనీ వాసులు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- పటేల్ గూడ బిహెచ్ఈఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభం**
**- అతి త్వరలో రూ.కోటి సొంత నిధులతో గుడి, మసీదు, చర్చి నిర్మాణాల పూర్తి**





**అమీన్ పూర్ వార్తలు** :శరవేగం గా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజక వర్గం లో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తూ ముందుకు వెళ్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ బీహెచ్ ఈఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మించి న కమ్యూనిటీ హాల్ ను ఆదివారం ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల క్రితం ఏర్పడిన బీహెచ్ఈఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీతో పాటు సమీప కాలనీల ప్రజల కోసం ఏడు కోట్ల రూపాయల నిధులు వెచ్చించి మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. కాలనీలో గుడి, మసీదు, చర్చి నిర్మాణల కోసం 30 లక్షల రూపాయల సొంత నిధులు అందించడం జరిగిందని గుర్తు చేశారు. అతి త్వరలో మరో 70 లక్షల రూపాయలు కేటాయించి నిర్మాణాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. 20 కాలనీలో ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందిస్తున్నామని, మిగిలిన కాలనీల ప్రజల కోసం త్వరలోనే పైపులైన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నూతన కమ్యూనిటీ హాల్లో ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు సొంత నిధులు అందిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన అందిస్తూ, ప్రతి ఒక్కరి ఆర్థిక అభ్యున్నతి లక్షంగా పనిచేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులు చేసే సమయంలో ఆటంకాలు ఎదురు కావడం అత్యంత సహజమని, వాటిని ఎదుర్కొంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ కాలనీల అభివృద్ధికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ ఎంపీపీ ఈర్ల దేవానంద్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, రాజు, కృష్ణ, ఈర్ల శ్రీకాంత్, మల్లేష్, బీహెచ్ఈఎల్ యూనియన్ ప్రతినిధులు రెహమాన్, దామోదర రెడ్డి, మల్లేష్, మల్లికార్జున గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించిన మన్ కి బాత్ ప్రోగ్రాం




**అనంతపురం వార్తలు ప్రతినిధి: 29:**సింగనమల నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నాయకులు మన ప్రధానమంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోడీ ప్రసంగించిన మన్ కి బాత్ ప్రోగ్రాం వీక్షించడం జరిగినది. ఈ కార్యక్రమం 8 సంవత్సరాల క్రితం విజయదశమి రోజున ప్రారంభించడం జరిగినది.ఈ కార్యక్రమం నిర్విరామంగా జరుగుతున్నది.ఈ కార్యక్రమంలో మోడి ప్రసంగిస్తూ ఈ విశ్వంలోని ప్రజలు, మనదేశంలోని ప్రజలు, మన రాష్ట్రంలోని ప్రజలు అందరూ బౌద్ధమత ఆచార ,వ్యవహారా లను పాటించాలని కోరారు.ఆయన ప్రపంచంలో ఉన్న అన్ని పుణ్య క్షేత్రాలను వీలైనంతవరకు చూడాలని సూచించారు ఆయన అహింసతో మెలగాలని శాంతియుతంగా ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ఆయన వివిధ రకాల వృత్తుల వారిని వారి వృత్తులలో చైతన్యం తేవడానికి వృద్ధిలోకి రావడానికి భారత ప్రభుత్వం సహాయపడుతుందని వివరించారు. అలాగే ప్రతి ఒక్క భారతీయుడు మొక్కలు నాటాలని, వాటికి నీరు పోసి సంరక్షించాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కూడా యోగ చేయాలని కనీసం రోజులో ఒక అరగంట కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ వీక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి మరియు బిజెపి నాయకులు లోమడ రాము గంగాధర్ ఎంవిసుబ్బయ్య హరినాథ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలి యాడికి కాలువకు వీకే ఆదినారాయణ రెడ్డి పేరు పెట్టాలి సి. జాఫర్

**అనంతపురం వార్తలు ప్రతినిధి: 29:** అనంతపురం జిల్లా యాడికి టిడిపి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, యాడికి కాలువకు వీకే ఆదినారాయణ రెడ్డి నామకరణం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని వెంగమ నాయుడు కాలనీలో సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ అధ్యక్షతన యాడికి మండల 9వ మహాసభలను ప్రారంభించారు. ముందుగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో గాంధీ విగ్రహం వద్ద నుండి డప్పు కళాకారులతో సిపిఐ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఎర్రజెండాలతో పాత పోలీస్ స్టేషన్, బుగ్గ రోడ్డు, భారీ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. వెంగమ నాయుడు కాలనీలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్, సిపిఐ సీనియర్ నాయకులువి కె ప్రదీప్ రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, తాడిపత్రి నియోజకవర్గ ఇంచార్జ్ రాజారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నప్ప యాదవ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య, ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఇమామ్, హాజరయ్యారు సి. జాఫర్ మాట్లాడుతూ .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ లౌకిక ,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలపై ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఘర్షణ వాతావరణం సృష్టిస్తుందని అన్నారు.టిడిపి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. యాడికి కాలువకు రాయల చెరువు, చెరువుకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేస్తే తాగునీరు, సాగునీరు తో మండల రైతులకు భూగర్భ జలాలు పెరిగి పాడి పంటలతో సస్యశ్యామలం అవుతాయన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన వాగ్దానాలు పేదలకు పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేయాలని, నేతన్న లకు నేతన్న నేస్తం పథకం ద్వారా నిధులు విడుదల చేయాలని, అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వీ.కే .ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ యాడికి కాలువ, పెండేకల్లు రిజర్వాయర్ కు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి రైతన్నలను ఆదుకోవాలని అన్నారు. యాడికి కాలువకు వీకే ఆదినారాయణ రెడ్డి పేరు పెట్టాలని యాడికిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక విద్యార్థినీ విద్యార్థులు అధిక ఫీజులు కట్టలేక చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని ప్రభుత్వ జూనియర్ ,డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తిచేసుకుని నిరుపేద బడుగు బలహీన వర్గాలు కార్మిక, ప్రజా పక్షన పోరాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురవక రైతులు సరిగా పంటలు పండగ తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం సిపిఐ సీనియర్.నాయకులు, సానుభూతిపరులు,పూల హారాలు శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు







వెంకట రాముడు యాదవ్ ఓబిరెడ్డి, శ్రీరాములు, తాడిపత్రి సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, సిపిఐ నీలూరు లక్ష్మయ్య, జూటూరు బ్రదర్స్ బషీర్, అబ్దుల్ రజాక్, ఇస్మాయిల్, మహబూబ్ రబ్బాని, సర్దార్, ఫిరోజ్, సోహెల్ , పురుషోత్తం గ రాము మండల వడ్డె రాముడు సిపిఐగరిడి శివన్న, పట్టణ చిన్న కుల్లాయి రెడ్డి బండారు రాఘవ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ స్ఫూర్తిని నేటి తరాలు ఆచరించాలి మానవ హక్కులకు భంగం వాటిల్లితే తిరుగుబాటే శరణ్యం చంద్రా చర్ల హరి





**అనంతపురం వార్తలు ప్రతినిధి: 29:**అధికారంతో అణచివేస్తే చైతన్యం తిరుగుబాటై లేస్తుందిఅంబేద్కర్అడుగుజాడల్లోనడవాలి బి.ఆర్అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చంద్ర చర్ల హరి పిలుపునిచ్చారు భారత రాజ్యాంగ నిర్మాత సృష్టికర్త అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని ఆశల ఆశయాలను మనం భావితరాలకు అందించాలని న్యాయవాది చంద్ర చర్ల హరి పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా రాప్తాడు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ లో ఆయన పాల్గొని ప్రసంగించారు. బడుగు బలహీనవర్గాలు ఆర్థికంగా విద్యాపరంగా రాజకీయ చైతన్యంతో ఎదగాలని ఆ విధమైనటువంటి హక్కుల కోసం ఉద్యమంలో పోరాడి సాధించుకోవాలని పేర్కొన్నారు. అలాంటి స్ఫూర్తిని భారత రాజ్యాంగ కర్త అయిన ఆ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు అందించారని ఆయన అన్నారు. నేటితరం అంబేద్కర్ ఆశయ సాధన కోసం జీవితంలో ఎటువంటి పోరాటాలు చేసి ఈ దేశ రాజ్యాంగాన్ని నిర్మించారనేటువంటి విషయాన్ని గమనించాలని అన్నారు. జిల్లాలోని బడుగు బలహీన వర్గాలు కూడా నేటి కంప్యూటర్ యుగంలో అణిచివేతకు పీడనకు గురవుతూ మన హక్కులను నిర్దాక్షిణ్యంగా కోల్పోయి ఉన్నత సంపన్న వర్గాలకు తాకట్టు పెడుతున్నామని అన్నారు. ఇలాంటి వ్యవస్థకు స్వస్తి చెప్పి విద్యావంతులై చైతన్యంతో మెలిగి ఆర్థిక రాజకీయ విద్యారంగాలలో రాణించాలని కూడా అంబేద్కర్ చెప్పారని వాటిని మనం తూచా తప్పకుండా పాటించాలని కూడా కోరారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి డి.ఎస్.పి, సీఐ, రాప్తాడు బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సోదరులందరికీ చంద్ర చర్లహరి కృతజ్ఞతలు తెలియజేశారు. నన్ను ఈ కార్యక్రమంలో భాగస్వామిని చేసినందుకు ప్రత్యేకించి కార్యక్రమ నిర్వాహకులు రాప్తాడు భీమ్రావు అంబేద్కర్ యువజన సంఘం వారికి కృతజ్ఞత అభినందనలు తెలియజేస్తున్నమన్నారు

## అనంతపురం జిల్లా అనంతపురంలో ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశంలో ఓ.సి. సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో అధిక వడ్డీ బాధితులకు అండగా వుంటాం:ప్రజా సంఘాల నాయకులు




**అనంతపురం వార్తలు ప్రతినిధి: 29:**అధికవడ్డీ బాధితులకు అండగా వుంటామని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు.ఓ.సి. సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో అధికవడ్డీలు ఆత్మహత్యలుఅనే అంశం పై చర్చావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజాసంఘాల నాయకులు, కులసంఘ నాయకులు,బాధితులు తమ తమ అభిప్రాయాలను తెలియజేశారు.కార్యక్రమ నిర్వాహకులు సింగం సదాశివారెడ్డి మాట్లాడుతూ గతంలో మానవ సమాజం అభివృద్ధి చెందుతున్న క్రమంలో వస్తు మార్పిడి పద్ధతి ద్వారా తమ తమ అవసరాలను తీర్చుకొనే వారని, అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఆ స్థానంలోకి డబ్బు వచ్చిందని, డబ్బు ప్రతి అవసరానికి ప్రతి విషయానికి అవసరమేనని, ఈ పరిస్థితులలో వడ్డీ వ్యాపారస్తులు ప్రజల అవసరాన్ని ఆసరాగా తీసుకొని అన్యాయంగా వ్యాపారం చేయడం తగదన్నారు.ఎ.పి.ఎన్.జి.ఓ సంఘం నగర అధ్యక్షులు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో అత్యధిక జనాభా వుండడం, అవసరాలకు తగ్గ ఉపాధి అవకాశాలు లేకపోవడం, కరువు జిల్లా కావడం తదితర అంశాల దృష్ట్యా పేద, మధ్య తరగతి వారు ఈ అధిక వారిని ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా జనరల్ సెక్రటరీ ఎస్.ఎం. బాష మాట్లాడుతూ అనంతపురము నగరంలో విచ్చలవిడిగా అధిక వడ్డీ వ్యాపారులు రెచ్చిపోతున్నారని, అమాయకపు పేద, మధ్య తరగతి ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని రాజకీయ నాయకులు, పోలీసుల అండతో పెట్రేగిపోతున్న ఈ మాఫియాకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు.ఎస్సీ, ఎస్టీ జెఎసి సంఘాల నాయకులు సాకే హరి మాట్లాడుతూ గతంలో ఎంతోమంది బాధితులు వారు అసలు కంటే పదింతలు వడ్డీలు కట్టినా ఇంకా వారినివిడిచిపెట్టకుండాజీవితాంతం వడ్డీ రూపేణా వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని, ఉద్యోగుల ఎటిఎం కార్డులుబ్యాంక్ పుస్తకాలు తమ దగ్గర పూచీగా పెట్టుకొని వారి జీతం డబ్బుల్ని వీళ్లే డ్రా చేసుకొని కొద్దిమొత్తాన్ని మాత్రమే వారికిస్తున్నారని,కొంతమంది జీతం మొత్తం వారే వడ్డీకి సరిపోయిందని చెబుతున్నారని తెలిపారు.సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.బాధితులు తమతో కలిస్తే వారిపక్షానపోరాడతామని, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరికొన్ని నిర్వహించి వడ్డీ వ్యాపారుల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తామన్నారు. ఇది అంతం కాదు ఆరంభం అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు బాధితులు సంఘర్షణ సమితి నాయకులు కడప రామచంద్రారెడ్డి రామరాజు వన్నూరప్ప రాము, ఐషర్ శివారెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూలై 21న పటాన్ చెరులో బోనాల పండుగ





**పటాన్ చెరు వార్తలు** :ఆషాఢ మాసంలో నిర్వహించే బోనాలను పటాన్ చెరు పట్టణంలో జులై 21వ తేదీ సోమవారం నిర్వహించేందుకు పట్టణ పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించినట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బోనాల పండుగ ఏర్పాట్లపై ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామస్వామి దేవాలయంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన పట్టణ పుర ప్రముఖుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ... 21వ తేదీన నిర్వహించనున్న బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వం తరపున అన్ని దేవాలయాల వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య పండుగను నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# తాడిపత్రికి పాకిన రప్పా రప్పా

**● వైసీపీ కార్యకర్తలకు జేసీ వార్నింగ్**



**తాడిపత్రి జూన్ 29:-** రప్పా రప్పా అనే డైలాగ్ తాడిపత్రి పట్టణానికి పాకింది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వెంట తిరగొద్దంటూ వైసీపీ కార్యకర్తలకు ప్రభాకర్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. తాడిపత్రి పట్టణానికి దొంగ చాటున వచ్చాడు కేతిరెడ్డి.. అయితే, నాకు వైఎస్ఆర్ పార్టీ శత్రువు కాదు మా శత్రువు పెద్దారెడ్డి మాత్రమే అన్నారు. అతడి వెంట ఎవరు వెళ్లిన వారి భరతం పడతానని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో మాపై అనేక కేసులు పెట్టి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేశాడన్నారు. తాడిపత్రిలో పెద్దారెడ్డి ఎప్పుడు అడుగు పెట్టిన రానివ్వకుండా అడ్డుకుంటానని తెలిపారు. వైసీపీలో పెద్దారెడ్డి చిన్న లీడర్ మాత్రమే.. కానీ, నేను పెద్ద లీడర్ అని ప్రజల్లో అబద్ధాలు చెప్పుకుంటాడు.. త్వరలోనే మా కార్యకర్తలు జేసీబీలోమీ ఇంటిని కూల్చివేస్తారని హెచ్చరించారు. నువ్వు తాడిపత్రి పట్టణానికి ఎప్పుడు వచ్చినా మా కార్యకర్తలు నిన్ను రప్పా రప్పా చేస్తామంటున్నారని జేసీ ప్రభాకర్ రెడ్డి అన్నారు.జేసీ ప్రభాకర్ రెడ్డి రప్పా రప్పా డైలాగ్ నాలుగు సార్లు చెప్పి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని హెచ్చరించారు. తాడిపత్రి పట్టణానికి నువ్వు దొంగతనంగా వచ్చావు తప్పా.. దొరతనంగా ఎప్పుడు రాలేదని అన్నారు. 4 రోజులు నేను ఊరిలో లేకుండ వెళ్తున్నాను.. మా టీడీపీ కార్యకర్తలు మీ ఇంటిని రప్పా రప్పా చేస్తారని పేర్కొన్నారు. మేము వైసీపీ కార్యకర్తలను ఇప్పటి వరకు ఏమీ అనలేదు.. కానీ, రేపటి నుంచి పెద్దారెడ్డి ఇంటి దగ్గర.. వైసీపీ కార్యకర్తల ఇంటి ముందు.. మా కార్యకర్తలు రప్పా రప్పా అంటే ఎలా ఉంటుందో చూపిస్తామని జేసీ ప్రభాకర్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.

# కృష్ణా నదికి భారీ వరద

**● జూరాల ప్రాజెక్టులో 12 గేట్లు ఎత్తి నీటి విడుదల**



**విజయవాడ జూన్ 29:-** ఎగువ కర్ణాటక, మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తుండటంతో కృష్ణా నదికి వరద ప్రవాహం పెరిగింది. దీంతో తెలంగాణలో గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు భారీగా వరదనీరు చేరుతోంది. అప్రమత్తమైన అధికారులు శనివారం రాత్రి ప్రాజెక్టులోని 12 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టుకు 1,30,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చుండగా, 1,44,076 క్యూసెక్కుల నీటిని ఔట్‌ఫ్లోగా విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జూరాల డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 318.518 మీటర్లు కాగా, ప్రస్తుతం నీటిమట్టం 317.200 మీటర్ల వద్ద కొనసాగుతోంది. దీనివల్ల దిగువన ఉన్న శ్రీశైలం జలాశయానికి ప్రవాహం గణనీయంగా పెరిగింది.ఇటీవల డ్యామ్‌కు సంబంధించిన 9వ గేట్ రోప్ తెగిపోయిన ఘటన స్థానికుల్లో ఆందోళన కలిగించింది. దీంతో పాటు మరో రెండు గేట్ల రోప్‌లు బలహీనంగా ఉండటంతో ఆయకట్టు రైతులు భయభ్రాంతులకు గురయ్యారు. అయితే అధికారులు స్పందిస్తూ.. ఎలాంటి ప్రమాదం లేదని, అవసరమైన ముంపు ప్రాంతాల్లో జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోప్‌ల మరమ్మతులు, పునరుద్ధరణ పనులు తక్షణమే చేపట్టినట్లు వెల్లడించారు.ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో మొత్తం 67 రేడియల్ గేట్లు ఉన్నాయి. ఇందులో ఎనిమిది గేట్ల రోప్‌లు తుప్పుపట్టినట్లు గుర్తించగా, ఇప్పటికే నాలుగు రోప్‌లు మార్చారు. మిగతా నాలుగు రోప్‌లు మార్చేలోపే వాటిలో ఒకటి తెగిపోయింది. వరద ఉధృతి దృష్టిలో ఉంచుకుని, అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

# విద్యార్థినిపై అత్యాచారం..

**● సొంత పార్టీ నేతలపై మహువా మొయిత్రా సీరియస్**

**● జూన్ 25న కోల్‌కతాలోని లా స్టూడెంట్ పై అత్యాచారం..**

**కోల్‌కతా జూన్ 29:-** పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా లో లా స్టూడెంట్ పై జరిగిన అత్యాచార ఘటన సంచలనం రేపుతుంది. ఈ క్రమంలో బాధితురాలిదే తప్పంటూ అధికారిక టీఎంసీ నేతలు చేస్తున్న కామెంట్స్ ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈ వ్యాఖ్యలపై ఆ పార్టీ ఎంపీ మహువా మొయిత్రా తీవ్రంగా మండిపడింది. భారత్‌లోని అన్ని పార్టీల్లో స్త్రీ ద్వేషులు ఉన్నారని ఎక్స్ వేదికగా రాసుకొచ్చింది. అలాంటి అసహ్యకరమైన వ్యాఖ్యలు ఎవరు చేసినా తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని వెల్లడించింది. ఇక, మరో పోస్టులో విద్యార్థినిపై జరిగిన అత్యాచారంపై విచారణ ముమ్మరంగా కొనసాగుతోందని చెప్పుకొచ్చింది. ఫిర్యాదు చేసిన 12 గంటల్లోపే పోలీసులు నిందితులను అరెస్టు చేసినట్లు పేర్కొనింది. మహిళలపై జరిగే నేరాలను టీఎంసీ ప్రభుత్వం ఏ మాత్రం సహించదని మొయిత్రా తేల్చి చెప్పింది.ఈ అత్యాచార ఘటనపై టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ.. న్యాయ విద్యార్థినిపై ఆమె స్నేహితులే అత్యాచారం చేస్తే ఎవరేం చేస్తారని వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. పోలీసులు కాలేజీల్లో ఉంటారా అని ప్రశ్నించారు. ఆ విద్యార్థిని ఒంటరిగా కాలేజీకి వెళ్లకపోతే.. ఈ ఘటన జరిగేది కాదన్నారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపడంతో టీఎంసీ పార్టీ ఓ ప్రకటన రిలీజ్ చేసింది. ఆ వ్యాఖ్యలు వారి వ్యక్తిగతమైనవని.. పార్టీకి ఎలాంటి సంబంధం లేదని వెల్లడించింది.



# టీడీపీ ఎప్పుడూ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చెయ్యదు

**● గత ప్రభుత్వంలో ఉన్న ఇబ్బందులు ఎప్పుడూ చూడలేదు**

**● ప్రస్తుతం మనం విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులు వేస్తున్నాం**

**విజయవాడ జూన్ 29:-** టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. గతంలో అభివృద్ధి పేరుతో రాజకీయాలు మర్చిపోయాం.. దీంతో మనపై దుష్ప్రచారం చేశారు.. అందుకే ప్రతి ఇంటికి వెళ్లి ఏమి చేశామో చెప్పాలి అన్నారు. ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమం ప్రజలకు వివరించాలి.. గతంలో కూడా ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి.. కానీ, గత ప్రభుత్వంలో ఉన్న ఇబ్బందులు ఎప్పుడూ చూడలేదు.. కనీసం కేంద్ర పథకాలు కూడా ఉపయోగించలేదు.. ప్రస్తుతం మనం విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగు వేస్తున్నాం.. అన్ని చేశామని చెప్పడం లేదు.. అందుకే తొలి అడుగు అన్నాము.. రాష్ట్రంలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకుని సహకరించారు అని చంద్రబాబు తెలిపారు.టీడీపీ ఎప్పుడూ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చెయ్యదు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అధికారం మనకు ముఖ్యం కాదు.. తెలుగు జాతి ప్రయోజనాలే ముఖ్యం.. ఏ రాజకీయ పార్టీకి రాని అవకాశాలు మనకు వచ్చాయి.. ఇవాళ కేంద్ర



ప్రభుత్వ సహకారం లేకపోతే వెంటిలేటర్ పై ఉన్న ఆర్థిక పరిస్థితి బయటకు వచ్చే వాతావరణం లేదు.. ఆర్థిక ఇబ్బందులు ఇప్పటికి ఎన్నో చేస్తున్నాం.. దక్షిణ భారత రాష్ట్రాల్లో మనది విభిన్న పరిస్థితి.. రాష్ట్ర ఆదాయంలో సర్వీసు సెక్టార్ ఎక్కువ.. దీపం పథకంలో ఇప్పటికే సిలిండర్ పంపిణీ జరుగుతోంది.. పొగాకు కొనేవారు లేకపోతే ప్రభుత్వం నుంచి కొనుగోలు చేశాం.. పామాయిల్ మిర్చి ఇలా ప్రతి రైతులకు న్యాయం చేస్తున్నాం.. ఇప్పటికే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.అయితే, అన్నా క్యాంటీన్ లు ప్రతి నియోజకవర్గంలో ఉన్నాయని చంద్రబాబు చెప్పుకొచ్చారు. వచ్చే నెల అన్నదాత సుఖీభవ నిధులు రైతులకు అందుతాయి.. అమరా వతికి ఇప్పటికే రూ. 15 వేల కోట్ల నిధులు వచ్చాయి.. అమరావతి పనులు ట్రాక్ లో పడ్డాయి.. 2027కి పోలవరం జాతికి అంకితం అవుతుంది.. స్టీల్ ప్లాంట్ ను కూడా లాభాల బాట పెట్టే పరిస్థితి వచ్చింది.. కృష్ణ పట్నం పోర్ట్ పనులు ప్రారంభం అవుతున్నాయి.. ఆగస్ట్ 15 నాటికి 700 సర్వీస్ లు ఆన్ లైన్ లో ఉంటాయి.. టీడీపీ చేసే సర్వేలు ఎవరు చెయ్యరు.. అన్ని స్థాయిల్లో ఇప్పటికే సర్వేలు జరిగాయి.. మనం ఏమనుకుంటున్నామనేది ముఖ్యం కాదన్నారు. ప్రజలు ఏమనుకుంటున్నారో అనేది ముఖ్యం.. ఒకరు చేసిన పనులు చెప్పగలరు.. దీని వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు. టీడీపీ ఒక కుటుంబం ఎర్రంనాయుడు పార్టీకి పని చేస్తే ఆయన కుమారుడు కేంద్రమంత్రి అయ్యారని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. బాలయోగి చనిపోయినప్పుడు ఆయన కుమారుడు చిన్నవాడు.. కానీ ఇప్పుడు ఎంపీ అయ్యారు.. కుప్పంలో కార్యకర్తలు సరిగ్గా లేకపోయినా చర్యలు ఉంటాయి.. వెయ్యి, రెండు వేల నోట్లను రద్దు చేయాలని నేనే చెప్పాను..రూ. 500 నోట్లు కూడా రద్దు చేయాలని తెలిపాను.. డబ్బులతోనే గెలుస్తామంటే కుదరదు అన్నారు. మొన్న ఎన్నికల్లో వాళ్లకి 11 మాత్ర మే వచ్చాయి.. మన కన్నా ఎక్కువ ఖర్చు పెట్టారు.. సమర్థమైన పాలన వల్లే అభివృద్ధి సాధ్యం అవుతుంది.. రాష్ట్రాన్ని ఐదు జోన్లగా విభజించి అభివృద్ధి చెయ్యాలని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# బ్రాండ్ విలువలో భారతదేశం హవా

**● టాప్-100లో ఉన్న కంపెనీలివే..!**

**న్యూ ఢిల్లీ జూన్ 29:-** బ్రాండ్ ఫైనాన్స్ ఇండియా-100 2025 నివేదిక ప్రకారం భారతదేశంలోని టాప్ 100 కంపెనీల మొత్తం బ్రాండ్ విలువ 236.5 బిలియన్ డాలర్లకు చేరుకుంది. సాంకేతికత, ఆర్థిక, మౌలిక సదుపాయాలు, హాస్పిటాలిటీ సహా వివిధ రంగాల్లో ప్రధాన భారతీయ బ్రాండ్లకు స్థిరమైన లాభాల నేపథ్యంలో ర్యాంకింగ్స్ ఇచ్చింది. టాటా గ్రూప్ బ్రాండ్ విలువలో 30 బిలియన్ డాలర్లను దాటిన మొదటి భారతీయ బ్రాండ్‌గా అవతరించింది. ఈ కంపెనీ బ్రాండ్ వాల్యూ 10 శాతం పెరిగి 31.6 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ముఖ్యంగా టాటా కంపెనీ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు,సెమీకండక్టర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పునరుత్పాదక శక్తి వంటి పరిశ్రమల్లో తన హవా చూపుతుంది. ఈ ర్యాంకింగ్స్‌లో టాప్ 10 బ్రాండ్లు మొత్తంగా బలమైన రెండంకెల వృద్ధిని చూపించాయి. ఇన్ఫోసిస్, ఇప్పుడు 15 శాతం పెరుగుదల తర్వాత 16.3 బిలియన్ల డాలర్లకు చేరుకుని, దేశంలో రెండో అత్యంత విలువైన



బ్రాండ్‌గా నిలిచింది. ఈ కంపెనీ ఐటి సేవల రంగంలో ముందంజలో ఉంది.అలాగే హెచ్‌డీఎఫ్‌సీ లిమిటెడ్‌తో విలీనం తరువాత హెచ్‌డీఎఫ్‌సీ గ్రూప్ 37 శాతం పెరిగి 14.2 బిలియన్ డాలర్లకు చేరుకుని, మూడో స్థానంలో నిలిచింది. ఎల్ఐసీ 35 శాతం పెరిగి 13.6 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది నాలుగో స్థానంలో ఉండగా హెచ్‌సీఎల్టెక్ 17 శాతం పెరుగుదలతో 8.9 బిలియన్ డాలర్లకు చేరుకుంది. మహీంద్రా గ్రూప్ 9 శాతం పెరిగి 7.2 బిలియన్ డాలర్లకు, లార్సెన్ %డ% టూబ్రో (ఎల్ అండ్ టీ) గ్రూప్ 3 శాతం పెరిగి 7.4 బిలియన్ డాలర్లకు చేరుకుంది. హైటెక్ తయారీ, సెమీకండక్టర్లు, పునరుత్పాదక వనరుల్లో ఎల్ అండ్ టీ విస్తరించడంతో ఈ స్థాయిలో నిలవడానికి సాయం పడింది.అదానీ గ్రూప్ అన్ని ర్యాంక్ బ్రాండ్లలో అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. దాని బ్రాండ్ విలువను 82 శాతం పెంచింది. అదాని గ్రూ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, గ్రీన్ ఎనర్జీపై పెట్టుబడుల వల్ల అధి స్థాయిలో వృద్ధి సాధించిందని నివేదికలో వెల్లడైంది. బ్రాండ్ బలం పరంగా తాజ్ హోటల్స్ వరుసగా నాలుగో సంవత్సరం బలమైన భారతీయ బ్రాండ్‌గా తన స్థానాన్ని నిలుపుకుంది. బ్రాండ్ స్ట్రెంత్ ఇండెక్స్ స్కోరు 100 కి 92.2 తో, దాని ఏఏఏం రేటింగ్‌ను నిలుపుకుంది. ఏసియా పెయింట్స్ 92 స్కోరుతో, అమూల్ 91.2 స్కోరుతో దగ్గరగా ఉన్నాయి. ఈ రెండూ కూడా ఏఏఏం రేటింగ్స్ పొందాయి.

# కోరుట్లలో బలమైన శక్తిగా అవతరించిన ఎంఐఎం

**● రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పై ఆకుపచ్చ జెండా ఎగరాలి ● ఎంఐఎంలో చేరిన 250మంది యువకులు..సీనియర్ సిటీజన్స్ ● కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్...**





**కోరుట్ల జూన్ 29:** రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని జగిత్యాల జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్మాణ పరంగా, సంస్థాగతంగా కలిసికట్టుగా ఉండి రెట్టింపుగా బలోపేతం చేస్తే, కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ పై ఆకుపచ్చ జెండా ఎగరడం ఖాయమని ఉమ్మడి ఎంఐఎం పార్టీ జిల్లా ఇన్చార్జ్, కరీంనగర్ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో ఎంఐఎంలో చేరికల కార్యక్రమానికి హాజరైన గులాం అహ్మద్ హుస్సేన్, ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఓఫంక్షన్ హాల్ లో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రఫీ ఆధ్వర్యంలో యువకులు, సీనియర్ సిటిజన్స్, ప్రజలు స్వచ్ఛందంగా ఎంఐఎం పార్టీలో చేరారు. వారందరికీ ఎంఐఎం పార్టీ గులాం అహ్మద్ హుస్సేన్ పార్టీలో చేరిన యువకులకు, పెద్దలకు ఎంఐఎం కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం, ఏరాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా, ఎక్కువ స్థానాల్లో పోటీ చేయబోతుందని, కోరుట్లలో కనీసం 15స్థానాల్లో గెలిచి తాము సత్తా చాటుతామని సూత్రప్రాయంగా చెప్పారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పనిచేస్తామన్నారు. ఎంఐఎం లో చేరిన వారు టికెట్ ఆశించి రావద్దని పార్టీని బలోపేతం చేయడంతో పాటు పేద ప్రజల సేవే లక్ష్యంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృషి చేయాలని, పార్టీలో చేరినటువంటి నాయకులకు హితబోధ చేశారు. ఉమ్మడి జిల్లాలో మెట్ పల్లి, రామగుండం, పెద్దపల్లి, జగిత్యాల, గోదావరి ఖని, సిరిసిల్ల, హుజురాబాద్, కరీంనగర్ మున్సిపల్ కౌన్సిల్ ల పరిధిలో తమ అధినేత ఆదేశాల మేరకు విస్తృతంగా ఎంఐఎంలో చేరికలు ఉంటాయన్నారు. ఎంఐఎం ముస్లింల పార్టీ కాదని, దళిత, అణగారిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని సామాజిక న్యాయమే లక్ష్యంగా రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి వెళతామన్నారు. పార్లమెంట్ వేదికగా బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ దళిత, పీడితుల పక్షాన పోరాడే నాయకుడన్నారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ కు, కోరుట్ల ఎంఐఎం పట్టణ కమిటీ నాయకులు ఆత్మీయంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో.. కోరుట్ల ఎంఐఎం అధ్యక్షుడు అబ్దుల్ రఫీ, మాజీ కౌన్సిలర్ రేష్మ ఫర్జీన్, కార్యదర్శి వాజిద్, నాయకులు హాఫీజ్ ఖురేషీ, రహీం, అఖీల్ మెట్ పల్లి, ఇమ్రాన్ పెద్దపల్లి, రజియుద్దీన్

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో దోపిడీకి యత్నం

## - పోలీసుల కాల్పులతో దొంగలు పరార్



**పల్నాడు జూన్ 29:-** పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం తుమ్మల చెరువు దగ్గర విశాఖ ఎక్స్ ప్రెస్ లో దుండగులు చోరీకి యత్నించారు. దీంతో అలర్ట్ అయిన పోలీ సులు మూడు రౌండ్లు గాల్లో కాల్పులు జరిపారు. ఒక్కసారిగా భయపడిన దొంగలు అక్కడి నుంచి పారిపోయారు. అయితే, పిడుగురాళ్ల సమీపంలో వరుసగా రైళ్ళలో చోరీకి బీహార్, మహారాష్ట్ర గ్యాంగులు పాల్పడుతున్నాయి. ఈ ముఠాలో ఏడుగురు సభ్యులున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వారం రోజుల్లో రెండు సార్లు చోరీకి యత్నించినట్లు పేర్కొన్నారు. తెల్లవారుజామున చోరీకి పాల్పడటంతో పోలీసులు కాల్పులు జరిపారు. కాగా, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. దొంగల బెడద నుంచి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు వెళ్లే విధంగా చూస్తామని తెలిపారు

# మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన నాయకులు

**సింగనమల జూన్ 29:-** భారతీయ జనతా పార్టీ నాయకులు



,మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగించిన మన్ కి బాత్ ప్రోగ్రాం వీక్షించడం జరిగినది. ఈ కార్యక్రమం 8 సంవత్సరాల క్రితం విజయదశమి రోజున ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమం నిర్విరామంగా జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో మోడి ప్రసంగిస్తూ, ఈ విశ్వంలోని ప్రజలు, మనదేశంలోని ప్రజలు, మన రాష్ట్రంలోని ప్రజలు అందరూ బౌద్ధమత ఆచార ,వ్యవహారాలను పాటించాలని కోరారు. ఆయన ప్రపంచంలో ఉన్న అన్ని పుణ్య క్షేత్రాలను వీలైనంతవరకు చూడాలని సూచించారు. ఆయన అహింసతో మెలగాలని, శాంతియుతంగా, ప్రశాంతంగా ఉండా లని సూచించారు. ఆయన వివిధ రకాల వృత్తుల వారిని, వారి వృత్తులలో చైతన్యం తేవడానికి, వృద్ధిలోకి రావడానికి భారత ప్రభుత్వం సహాయపడుతుందని వివరించారు. అలాగే ప్రతి ఒక్క భారతీయుడు మొక్కలు నాటాలని, వాటికి నీరు పోసి సంరక్షించాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కూడా యోగ చేయాలని, కనీసం రోజులో ఒక అరగంట కేటాయించాలని సూచించారు. ప్రజలందరూ వీక్షించాలని సూచించారు. సింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి మరియు బిజెపి నాయకులు లోమడ రాము, గంగాధర్, ఎంవి సుబ్బయ్య, హరినాథ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రధాన కార్యాలయంపై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

## - మైదుకూరు నియోజకవర్గ మీడియా ప్రతినిధులు

**మైదుకూరు జూన్ 29:-** జర్నలిస్ట్ కార్యాలయం పైడాడీహేయమైనచర్ అని మైదుకూరు మీడియా ప్రతినిధులు అన్నారు హైదరాబాదులోని మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై దాడి చేసిన టిఆర్ఎస్ నేతలు దుండగులను కఠినంగా శిక్షించాలని మైదుకూరు నియోజకవర్గం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అర్బన్ ఎస్ఐ చిరంజీవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్టీవీ రిపోర్టర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు కరెడ్ల క్రిష్ణ మీడియా సీనియర్ రిపోర్టర్ మోహన్ ప్రతినిధులు మాట్లాడుతూ హైదరాబాదులోని మహా న్యూస్ కార్యాలయం పై దుండగులు కర్రలు రాట్లతో దాడి చేయడం బిల్డింగ్ అద్దాలు కార్ల అద్దాలు పగలగొట్టడం ఏమైనా చర్య అన్నారు మహా టీవీ కార్యాలయంపై చేసిన దాడి ప్రజాస్వామ్యంపై చేసిన దాడిగానే పరిగణిస్తామన్నారు. భవిష్యత్తులో మీడియాపై దాడులు జరగకుండా దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.




# ఆస్కార్ అకాడమీకి కమల్ హాసన్ ఎంపిక

## ● ఏపీ డిప్యూటీ సీఎం ప్రశంసలు



**విజయవాడ జూన్ 29:-** ప్రపంచ చిత్రపరిశ్రమలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అకాడెమీ 2025లో కోలీవుడ్ లోకనాయకుడ కమల్ హాసన్‌కు అరుదైన గౌరవం లభించింది. ఆస్కార్ అకాడెమీలో సభ్యులుగా చేరాలంటూ కమల్ హాసన్‌తో పాటు పలువురు భారతీయ ప్రముఖ నటీనటులకు ఆహ్వానం లభించింది. ఈ మేరకు 'ది అకాడెమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్' తాజాగా విడుదల చేసిన కొత్త సభ్యుల జాబితాలో కమల్ హాసన్ పేరు ఉంది. ఎంతోమంది హాలీవుడ్ నటీనటులతో పాటు ఆస్కార్ ఓటింగ్ ప్రక్రియలో కమల్ హాసన్ కూడా పాలుపంచుకోనున్నారు. దీంతో భారతీయ సినీ దిగ్గజం పద్మభూషణ్ కమల్ హాసన్ ఎంపికవ్వడం దేశవ్యాప్తంగా సంబరాలు నింపింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ (ట్విట్టర్) లో స్పందిస్తూ కమల్ హాసన్‌కి హృదయపూర్వక అభినందనలు తెలిపారుకమల్ హాసన్ నటన, దర్శకత్వం, రచన, నిర్మాణం.. ప్రతి విభాగంలోనూ అద్భుతమైన నైపుణ్యం కలిగిన అసాధారణ కళాకారుడు. ఈ గౌరవం ఆయనకు నటన కోసం మాత్రమే కాదు, భారతీయ సినీ పరిశ్రమకు అందించిన సేవలకు గుర్తింపు లభించింది. కమల్ హాసన్ 60 ఏళ్ల సినీ ప్రస్థానం దేశ యౌవనానికి ఆదర్శంగా నిలుస్తోంది, ఆయన ఆస్కార్ అకాడమీకి ఎంపికవడం భారతీయ సినిమాకు అంతర్జాతీయ గుర్తింపు లభించిన చిహ్నంగా భావించవచ్చు. సినిమాను కళ గా పరిగణించే వారికి కమల్ గారు మార్గదర్శకుడు. ఆయన నైపుణ్యాన్ని ప్రపంచ సినీ రంగం గౌరవించింది. ఈ గౌరవం భారతీయ సినిమాకే గర్వకారణం. కమల్ మీకు నా తరపున హృదయపూర్వక అభినందనలు. ప్రపంచ సినిమా అభివృద్ధికి మీ సేవలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా' అని వివరించారు పవన్ కల్యాణ్.

# హైదరాబాద్‌లో ఏనుగు దంతాల కేసు

## ● కొనసాగుతున్న విచారణ



**హైదరాబాద్ జూన్ 29:-** హైదరాబాద్ నగరంలో పట్టుబడినఏనుగు దంతాల కేసులో విచారణను వేగవంతం చేశారు. 2023లో భాకరాపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో చోరికి గురైన ఏనుగు దంతాలుగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అన్నమయ్య జిల్లాకు చెందిన రేకులగుంట ప్రసాద్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు పోలీసులు.. మరో నిందితుడు లోకేశ్వర్ రెడ్డి కోసం గాలింపు కొనసాగుతుంది. కాగా, 2013లో తలకోన అటవీ ప్రాంతంలో ప్రమాదవశాత్తు రెండు ఏనుగులు మృతి చెందాయి. ఆ ఏనుగుల దంతాలు తొలగించి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో అధికారులు భద్రపరిచారు. అయితే, 2023లో భాకరాపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో రెండు ఏనుగు దంతాలు, ఒక 12 బోర్ పంప్ యాక్షన్ గన్ చోరీకి గురి అయ్యాయి. 2023 నవంబర్ 20వ తేదీన భాకరాపేట పోలీస్ స్టేషన్ లో (క్రైం నెంబర్ 87/2023) కింద కేసు నమోదు అయింది. ఇ, ఈ రెండు ఏనుగు దంతాల విలువ సుమారు 70 వేల రూపాయలుగా ఉంటుందని ఎఫ్ఎఆర్ కాపీలో చూపించారు ఫారెస్ట్ అధికారులు.

# పోలీసులను అడ్డం పెట్టుకొని జేసీ రాజకీయాలు చేస్తున్నాడు



**తాడిపత్రి జూన్ 29:-** తాడిపత్రి పట్టణంలో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతుంది. ఏడాది తర్వాత తాడిపత్రి పట్టణంలోకి వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రవేశించాడు. కేతిరెడ్డి హఠాత్తుగా తన సొంత ఇంట్లో ప్రత్యక్షం కావడంపై పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు హైకోర్టు అనుమతి ఉంది. కానీ, న్యాయస్థానం ఆదేశాలు పాటించకపోవడంతో ఇటీవలే కోర్టు ధిక్కార పిటీషన్ దాఖలు చేశారు ఆయన. మరోవైపు తాడిపత్రికి పెద్దారెడ్డి రాకను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు జేసీ వర్గీయులు. ఈ సందర్భంగా ఎన్టీవీతో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ.. పోలీసులను అడ్డం పెట్టుకుని జేసీ ప్రభాకర్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నాడు.. పార్టీ కార్యక్రమాలు చేయకుండా ఏడాది కాలంగా నియోజవర్గానికి దూరంగా ఉన్నాను అని పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణానికి వెళ్లిన గంటలోపే పోలీసులు నన్ను పంపించేశారు.. ప్రైవేట్ సైన్యాన్ని అడ్డం పెట్టుకొని బెదిరించాలని చూస్తున్నాడు జేసీ ప్రభాకర్ రెడ్డి.. యుద్ధానికైనా, రాజకీయానికైనా సిద్ధంగా ఉన్నాను.. నేను చేసింది ప్రభాకర్ రెడ్డితో తేల్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాను అన్నారు. ఇక, నా ఇంటి నిర్మాణం అంతా సక్రమంగానే జరిగింది అని కేతిరెడ్డి పెద్దారెడ్డి వెల్లడించారు

# మిల్లెట్ బిస్కెట్ల తయారీ

## ● భద్రాద్రి ఆదివాసి మహిళలకు ప్రధాని మోదీ అభినందన..!



**హైదరాబాద్ జూన్ 29:-** మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్న తెలంగాణలోని భద్రాచలం ప్రాంత మహిళలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. భద్రాచలంలోని ఆదివాసి మహిళలు 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరిట బిస్కెట్లు తయారు చేస్తున్నారని.. అవి హైదరాబాద్ నుంచి లండన్‌కు కూడా ఎగుమతి అవుతున్నాయని వెల్లడించారు. అంతేకాకుండా ఈ మహిళలే మూడు నెలల్లో 40,000 శానిటరీ నాప్కిన్లను తయారు చేసి విక్రయించిన విషయాన్ని మోదీ గుర్తు చేశారు. భారత జనాభాలో 64 శాతం కన్నా ఎక్కువ మంది దాదాపు 95 కోట్లమంది ఏదో ఒక సామాజిక రక్షణ పథకంతో లబ్ధి పొందుతున్నట్లు అంతర్జాతీయ కార్మికసంస్థ తెలిపిందని ప్రధాని మోదీ వివరించారు. 2015లో సామాజిక రక్షణ ఫలాలు కేవలం 25 కోట్ల మందికి అందేవని గుర్తుచేశారు. శాశ్వత అంధత్వానికి దారితీసే ట్రాకోమా వ్యాధి నుంచి భారత్ పూర్తిగా విముక్తి పొందినట్లు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ- నిర్ధరించిందని 123వ మన్‌కీబాత్ ఎపిసోడ్‌లో మోదీ తెలిపారు. చాలాకాలం తర్వాత అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైందన్న ప్రధాని మోదీ, యాత్రికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తవడాన్ని మన్‌కీ బాత్‌లో ప్రస్తావించిన ప్రధాని, ఎమర్జెన్సీపై

# సెనెట్‌లో బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ఆమోదం: మండిపడిన ఎలాన్ మస్క్



**న్యూ ఢిల్లీ జూన్ 29:-** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా అధినేత ఎలాన్ మస్క మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ట్రంప్ పాలకవర్గం తీసుకొచ్చిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లు ఆయన తీవ్రంగా వ్యతిరేకించడమే దీనికి ప్రధాన కారణం. తాజాగా ఈ బిల్లుపై సెనెట్లో ఓటింగ్ జరగడానికి కొన్ని గంటల ముందు ఎక్స్లో వరుస పోస్టులు పెట్టారు మస్క్.. ఈ బిల్లు అమెరికాలోని మిలియన్ల మంది ఉద్యోగాలను నాశనం చేస్తుందని అందులో రాసుకొచ్చాడు. దీని వల్ల దేశానికి అపారమైన నష్టం కలిగిస్తుందన్నారు ఎలాన్ మస్క. అయితే, ఈ బిగ్ బ్యూటిఫుల్ బిల్ ఒక విధ్వంసకర చర్య అని మస్క్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో అమెరికాలోని పరిశ్రమలను కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆరోపించారు. మరో పోస్టులో ఈ బిల్లు రిపబ్లికన్ల యొక్క రాజకీయ ఆత్మహత్యగా పేర్కొంటూ నిర్వహించిన పోల్ను ప్రస్తావించారు. ఇది రుణ పరిమితిని 5 ట్రిలియన్ డాలర్లకు పెంచుతుందని ఎలాన్ మస్క్ వెల్లడించారు. కాగా, ట్రంప్ తీసుకొచ్చిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లుకు సెనెట్లో ఆమోదం లభించింది. తీవ్ర ఉత్కంఠ మధ్య కొనసాగిన ఈ ఓటింగ్లో 51-49 తేడాతో బిల్లుకు ఆమోదం తెలిపారు. ఈ బిల్లుపై డెమోక్రట్లందరూ తీవ్రంగా వ్యతిరేకించారు.

# తాడిపత్రిలో తీవ్ర ఉత్కంఠ


## ● ఏడాది తర్వాత ఇంటికి చేరిన కేతిరెడ్డి అరెస్ట్



**తాడిపత్రి జూన్ 29:-** అనంత పురం జిల్లా తాడిపత్రి పట్టణంలో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతుంది. ఏడాది తర్వాత తాడిపత్రి పట్టణంలోకి వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రవేశించాడు. కేతిరెడ్డి హఠాత్తుగా తన సొంత ఇంట్లో ప్రత్యక్షం కావడంపై పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు హైకోర్టు అనుమతి ఉంది. కానీ, న్యాయస్థానం ఆదేశాలు పాటించకపోవడంతో ఇటీవలే కోర్టు ధిక్కార పిటీషన్ దాఖలు చేశారు ఆయన. మరోవైపు తాడిపత్రికి పెద్దారెడ్డి రాకను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు జేసీ వర్గీయులు. మరోవైపు, పోలీసులు మరోసారి వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని అరెస్టు చేశారు. తమకు సమాచారం ఇవ్వకుండా తాడిపత్రి రావడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తాడిపత్రిలోని ఆయన నివాసంలోనే పెద్దారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి అనంతపురం తరలిస్తున్నారు. జిల్లాలో శాంతి భద్రతల సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పోలీసులు వెల్లడించారు.

# చార్‌ధామ్ యాత్రీకులకు బ్రేకింగ్ న్యూస్..!

## ● 24 గంటల పాటు యాత్ర నిలిపివేసిన అధికారులు



**ఉత్తరాఖండ్ జూన్ 29:-** ఉత్తరాఖండ్‌లో భారీవర్షాల కారణంగా చార్‌ధామ్ యాత్రను 24 గంటల పాటు నిలిపివేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హరిద్వార్, రిషికేశ్, శ్రీనగర్, రుద్రప్రయాగ్, సోన్‌ప్రయాగ్, వికాస్ నగర్ వద్ద యాత్రికులను ఆపాలని ఆదేశించింది. మరోవైపు ఉత్తరాఖండ్‌లోని కొన్ని జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఉత్తరాఖండ్‌లో క్లౌడ్‌బరస్ట్ సంభవించింది. దీని కారణంగా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నారు. బార్‌కోట్-యమునోత్రి మార్గంలో ఆకస్మిక వరదలు కూడా సంభవించాయి. దీని కారణంగా కొండ ప్రాంతాల్లో మట్టి క్షీణత, రోడ్డుపై కొండచరియలు విరిగిపడటం వంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని చార్‌ధామ్ యాత్రను తాత్కాలికంగా 24 గంటల పాటు నిలిపివేస్తున్నట్లు ఉత్తరాఖండ్ ప్రభుత్వం ప్రకటించింది. ప్రతి ఏటా లక్షలాదిమంది భక్తులు ఛార్‌ధామ్ యాత్రకు వస్తుంటారు. ఈసారి కూడా ఇప్పటికే చాలామంది దివ్యక్షేత్రాలను సందర్శించుకున్నారు. అయితే, భద్రతా కారణాల వల్ల యాత్రికులను హరిద్వార్, రిషికేశ్, శ్రీనగర్, రుద్రప్రయాగ్, సోన్‌ప్రయాగ్, వికాస్‌నగర్ వంటి ముఖ్య పట్టణాల్లో నిలిపివేయాలని పోలీసులు, ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# తాడిపత్రిలో ఆటవిక రాజ్యం

## ● పోలీసులు అడ్డుకోవడమేంటి: అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం జూన్ 29:-** తాడిపత్రి లో ఆటవిక రాజ్యం నడుస్తోందని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి. తాడిపత్రి వెళ్లిన పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారుపోలీసుల వైఖరి మారకపోతే ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని హెచ్చరించారు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. పెద్దారెడ్డికి తగిన భద్రత కల్పించాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలు వచ్చి రెండు మాసాలైనా పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు పోలీసులు అనుమతించలేదు. తాడిపత్రి వెళ్లిన పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గం.

# బుమ్రాపైనే ఎక్కువగా ఆధారపడొద్దు.. కుల్దీప్‌ను ఆడించాలి




ఇంగ్లండ్ పర్యటనను ఓటమితో ఆరంభించిన భారత జట్టు సిరీస్ సమం చేయాలనే పట్టుదలతో ఉంది. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగే రెండో టెస్టులో విజయమే లక్ష్యంగా నెట్స్‌లో గంటలకొద్దీ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్నారు టీమిండియా క్రికెటర్లు. అయితే.. సిరీస్‌లో కీలకమైన ఈ మ్యాచ్‌కు వర్క్‌లోడ్ కారణంగా పేసర్ జస్ప్రీత్ బుమ్రా అందుబాటులో ఉండడంపై సందేహాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ జట్టు కూర్పుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత జట్టు ఎక్కువగా బుమ్రాపై ఆధారపడుతోందని.. అలాకాకుండా బౌలర్లు సమిష్టిగా రాణించాలని అజారుద్దీన్ అభిప్రాయపడ్డాడు. 'భారత జట్టు బౌలింగ్ యూనిట్‌లో బుమ్రాపై అతిగా ఆధారపడుతోంది. ప్రతిసారి అతడు మెరుగైన ప్రదర్శన చేయలేడు కదా. పైగా ఇంగ్లండ్ పిచ్‌ల మీద అనుభవజ్ఞులైన బౌలర్లు ఉంటేనే వికెట్లు తీయగలం. అందుకే.. రెండో టెస్టులో కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలి. చైనామన్ బౌలర్ అయిన కుల్దీప్ వైవిధ్యమైన బంతులతో బ్యాటర్లను బోల్తా కొట్టించగలడు. ఈమధ్య అతడు గొప్పగా రాణిస్తున్నాడు' అని అజారుద్దీన్ తెలిపాడు. లీడ్స్ టెస్టులో అనూహ్య ఓటమిపై కూడా ఈ దిగ్గజ క్రికెటర్ స్పందించాడు. 'బ్యాటింగ్ యూనిట్ ముఖ్యంగా లోయర్ ఆర్డర్ వైఫల్యంతో ఓటమి ఎదురైంది. రెండో టెస్టులో ఇంగ్లండ్‌ను చిత్తు చేయాలంటే పక్కాగా సిద్ధమవ్వాలి. వికెట్లు తీయగల బౌలర్లను తీసుకోవాలి. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగే రెండో టెస్టుకు పేసర్ జస్ప్రీత్ బుమ్రా అందుబాటులో ఉండడంపై సందేహాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యలో మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ జట్టు కూర్పుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అప్పుడే సిరీస్ సమయం చేయగలుగుతాం. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ విషయానికొస్తే అతడికి ఇదే మొదటి సిరీస్. తొలి మ్యాచ్‌తోనే అతడి సారథ్యంపై అంచనాకు రాలేం. గిల్ ఈమధ్యే పగ్గాలు చేపట్టాడు కాబట్టి అతడికి కొంత సమయం ఇవ్వాలి. అతడిపై ఇప్పుడిప్పుడే విమర్శలు ఎక్కుపెట్టడం సరికాద'ని అజారుద్దీన్ అన్నాడు. భారత్, ఇంగ్లండ్‌ల మధ్య రెండో టెస్టు జూన్ 30న ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగనుంది.

# ఐసీసీ కోడ్ ఉల్లంఘన.. వెస్టిండీస్ హెడ్‌కోచ్ మ్యాచ్ ఫీజులో కోత



వెస్టిండీస్ హెడ్‌కోచ్ డారెన్ సమీపై అంతర్జాతీయ క్రికెట్ మండలి క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించింది. ఐసీసీ నియమావళిని అతిక్రమిస్తూ టీవీ అంపైర్ నిర్ణయాన్ని బహిరంగా తప్పుపట్టినందుకు అతడికి మ్యాచ్ ఫీజులో కోత విధించింది. అంతేకాదు ఒక డీమెరిట్ పాయింట్ కూడా కేటాయించింది. మ్యాచ్ అనంతరం సమీపై రిఫరీ ఐసీసీకి ఫిర్యాదు చేశాడు. దాంతో, విచారణ సమయంలో విండీస్ కోచ్ తన పొరపాటును అంగీకరించాడు. మ్యాచ్ అధికారిని బాహాటంగా విమర్శించినందుకు.. అతడి మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత విధించింది ఐసీసీ. 'మీ పని మీరు సక్రమంగా చేయండి అన్నందుకు నన్ను దోషిగా గుర్తించారు. టీవీ అంపైర్ అడ్రియన్ హోల్డ్‌స్టాక్‌తో నాకు తరచూ వాగ్వాదం జరుగుతోంది. ఇంగ్లండ్ సిరీస్ నుంచి అతడితో నేను విభేదిస్తున్నా. ఆస్ట్రేలియాతో తొలి టెస్టులో కూడా కచ్చితత్వంతో కూడిన నిర్ణయాలు వెలువరించాలని అంపైర్‌ను కోరానంతే. కానీ అదే తప్పని అంటున్నారు' అని సమీ మీడియా సమావేశంలో వెల్లడించాడు. బార్బడోస్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన తొలిటెస్టులో ఐదుగురు విండీస్ బ్యాటర్లు వివాదాస్పదంగా ఔటయ్యారు. దాంతో, హెడ్‌కోచ్ సమీ టీవీ అంపైర్‌పై కోపం పట్టలేకపోయాడు. కెప్టెన్ రోస్టన్ ఛేజ్ సైతం తమపై పగబట్టినట్టుగా తప్పుడు నిర్ణయాలు ప్రకటిస్తున్నారని విమర్శలు గుప్పించాడు. అలెక్స్ క్యారీ అందుకున్న బంతి నేలకు తాకినా సరే ఔటిచ్చాడు థర్డ్ అంపైర్ హోల్డ్‌స్టాక్. అంతేకాదు బంతి బ్యాట్‌కు తాకినట్టు స్పష్టంగా అల్ట్రా ఎడ్జ్‌తో తేలినప్పటికీ ఎల్బీగా ఔట్ ఇవ్వడంతో విండీస్ ఆటగాళ్లు ఇదెక్కడి అన్యాయం అని షాకయ్యారు. తొలి టెస్టులో ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే ఆలౌటయ్యింది. అనంతరం ఆతిథ్య జట్టును 190కే కట్టడి చేసిన ఆసీస్.. బ్యూ వెబ్‌స్టర్(63), అలెక్స్ క్యారీ(63)లు రాణించడంతో 310 రన్స్ కొట్టింది. అనంతరం ఛేదనలో వెస్టిండీస్‌ను జోష్ హేజిల్‌వుడ్ దెబ్బకొట్టాడు. ఐదు కీలక వికెట్లు తీసి ఆసీస్‌కు 159 పరుగుల విజయాన్ని అందించాడు.

# మందన మెరుపులు టీ20ల్లో తొలి సెంచరీతో విజృంభణ



టీ20ల్లో తొలి సెంచరీతో విజృంభణ ఇంగ్లండ్‌పై భారత్ భారీ విజయంతెలుగు స్పిన్నర్ శ్రీచరణికి నాలుగు వికెటు స్మృతి మంధన దుమ్మురేపింది! ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ20లో మందన మెరుపులు మెరిపించింది. పసలేని ఇంగ్లండ్ బౌలింగ్‌ను చీల్చిచెండాడుతూ అంతర్జాతీయ టీ20ల్లో తొలి సెంచరీతో కదం తొక్కింది. కళాత్మక షాట్లకు తోడు హార్డ్‌హిట్టింగ్ బ్యాటింగ్‌తో పరుగుల వరద పారించింది. బౌలర్ ఎవరన్నది లెక్కచేయకుండా దంచుతూ పలు రికార్డులు కొల్లగొట్టింది. మందన శతక విజృంభణతో భారీ స్కోరు అందుకున్న భారత్.. బౌలింగ్‌లోనూ అదరగొట్టింది. తెలుగు స్పిన్నర్ శ్రీచరణి నాలుగు వికెట్లతో ఇంగ్లండ్ పతనంలో కీలకమైంది. సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటిన టీమ్ఇండియా సిరీస్‌లో 1-0తో ముందంజ వేసింది. టాస్ గెలిచిన ఇంగ్లండ్. .భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఓపెనర్లు మందన, షెఫాలీ.. టీమ్ఇండియాకు మెరుగైన శుభారంభం అందజేశారు. తాను ఎదుర్కొన్న తొలి బంతినే ఫోర్‌గా మలిచిన మందన మళ్లీ వెనుదిరిగి చూసుకోలేదు. ఓవైపు షెఫాలీ క్రీజులో కుదురుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నా.. మందన మాత్రం ఎక్కడ తడబడలేదు. స్మిత్ వేసిన నాలుగో ఓవర్‌లో మందన మూడు ఫోర్లతో జోరు కనబరిచింది. ఈ క్రమంలో పవర్‌ప్లే ముగిసే సరికి టీమ్ఇండియా వికెట్ కోల్పోకుండా 47 పరుగులు చేసింది. బౌలింగ్ మార్పుగా వచ్చిన ఎకల్‌స్టోన్‌ను లక్ష్యంగా చేసుకుంటూ మందన రెండు భారీ సిక్స్‌లకు తోడు షెఫాలీ ఫోర్ కొట్టడంతో 19 పరుగులు వచ్చాయి. కాప్సె 8వ ఓవర్‌లో బౌండరీతో టీ20ల్లో మందన 31వ అర్ధసెంచరీ మార్క్ అందుకుంది. సాఫీగా సాగుతున్న ఇన్నింగ్స్‌లో అర్లాట్ బౌలింగ్‌లో షెఫాలీ ఔట్ కావడంతో 77 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. హర్లిన్ డియోల్ వచ్చి రావడంతోనే బౌండరీలతో జోరు కనబరిచింది. హర్లిన్ మద్దతుతో మందన ఎదురైన బౌలర్‌నల్లా బాదుతూ స్కోరుబోర్డుకు కీలక పరుగులు జతచేసింది. ఈ జోడీని విడదీసేందుకు ఇంగ్లండ్ కెప్టెన్ ప్రయత్నించినా లాభం లేకపోయింది. బెల్ 16వ ఓవర్‌లో ఫోర్‌తో మందన టీ20ల్లో తొలి సెంచరీ మార్క్ అందుకుని అభిమానులకు అభివాదం చేసింది. ఇదే ఓవర్‌లో హర్లిన్ ఔట్ అయ్యింది. ఆ తర్వాత బెల్ బౌలింగ్‌లో బంతి తేడాతో రీచాఘోష్(12), జెమీమా(0) వెంటవెంటనే ఔటయ్యారు. లాభం లేదనుకుని బ్యాటు ఝులిపించే క్రమంలో ఎకల్‌స్టోన్ బౌలింగ్‌లో నాట్‌స్కీవర్‌కు క్యాచ్ ఇచ్చి మందన ఐదో వికెట్‌గా వెనుదిరిగింది. మందన సూపర్‌నాటింగ్‌హామ్: భారత స్టార్ క్రికెటర్ స్మృతి మందన సత్తాచాటింది. రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ గైర్హాజరీలో టీమ్ఇండియా పగ్గాలు అందుకున్న మందన సూపర్ సెంచరీతో విజృంభించింది. శనివారం జరిగిన తొలి టీ20లో భారత్ 97 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై భారీ విజయం సాధించింది. తొలుత కెప్టెన్ మందన(62 బంతుల్లో 112, 15ఫోర్లు, 3సిక్స్‌లు) సెంచరీకి తోడు హర్లిన్ డియోల్(43) రాణించడంతో టీమ్ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 210/5 స్కోరు చేసింది. టీ20ల్లో భారత్‌కు ఇది రెండో అత్యుత్తమ స్కోరు. చాలా రోజుల తర్వాత తిరిగి జట్టులోకి వచ్చిన షెఫాలీ వర్మ(20) నిరాశపరిచినా ..మందన కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. బెల్(3/27)మూడు వికెట్లు తీసింది. లక్ష్యఛేదనలో.. శ్రీచరణి(4/12) ధాటికి ఇంగ్లండ్ 14.5 ఓవర్లలో 113 పరుగులకు కుప్పకూలింది. ఈ తెలుగు స్పిన్నర్ విజృంభణకు కెప్టెన్ స్కీవర్ బ్రంట్(66) మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. దీప్తిశర్మ, రాధాయాదవ్ రెండేసి వికెట్లు తీశారు. సెంచరీతో జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించిన మందనకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. చరణి స్పిన్ తంత్రం: భారీ లక్ష్యఛేదనలో ఇంగ్లండ్‌కు ఏదీ కలిసిరాలేదు. 9 పరుగులకే ఓపెనర్లు సోఫీ డంకీ(7), డానీ వ్యాట్(0) సింగిల్ డిజిట్ స్కోర్లకు పెవిలియన్ చేరారు. ఓవైపు కెప్టెన్ స్కీవర్ బ్రంట్ ఒంటరిపోరాటం చేసినా.. అరంగేట్రం మ్యాచ్‌లోనే శ్రీచరణికి తోడు దీప్తిశర్మ, రాధాయాదవ్ స్పిన్ మాయాజాలంతో ఇంగ్లండ్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. బ్యూమౌంట్(10), అమీ జోన్స్(1), కాప్సె(5), అర్లాట్(12), ఎకల్‌స్టోన్(1) విఫలమయ్యారు. ఇదే అదనుగా టీమ్ఇండియా స్పిన్నర్లు చెలరేగడం మనకు కలిసొచ్చింది.

# ఇండో-పాక్ వార్.. యుద్ధాన్ని తలపించే పోరు.. తేదీ గుర్తుపెట్టుకోండి




పహల్గాం దాడితో భారత్-పాకిస్థాన్ నడుమ ఉద్రిక్తతలు తలెత్తాయి. శత్రుదేశం చేసిన గాయానికి ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకుంది ఇండియా. దీని తర్వాత ఇరు దేశాలు దాడులు-ప్రతిదాడులు చేసుకోవడం, పాక్‌కు మన జవాన్లు మూడు చెరువుల నీళ్లు తాగించడం తెలిసిందే. మనతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో వాళ్లకు తెలిసొచ్చింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టినా త్వరలో మరో యుద్ధం జరగనుంది. అయితే ఈసారి రెండు దేశాల జట్లు మైదానంలోకి దిగి తాడోపేడో తేల్చుకోనున్నాయి. ఆసియా కప్-2025లో భాగంగా భారత్-పాకిస్థాన్ మధ్య వార్ జరగనుంది. ఈ మ్యాచ్ తేదీతో పాటు ఆసియా కప్ షెడ్యూల్ ఎలా ఉందో ఇప్పుడు చూద్దాం.. ఫార్మాట్ మార్పు పక్కా? పహల్గాం దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో అన్ని రకాల సంబంధాలు తెంచుకుంది భారత్. క్రికెట్ రిలేషన్స్ కూడా కట్ చేసేసింది. ఆ టీమ్‌తో భవిష్యత్తులో ఏ సిరీస్ కూడా ఉండదని, ఐసీసీ ఈవెంట్లలో పాక్‌తో మ్యాచుల్ని భారత్ నిషేధిస్తుందని వార్తలు వినిపించాయి. దీంతో ఇక ఇండో-పాక్ క్లాష్ చూడలేమని అంతా అనుకున్నారు. కానీ త్వరలో జరిగే ఆసియా కప్‌లో ఈ ఇరు జట్లు తలపడటం ఖాయమని తెలుస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్ 10 నుంచి ఈ టోర్నీని మొదలుపెట్టాలని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) పెద్దలు భావిస్తున్నారని సమాచారం. జులై మొదటి వారంలో టోర్నీ షెడ్యూల్‌ను విడుదల చేస్తారట. ఈసారి టీ20 ఫార్మాట్‌లో మ్యాచులు ఉంటాయని తెలుస్తోంది. అంతా బీసీసీఐ చేతుల్లోనే.. ఏసీసీ పెద్దలు అనుకున్నది అనుకున్నట్లు జరిగితే సెప్టెంబర్ 10 నుంచి ఆసియా కప్ మొదలవడం ఖాయమని సమాచారం. భారత్, పాకిస్థాన్, శ్రీలంకతో పాటు బంగ్లాదేశ్, ఆఫ్ఘానిస్థాన్, యూఏఈ టోర్నీలో పాల్గొంటాయని వినిపిస్తోంది. యూఏఈలో మ్యాచులు జరుగుతాయని తెలుస్తోంది. కాగా, ఆసియా కప్-2025కు భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అయితే ఇండియా-పాక్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా పరిస్థితులు నెలకొనడంతో టోర్నీని యూఏఈకి తరలించాలని ఏసీసీ పెద్దలు నిర్ణయించారట. అయితే షెడ్యూల్ విడుదలై టోర్నీ మొదలయ్యేంత వరకు ఆసియా కప్ జరుగుతుందా? లేదా? అనేది చెప్పలేని పరిస్థితి. పాక్‌తో ఆడే విషయంలో బీసీసీఐ తీసుకునే నిర్ణయాన్ని బట్టే టోర్నీ నిర్వహణపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఐపీవోల సందడే.. సందడి.. ఈ వారంలో డజన్‌కుపైగా లిస్ట్ కాబోతున్న సంస్థలు



ముంబై, దేశీయ స్టాక్ మార్కెట్లలో మళ్లీ ఐపీవోల సందడి నెలకొన్నది. మార్కెట్ ఒడిదుడుకులు, అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితుల నెలకొనడంతో కొన్ని నెలలపాటు వాయిదావేసిన కార్పొరేట్ సంస్థలు మళ్లీ తమ వాటాల విక్రయానికి సిద్ధమవుతున్నాయి. ఇతర దేశాలతో పోలిస్తే దేశీయ స్టాక్ మార్కెట్లు ఆశావాదంగా ఉండటం, గత కొన్ని రోజులుగా భారీగా లాభపడుతుండటంతో సంస్థలు తమ వాటా విక్రయ ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చారు. వీటిలో బ్లూచిప్ సంస్థలతోపాటు చిన్న స్థాయి కంపెనీలు సైతం స్టాక్ మార్కెట్లో అడుగుపెట్టడానికి ఉవ్విళ్లురుతున్నాయి. వీటిలో భాగంగా దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అనుబంధ సంస్థయైన హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్‌తోపాటు కల్పతరు, ఎలెన్‌బ్యారీ ఇండస్ట్రియల్ గ్యాసెస్, సంభవ్ స్టీల్ ట్యూబెల్స్, గ్లోబ్ సివిల్ ప్రాజెక్టు లిమిటెడ్‌లు సంయుక్తంగా రూ.15 వేల కోట్లకు పైగా నిధుల సేకరణకోసం ఐపీవోకి వచ్చాయి. పెట్టుబడిదారుల నుంచి విశేష స్పందన రావడంతో ఆయా సంస్థలకు అధికంగా బిడ్డింగ్‌లు దాఖలయ్యాయి. డజన్‌కు పైగా ఐపీవోలకు రూ.2 లక్షల కోట్ల వరకు బిడ్డింగ్‌లు వచ్చాయి. 19 సంస్థలు సిద్ధం..వచ్చేవారంలో 19 సంస్థలు లిస్ట్ కాబోతున్నాయి. ఇందులో ఆరు అతిపెద్ద సంస్థలు కాగా, మిగతావి ఎస్ఎంఈ విభాగానికి చెందినవి 13 కంపెనీలు. వీటిలో కల్పతరు వాటాల విక్రయానికి మదుపరుల నుంచి విశేష స్పందన లభించింది. 2.26 రెట్ల సబ్‌స్క్రిప్షన్ అవగా, ఎలెన్‌బ్యారీ ఇండస్ట్రిస్ గ్యాసెస్ 22 రెట్లు, గ్లోబల్ సివిల్ ప్రాజెక్టు 86 రెట్ల బిడ్డింగ్‌లు దాఖలయ్యాయి. ఈ సంస్థలు వచ్చే నెల 1న లిస్ట్‌కాబోతున్నాయి. అలాగే హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్, సంభవ్ స్టీల్ ట్యూబ్స్‌లు జూలై 2న మార్కెట్లోకి ప్రవేశించబోతున్నాయి. త్వరలో మరో రెండు ..స్టాక్ మార్కెట్లో అడుగుపెట్టడానికి మరో రెండు సంస్థలు సిద్ధమవుతున్నాయి. వీటిలో సాఫ్ట్‌బ్యాంక్ మద్దతుతో నడుస్తున్న మీషో రూ.4,250 కోట్ల నిధుల సేకరణకు కంపెనీ వాటాదారులు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీంతోపాటు ఫుడ్‌లింక్ ఎఫ్అండ్‌బీ హోల్డింగ్స్(ఇండియా) వాటాల విక్రయ ప్రతిపాదనపై స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకున్నది. 1.19 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించడం ద్వారా రూ.160 కోట్ల నిధులను సేకరించాలని సంస్థ భావిస్తున్నది. ఇలా సేకరించిన నిధులను భవిష్యత్తు వ్యాపార విస్తరణ కోసం, రుణాలను తీర్చడానికి వినియోగించనున్నట్టు ప్రకటించింది.

# భారత మార్కెట్‌లోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహం.



భారత ఈక్విటీ మార్కెట్‌లో ఈ వారం ఫారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్స్ భారీగా పెట్టుబడులు పెట్టారు. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ ప్రకారం.. జూన్ 23 నుంచి జూన్ 27 వారంలో విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్‌లో రూ.13,107.54 కోట్లు పెట్టుబడులు పెట్టారు. ఈ పెట్టుబడి భారత స్టాక్ మార్కెట్లలో పెట్టుబడిదారుల బలమైన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నది. విదేశీ పెట్టుబడిదారులు ముఖ్యంగా సోమవారం-శుక్రవారం మధ్య మార్కెట్‌లోకి పెట్టుబడుల ప్రవాహం కొనసాగినట్లుగా డేటా పేర్కొంటున్నది. ఈ కొత్త పెట్టుబడులతో జూన్‌లో మొత్తం నికర పెట్టుబడి ఇప్పుడు రూ.8,915 కోట్లకు చేరుకున్నది. అమెరికా-ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గిన నేపథ్యంలో పెట్టుబడులు వచ్చి చేరాయి. కాల్పుల విరమణ తర్వాత ప్రపంచ మార్కెట్‌లో సెంటిమెంట్ బలపడింది. ఇది భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాల మార్కెట్ల వైపు సానుకూలంగా చూసేలా విదేశీ పెట్టుబడిదారులను ప్రోత్సహించింది. బలమైన దేశీయ ఫండమెంటల్స్ ఈ కొత్త ధోరణికి దన్నుగా నిలుస్తున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల వడ్డీ రేట్లను 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన విషయం విధితమే. ఇది ఆర్థిక వృద్ధిని పెంచుతుందని భావిస్తున్నారు. అలాగే, దేశంలో ద్రవ్యోల్బణం తక్కువగానే ఉన్నది. దాంతో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని బలపరిచింది. మే ప్రారంభంలోనూ విదేశీ పెట్టుబడులు సానుకూలంగా ఉండగా.. రూ.19,860 కోట్లుగా ఉన్నాయి.

# మారనున్న రూల్స్.. ఈ విషయాలు తప్పక తెలుసుకోండి




జులై 1వ తేదీనుంచి మనీ రూల్స్ మారనున్నాయి. యూపీఐ చార్జ్ బ్యాక్, ఆధార్ - పాన్, తత్కాల్ టికెట్స్ బుకింగ్ రూల్స్ మారనున్నాయి. పాన్ కార్డు తీసుకోవడానికి.. తత్కాల్ టికెట్స్ బుక్ చేసుకోవడానికి ఆధార్ తప్పనిసరి కానుంది. జులై 1వ తేదీనుంచి అమలుకానున్న కొత్త రూల్స్ ఏంటి? ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..యూపీఐ చార్జ్ బ్యాక్ రూల్స్ నేషనల్ పేమెంట్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాయూపీఐ చార్జ్ బ్యాక్ రూల్స్‌లో మార్పులు తీసుకురానుంది. ఇప్పటి వరకు చార్జ్ బ్యాక్ రిక్వెస్ట్ తిరస్కరణకు గురైతే బ్యాంకు ఏన్‌పీసీఐని సంప్రదించాల్సి వస్తోంది. అయితే, జులై 1వ తేదీ నుంచి ఏన్‌పీసీఐ జోక్యం ఉండదు. ఏన్‌పీసీఐ ఆమోదం లేకుండానే బ్యాంకులు చార్జ్ బ్యాక్‌ను ప్రాసెస్ చేయనున్నాయి. పాన్‌కు ఆధార్ తప్పని సరి..జులై ఒకటవ తేదీనుంచి కొత్త పాన్ కార్డు కోసం ఆధార్ కార్డు తప్పని సరికానుంది. పాన్ కార్డు తీసుకోవాలంటే.. ఆధార్ వెరిఫికేషన్ తప్పని సరి అని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ స్పష్టం చేసింది. తత్కాల్ టికెట్ బుకింగ్ ..జులై 1వ తేదీ నుంచి తత్కాల్ టికెట్ బుకింగ్స్ రూల్స్‌లో మార్పులు రానున్నాయి. ఐఆర్‌సీటీసీ వెబ్ సైట్ లేదా ఐఆర్‌సీటీసీ యాప్ ద్వారా తత్కాల్ టికెట్స్ బుకింగ్ చేసుకోవాలంటే ఆధార్ వెరిఫికేషన్ తప్పని సరికానుంది. జులై 15వ తేదీనుంచి వన్ టైమ్ పాస్‌వర్డ్ తప్పని సరి అవ్వనుంది. టికెట్లు బుకింగ్ చేసుకునే సమయంలో ప్రయాణికుల ఫోన్లకు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేస్తేనే టికట్లు బుక్ అవుతాయి. బుకింగ్ విండో ఓపెన్ అయిన 30 నిమిషాల్లోనే టికెట్లు బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఏసీ క్లాస్ తత్కాల్ టికెట్లు ఉదయం 10 నుంచి 10.30 వరకు మాత్రమే బుక్ చేసుకోవాలి. నాన్ ఏసీ తత్కాల్ టికెట్లు 11 నుంచి 11.30 వరకు మాత్రమే బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వామ్మో.. తమన్నా ఏంది ఇలా తయారైంది..



తెలుగు ప్రేక్షకులని తన నటన, డ్యాన్స్ తో ఎంతగానో ఆకట్టుకున్న ముద్దుగుమ్మ తమన్నా. టాలీవుడ్, కోలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన నటిస్తూ తక్కువ సమయంలోనే టాప్ హీరోయిన్లలో స్థానం దక్కించుకుంది. వైవిధ్యమైన పాత్రల్లో మెరిసి, ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి అనేక అవార్డులు కూడా సొంతం చేసుకుంది. చివరిగా ఓదెల 2 చిత్రంతో పలకరించింది. ఈ సినిమా ప్రేక్షకులని అంతగా అలరించలేకపోయింది. అయితే తమన్నా హీరోయిన్‌గా చేస్తూనే అడపాదడపా స్పెషల్ సాంగ్స్‌లో మెరుస్తూ అదరగొడుతుంది. తమన్నా నెక్స్ట్ ప్రాజెక్ట్ అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. ఆమె విజయ్ వర్మ అనే వ్యక్తితో ప్రేమలో మునిగి తేలింది. కొన్నాళ్ల పాటు ఇద్దరు సరదాగా కలిసి తిరిగారు. ఏమైందో ఏమో కాని ఇటీవల వారు బ్రేకప్ చెప్పుకున్నట్టు సమాచారం. ఇక ఇదిలా ఉంటే తాజాగా తమన్నా స్టన్నింగ్ లుక్ అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. పాలఛాయ లాంటి శరీరం, సన్నని నడుము, చూడచక్కనైన రూపంతో పాలరాతి శిల్పంలా కనిపించే తమన్నా ఇప్పుడు చాలా లావుగా గుర్తు పట్టలేనంతగా మారంది. అసలు ఈమె తమన్నానేనా అని కొందరు నోరెళ్లపెడుతున్నారు. ఈవిడ మా ఫేవరేట్ హీరోయిన్ తమన్నా కాదు, మిల్క్ బ్యూటీ ఇలా మారిపోవడం ఏంటి, తమన్నాని ఇలా చూస్తానని ఎప్పుడూ అనుకోలేదు.. అంటూ నెటిజన్లు తమ రియాక్షన్ తెలియజేస్తున్నారు. కొంతమంది అయితే తమన్నా లుక్‌తో కాదు టాలెంట్‌తో ఎదిగింది. మేకోవర్ కావడం ఆమెకు చాలా చిన్న విషయం అంటూ సపోర్ట్ చేస్తున్నారు. తమన్నాపై కొందరు పనిగట్టుకుని బాడీ షేమింగ్‌కి పాల్పడుతున్నారని మండిపడుతున్నారు. తమన్నా ఇటీవల నటించిన సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఏవి కూడా ఆమె కెరీర్‌కు అంతగా కలిసి రాలేదు. దీంతో ఏదైనా సినిమా కోసమే ఆమె ఇలా లుక్ మార్చి ఉండొచ్చనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. బాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ అన్న తేడా లేకుండా అన్ని భాషల్లోనూ హీరోయిన్‌గా అదరగొట్టింది మిల్క్ బ్యూటీ తమన్నా. స్త్రీ 2 లో చేసిన ఐటెమ్ సాంగ్ లో తమన్నా అందచందాలకు ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. ఇటీవల అజయ్ దేవ్‌గణ్ 'రైడ్ 2'లోనూ ఐటెమ్ సాంగ్‌తో మెరిసింది.

# ఆ సినిమాతో మొదలు కానున్న రవితేజ మల్టీ ప్లెక్స్.. ఫ్యాన్స్ వెయిటింగ్




స్టార్ హీరోలు మల్టీప్లెక్స్ బిజినెస్‌లోకి వస్తుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఏషియన్ సునీల్ టాలీవుడ్ హీరోలందరితోనూ మల్టీ ప్లెక్సులను కట్టిచేస్తున్న నేపథ్యంలో ఆ థియేటర్స్‌కి గిరాకీ బాగానే ఉంటుంది. ఏఎంబీతో ఏషియన్ -మహేష్ బాబు ప్రయాణం మొదలైంది. ఆ తరువాత బన్నీతో కలిసి ట్రిబుల్ ఏ థియేటర్ ఏర్పాటు చేశారు. ఈ థియేటర్‌లో కూడా సందడి బాగానే ఉంటుంది. ఇప్పుడు వెంకీమామ, రవితేజలు కూడా మల్టీప్లెక్సులను కట్టించేసుకుంటున్నారు. ఇక విజయ్ దేవరకొండతో ఏవీడీ సినిమాస్ ను నిర్మించగా, దీనికి ప్రేక్షకులు బాగానే వస్తున్నారు. అయితే కొన్ని నెలల క్రితం మాస్ మహారాజా రవితేజతో కలిసి ఏసియన్ సంస్థ ఓ మల్టీప్లెక్స్ నిర్మాణాన్ని ప్రకటించింది. హైదరాబాద్ శివారు వనస్థలిపురం ప్రాంతంలో ఈ మల్టీప్లెక్స్ నిర్మాణం పూర్తి స్థాయిలో ముగింపు దశకు చేరుకుంది. ఇంటీరియర్ వర్క్ ప్రస్తుతం జరుగుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, జూలైలో ఈ మల్టీప్లెక్సను గ్రాండ్‌గా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మల్టీప్లెక్స్ ప్రారంభోత్సవాన్ని పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లుతో ప్రారంభించాలని అనుకుంటున్నారట.. ఈ చిత్రం జూలై 24న విడుదల కానుంది. అదే రోజున రవితేజ మల్టీప్లెక్స్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావలసి ఉంది. ఈ మల్టీప్లెక్సను అత్యాధునిక సాంకేతికతతో రూపొందించారు. 57 అడుగుల వెడల్పుతో భారీ స్క్రీన్, డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్, సినిమా ప్రేమికులకు కొత్త అనుభూతిని అందించే విధంగా సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఇప్పటికే టెస్టింగ్ ప్రక్రియ పలు దఫాలు పూర్తయినట్లు తెలుస్తుంది. త్వరలో ముగింపు దశకు చేరుకుందిటాలీవుడ్ ప్రముఖులతో గ్రాండ్ ఓపెనింగ్ నిర్వహించబోతున్నట్లు టాక్ నడుస్తుంది.. ఇటీవల మల్టీప్లెక్సులకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో, రవితేజ మల్టీప్లెక్స్ కూడా ప్రేక్షకాదరణ బాగానే ఉంటుందని భావిస్తున్నారు. మొత్తానికి జులైలో రవితేజ మల్టీప్లెక్స్ ప్రారంభం, హరి హర వీరమల్లు విడుదల.. ఈ రెండూ కలిసి టాలీవుడ్ ప్రేక్షకులకు ఓ స్పెషల్ ఫీస్ట్‌గా మారనుంది.


# బిగ్ బాస్ నుండి మరో ప్రోమో విడుదల

## ఈ సారి హౌజ్‌లోకి సామాన్యులకి ఛాన్స్.. ఎలా అంటే



మరి కొద్ది రోజులలో తెలుగులో బిగ్ బాస్ సీజన్ 9 ప్రారంభం కానుంది. ఎప్పుడా ఎప్పుడా అంటూ ఎదురు చూస్తున్న అభిమానులకి షోపై మరింత ఆసక్తి కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. మళ్లీ కింగ్ నాగార్జున హోస్ట్‌గా బాధ్యతలు చేపట్టనున్న ఈ షోకు సంబంధించిన ప్రోమో ఇప్పటికే ఒకటి విడుదల కాగా, తాజాగా నాగ్ మరో భారీ అప్‌డేట్‌తో అందరిని ఆశ్చర్యపరిచారు. ఇప్పటివరకు సెలబ్రిటీలు, టీవీ ఆర్టిస్టులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లకే ఈ హౌస్‌లోకి ఎంట్రీ లభించేది. కానీ ఈ సారి మాత్రం బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. సాధారణ ప్రజలకు కూడా అవకాశం ఇవ్వబోతున్నట్టు షో నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు. ఈ అవకాశాన్ని అందుకోవాలంటేవెబ్‌సైట్‌లో రిజిస్టర్ కావాలి. పేరుతో పాటు మొబైల్ నంబర్ వేసిపై చేసిన తర్వాత, "మీరు బిగ్ బాస్ హౌస్‌లోకి ఎందుకు రావాలనుకుంటున్నారు?" అనే విషయాన్ని వీడియో రూపంలో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. షార్ట్‌లిస్ట్ అయిన వారికి సెలెక్షన్ ఛాన్స్ ఉంది. ఈ విషయంపై నాగార్జున మాట్లాడుతూ, "ఇప్పటివరకు మీరు బిగ్ బాస్‌ను ఎంతగా ప్రేమించారు! ఆ ప్రేమకి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలనిపించింది. ఈసారి సెలబ్రిటీలు మాత్రమే కాదు%% మీరు కూడా బిగ్ బాస్ హౌస్‌లోకి అడుగుపెట్టే ఛాన్స్ ఉంది. తలుపులు తెరచి మీ కోసం ఎదురు చూస్తున్నాయి%% రండి!" అంటూ వెల్లడించారు. ఆయన చెప్పిన ఈ మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల విడుదలైన ప్రోమోలో నాగార్జున మాట్లాడుతూ, "ఆటలో అలసిపోవనివారికి గెలుపు సాధ్యం కాదు. ఇది చదరంగం కాదు రణరంగం!" అంటూ బిగ్ బాస్ 9పై ఆసక్తి పెంచారు. గతంలో బాలకృష్ణ లేదంటే విజయ్ దేవరకొండ హోస్ట్ చేస్తారనే వార్తలు వచ్చినా, చివరికి నాగార్జునే మళ్లీ ఈ సీజన్‌ని హోస్ట్ చేయబోతున్నారు. ఈ సీజన్ కోసం ఇప్పటికే పలువురు టీవీ యాక్టర్లు, సినిమా స్టార్స్, పాపులర్ సోషల్ మీడియా ఫిగర్స్‌కు అవకాశం దక్కినట్టు తెలుస్తుంది. ఒప్పందాలు ఖరారైన తర్వాత అధికారిక లిస్టు రాబోతోందని తెలుస్తోంది. ఇప్పుడు సామాన్యులకు కూడా చోటు లభించబోతుండటంతో ఈ సీజన్ మరింత ఇంట్రెస్టింగ్‌గా సాగే సూచనలు కనిపిస్తున్నాయి.

# ఇది నా రేంజ్.. ఐదు నిమిషాలలో క్రియేట్ చేసిన పాటని హాలీవుడ్ వాళ్లు కాపీ కొట్టారు



టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ దిల్ రాజు, కొత్త టాలెంట్‌కు ప్రోత్సాహం అందించే లక్ష్యంతో 'దిల్ రాజు డ్రీమ్స్' పేరుతో ఓ కొత్త ప్రొడక్షన్ హౌస్‌ని ప్రారంభించారు. ఈ వేడుకను హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రారంభోత్సవానికి యువ హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన దేవి శ్రీ ప్రసాద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తూ, తన సంగీత ప్రయాణానికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన విషయాలను పంచుకున్నారు. "ప్రతి ఒక్కరికీ ఫెయిల్యూర్ అనేది తప్పకుండా ఎదురవుతుంది. కానీ క్వాలిటీ కొడుతున్నప్పుడు, మన ఎనర్జీని అస్సలు తగ్గించకూడదు. నా స్టూడియోలో కూర్చుని ఐదు నిమిషాల్లో ట్యూన్ చేసిన 'ఊ అంటావా మావ' పాటను హాలీవుడ్‌లో ఎవరో కాపీ చేశారు," అని చెప్పారు. ఇది నాకు ఆశ్చర్యంగా అనిపించలేదు కాని ఆనందంగా అనిపించింది. ఐదు నిమిషాల్లో ట్యూన్ చేసిన 'ఊ అంటావా' ఒక ఇండియన్ మ్యూజిక్ డైరెక్టర్ ఐదు నిమిషాల్లో ట్యూన్ చేసిన పాటను హాలీవుడ్‌లో కాపీ కొట్టారు అంటే .. అది మన స్థాయిని వాళ్లే నిరూపించారు. ఇప్పుడు వారిపై కేసు వేయాలా వద్దా అనేది ఆలోచిస్తున్నా అని చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. హాలీవుడ్‌లో దేశీ శ్రీ పాట కాపీ వ్యవహారం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. అయితే ఆ హాలీవుడ్ చిత్రం ఏది? ఏ పాటలో ఇది జరిగింది? అనే విషయాల్లో ఇంకా స్పష్టత లేదు. దేవి శ్రీ ప్రసాద్ దీని గురించి రాబోయే రోజుల్లో మరింత క్లారిటీ ఇవ్వొచ్చని అభిమానులు ఆశిస్తున్నారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీత ప్రయాణం గురించి చెప్పాలంటే 20 ఏళ్ల వయసులో 'దేవి' సినిమా ద్వారా టాలీవుడ్‌లోకి అడుగుపెట్టి, మొదటి సినిమాతోనే తన టాలెంట్‌ను నిరూపించారు. ఆ తర్వాత వెనతిరిగి చూసుకోకుండా వరుసగా బ్లాక్‌బస్టర్ ఆల్బమ్స్ అందిస్తూ, టాలీవుడ్‌తో పాటు కోలీవుడ్, బాలీవుడ్ ఇండస్ట్రీలలోనూ తనదైన ముద్ర వేసుకున్నాడు. 'పుష్ప' సినిమా ఆల్బమ్ అతనికి పాన్ ఇండియా స్థాయిలో పేరు తీసుకువచ్చింది. డీఎస్పీ పాటని హాలీవుడ్ కాపీ కొట్టిందంటే తెలుగు సంగీతానికి అంతర్జాతీయంగా గుర్తింపులభించినట్లేననిఅభిమానులుభావిస్తున్నారు

# ఆస్కార్ కమిటీ సభ్యుడిగా కమల్..

## ఏపీ డిప్యూటీ సీఎం ప్రశంసలు




టాలీవుడ్ దిగ్గజం కమల్ హాసన్‌ని ఆస్కార్ అవార్డ్స్ కమిటీ సభ్యుడిగా నియమించిన విషయం తెలిసిందే . ఎన్నో దశాబ్దాలుగా భారతీయ సినిమా రంగంలో అనేక అవార్డులు, జాతీయ, రాష్ట్ర, ఫిలింఫేర్ అవార్డులు గెలుచుకున్న కమల్ హాసన్‌కి ఈ గౌరవం దక్కడం పట్ల అందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు, అభిమానులు స్వాగతిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం.. పవన్ కళ్యాణ్ కూడా కమల్ హాసను అభినందిస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ క్షణం భారతీయ చిత్ర పరిశ్రమకు గర్వకారణమైన క్షణం అంటూ పవన్ సంతోషం వ్యక్తం చేశారు. కమల్ హాసన్ కేవలం నటుడు మాత్రమే కాదు, మంచి ఫిలిం మేకర్ అని అన్నారు. రచన, దర్శకత్వం, నిర్మాణం, పాటలు సహా సినిమాలోని ప్రతి అంశంపై ఆయనలో ఎంతో నైపుణ్యం ఉంది. కమల్ హాసన్ ఆరు దశాబ్దాల విశిష్ట కెరీర్‌ను ప్రస్తావిస్తూ, పవన్ ఆయనను నిజమైన కళాకారుడిగా అభివర్ణించడం జరిగింది. మిస్టర్ హాసన్ ప్రభావం జాతీయ సరిహద్దులను మించి విస్తరించింది. నటుడిగా, కథకుడిగా , దర్శకుడిగా ఆయన ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞ, దశాబ్దాల అనుభవం భారతీయ సినిమా సహా ప్రపంచ సినిమాపై శాశ్వత ప్రభావాన్ని చూపించిందంటూ పవన్ కళ్యాణ్ ప్రశంసాపత్రంలో రాసుకొచ్చారు. ఇక కమల్ హాసన్‌తో పాటు ఆయుష్మాన్ ఖురానా కూడా ఆస్కార్ అకాడమీ సభ్యులలో ఒకరిగా ఎంపికయ్యారు. ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ తాజాగా విడుదల చేసిన 2025 సభ్యత్వ జాబితాలో వీరిద్దరికీ చోటు దక్కడం విశేషం. భారతీయ సినీ రంగానికి ఇది మరింత గౌరవాన్ని తీసుకురావడమే కాకుండా, ఈ ఇద్దరు నటుల ప్రతిభకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కిందని పలువురు కామెంట్స్ చేశారు. వీరితో పాటు స్టార్ డైరెక్టర్ పాయల్ కపాడియా, ఫ్యాషన్ డిజైనర్ మాక్సిమా బసు కూడా ఆస్కార్ అకాడమీకి ఎంపికయ్యారు. ఈ జాబితాలో మొత్తం 534 మందికి సభ్యత్వ ఆహ్వానం అందగా, అందులో 19 విభాగాలకు చెందిన నిపుణులకు చోటు దక్కింది. కొత్తగా ఆహ్వానం పొందిన వారిలో 41 శాతం మహిళలు ఉన్నారు. వచ్చే ఏడాది మార్చి 15న ఆస్కార్ అవార్డు వేడుక జరగనుంది

# నాగ చైతన్యకు ఐదు కథలు చెప్పా.. కానీ



టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హీరోగా కెరీర్ ను మొదలుపెట్టిన వెంకీ.. తొలిప్రేమ సినిమాతో డైరెక్టర్‌గా మారిన వెంకీ అట్లూరి.. మొదటి సినిమాతోనే భారీ విజయాన్నిఅందుకున్నాడు. ఇక ఈ సినిమా తరువాత వెంకీ నాలుగు సినిమాలు తెరకెక్కించాడు. మిస్టర్ మజ్ను, రంగ్ దే, సార్, లక్కీ భాస్కర్ సినిమాలతో ఇండస్ట్రీలో తనకంటూ ఒక మంచి పేరును తెచ్చుకున్నాడు. ముఖ్యంగా సార్, లక్కీ భాస్కర్ సినిమాలతో వంద కోట్ల క్లబ్ లో చేరాడు. ఇక ప్రస్తుతం వెంకీ.. సూర్యతో ఒక సినిమాను తెరకెక్కిస్తున్నాడు. సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న ఈ సినిమా ఈమధ్యనే పూజా కార్యక్రమాలను పూర్తి చేసుకొని సెట్స్ మీదకు వెళ్ళింది. ఇక సూర్య సినిమా తరువాత వెంకీ .. నాగ చైతన్యతో ఒక సినిమా చేస్తున్నట్లు టాక్ నడుస్తోంది. ఇక తాజాగా వెంకీ అట్లూరి ఒక ఇంటర్వ్యూలో నాగ చైతన్య గురించి చెప్పుకొచ్చాడు. ' మీరు నమ్మరు కానీ, నేను చేసిన ఐదు సినిమా కథలను మొదట నాగచైతన్యకే వినిపించాను. తొలిప్రేమ దగ్గర నుంచి లక్కీ భాస్కర్ వరకు అన్ని కథలను చైకు వినిపించాను. డేట్స్ అడ్జెస్ట్ అవ్వక, వేరే ఇతర కారణాల వలన మేము కలిసి పనిచేయలేదు' అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. మీరు నమ్మరు కానీ, నేను చేసిన ఐదు సినిమా కథలను మొదట నాగచైతన్యకే వినిపించాను. ఇక దీంతో వీరి కాంబోలో ఒక సినిమా వస్తే బాగుంటుందని నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఈ వార్త విన్నాక కొంతమంది మంచి ఛాన్స్ లను వదులుకున్నాడు. ఆ సినిమాలు చేస్తే ఇప్పటికే స్టార్ హీరో అయ్యి పోయేవాడు అని అంటుండగా.. ఇంకొందరు మంచి పని అయ్యింది.. లేకపోతే హిట్ అయ్యే సినిమాలు కూడా ఫ్లాప్ అయ్యాయి అని కామెంట్స్ పెడుతున్నారు. ఇక చై కెరీర్ గురించి చెప్పాలంటే తండేల్ లాంటి హిట్ తో జోరు

# ఈ నగరానికి ఏమైంది' సినిమాకి సీక్వెల్‌ను ప్రకటించిన తరుణ్ భాస్కర్




టాలీవుడ్ యువ దర్శకుడు 'పెళ్లి చూపులు', 'ఈ నగరానికి ఏమైంది', 'కీడా కోలా' వంటి విభిన్న చిత్రాలతో తనదైన ముద్ర వేసిన తరుణ్ భాస్కర్ చాలా రోజులకు కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు. తన కెరీర్‌లో మర్చిపోలేని చిత్రంగా నిలిచిన 'ఈ నగరానికి ఏమైంది' సినిమాకు సీక్వెల్‌ను తీసుకురాబోతున్నట్లు ప్రకటించాడు. ఈ తరం రిపీట్ అంటూ రాబోతున్న ఈ చిత్రంలో ఫస్ట్ పార్ట్‌లో నటించిన నటులు విశ్వక్ సేన్‌తో పాటు అభినవ్ గోమఠ, సుశాంత్ రెడ్డి, వెంకటేశ్ కాకుమాను ఈ సినిమాలో కూడా లీడ్ రోల్స్‌లో నటించబోతున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను సురేష్ ప్రొడక్షన్ బ్యానర్‌పై దగ్గుబాటి సురేష్ బాబు, సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861